# పరలోకములోని దూతలు ప్రహర్షించెదరు

## క్రీస్తులో మీ నూతన జీవితము యొక్క సంపూర్ణతను అనుభవించుట

David CERULLO

**THE ANGELS IN HEAVEN REJOICE!**

Copyright © 2003 by David Cerullo

All Scripture quotations, unless otherwise indicated, are from the New American Standard Bible, copyright 1960, 1962, 1963, 1968, 1971, 1973, 1975, 1977 by the Lockman Foundation. Used by permission.
Scriptures marked KJV are taken from the Holy Bible, King James Version
All rights reserved. No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted in any form by means electronic, mechanical, photocopying, recording or otherwise, except for the inclusion of brief quotations in a review, without prior permission in writing from the publisher.

Published by
Inspiration Ministries
P.O. Box 7750
Charlotte, NC 28241
www.inspiration.org

Cover and interior design and composition:
Koechel Peterson & Associates, Inc., Minneapolis, Minnesota

Printed in the United States of America

నా కుమార్తె బెక్కి యొక్క సహకారము లేకుండా
ఈ పుస్తక రచన సాధ్యమైయుండెది కాదు.

బెక్కి, నూతన విశ్వాసులు క్రీస్తుతో వారినడక బలపరచి
వారిని సిద్ధపరచుటకు ఈ పుస్తక రచనలో
నీ ప్రేమ పూర్వకమైన సహాయమును బట్టి వందనములు.

## విషయ సూచిక

పరిచయము

**భాగము - 1 కుటుంబములోనికి ఆహ్వానము!**

అధ్యాయం - 1 గొప్ప పరస్పర మార్పిడి

అధ్యాయం - 2 ఈ నూతన మార్గము

అధ్యాయం - 3 ఎందుకు యేసు సిలువలో మరణించవలసి వచ్చెను.

అధ్యాయం - 4 ఆశ్చర్యమైన కృప

అధ్యాయం - 5 ఆధ్యాత్మిక అభివృద్ధి

**భాగము - 2 యేసులో వసించుట**

అధ్యాయం - 6 దేవుని వాక్యము పఠించుము

అధ్యాయం - 7 ఆరాధన మరియు ప్రార్థన

అధ్యాయం - 8 వీటిలో పాలు పంచుకొనుము

అధ్యాయం - 9 యుద్ధ సంఘర్షణ

అధ్యాయం - 10 క్రీస్తు రాకడ

మిమ్మును ప్రోత్సహించు లేఖనములు

గ్రంథకర్తను గూర్చి

# పరిచయము

**కుటుంబములోనికి ఆహ్వానము!** నీవు యేసును నీ రక్షకునిగా మరియు ప్రభువుగా చేసికొనినప్పడు, పరలోమందలి దూతలందరూ నిన్ను ఘనపరచి విందు చేసికొందరు విషయము తెలుయునా? ఇది నిజం! మారుమనస్సు పొందు ఒకపాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని దైవగ్రంథము, దేవుని వాక్యము చెప్పచున్నది (లూకా 15:10)

నీ పాపములు క్షమించి, నీ హృదయములోనికి రమ్మని, నీ జీవితమునకు ప్రభువుగా ఉండుమని యేసుని అడిగినప్పడు, నీవు "దేవుని బిడ్డగా" దేవుని గృహములో ఒక భాగముగా.... అనగా క్రైస్తవునిగా అగుచున్నావు.

క్రైస్తవం వేరొక మతము కాదు. సజీవుడైన దేవునితో ఏర్పర్చుకొను వ్యక్తిగత సహవాసమే క్రైస్తవము! దేవుడు వాస్తము. ఆయన సజీవుడు మరియు ఆయన నిన్ను అధికముగా ప్రేమించును.

ఆయన నిన్ను ప్రేమించి నిన్ను ఎరిగియున్నాడు గనుక, నీవు ఆయనను గ్రహించి ప్రేమించవలెనని అనుకొనుచున్నాడు.

అందుచేతనే ఆయనతో నీ సహవాసము అభివృద్ధి చెంద సహాయపడుటకు..... దైవగ్రంథము మనకు అనుగ్రహించెను. ఈ కారణముచేత, దైవగ్రంథము నీవు చదవవలసిన అన్నిటికన్నా ప్రాముఖ్యమైన గ్రంథము.

దేవుని వ్యక్తిగత మాటగా నీకు, దైవగ్రంథము అత్యంత ఐశ్వర్యమైన, అద్భుతమైన సత్యములు కలిగి ఈ జీవితమందును, రానున్న జీవితమందును విజయవంతముగా జీవించుటకు సహాయపడును. దైవగ్రంథము నిన్ను గూర్చి నీకు తెలియజేయుటకు దానిని చదువుమని ప్రోత్సహించుచున్నాను. నీవు దేవుని వాక్యమును చదివినప్పుడు, ఆయనతో నీ సహవాస వృద్ధి బలపరచబడును మరియు ఆయన గూర్చిన అవగాహన మరియు వాక్యము కూడా వృద్ధి అగును.

**పరలోక మందు దూతలు ప్రహర్షించెదరు** అను ఈ పుస్తకము, క్రైస్తవునిగా ఉండుట యొక్క పరమార్ధము సులభముగా గ్రహించు కొను విధానములో వ్రాసితిని. క్రైస్తవునిగా జీవించుటకు సహాయపడు మరియు గ్రహించుటకైన ఒక సూచక గ్రంథము వంటిది. దీనిలో నీ నూతన విశ్వాసము కట్టబడుటకైన సాధనములు, మరియు క్రీస్తుని అనుసరించుట, తీర్మానించుకొనుట ద్వారా వచ్చు ఆశ్చర్యమైన ఆధిక్యతలను మీతో పంచుకొనుచున్నాను.

**పరలోక మందు దూతలు ప్రహర్షించెదరను** ఈ పుస్తకములో దేవునితో వ్యక్తిగత సహవాసమును మీ జీవితాంతము వరకు ఆయనను అనుసరించుటకు ఎన్నుకొనినప్పుడు పెంపొందించు అనుచరన యోగ్యమైన సత్యములతో మిమ్ములను సిద్ధపరచ వలెనని నా ప్రార్థన.



# మొదటి భాగం

## కుటుంబము
## లోనికి
## ఆహ్వానము!

# అధ్యాయము 1

## గొప్ప పరస్పర మార్పిడి

*దేవుడు నిన్ను ఎంతగానో
ప్రేమించుట ద్వారా
నీ పాపములు మరియు
మానవాళి పాపమంతటి
క్రయము చెల్లించుటకు
తన కుమారుడైన
యేసుక్రీస్తును మానవునిగా
ఈ లోకమునకు పంపెను.*

“ఒక గొప్ప పరస్పర మార్పిడి” పొందు అవకావమును దేవుని వరము మనకు ఇచ్చుచున్నాడు. మన పాపములకు బదులు ఆయన పరిశుద్ధత, మన వ్యాధులకు బదులు ఆయన స్వస్థత మరియు మన నిత్య మరణముకు బదులు ఆయన నిత్య జీవము మనకు పరస్పర మార్పిడిగా అనుగ్రహించు చున్నాడు. ఇది ప్రతీ మానవునికి దేవుడు అనుగ్రహించు దేవుని బహుమానము.

దేవుడు మానవుని తన స్వంత స్వరూపములో చేసికొని నప్పుడు అతనిని సంపూర్ణునిగా చేసెను.ఆయనలో సహవాసము మరియు సంపూర్ణ ఐక్యత కొరకు మనలను సృజించెను.

మనము వ్యాధిన పడుట దేవుని ఉద్దేశము కాదు మనము పాపము చేయుట ఆయన ఉద్దేశము కాదు. మనము మరణించు టయూ ఆయన ఉద్దేశము కాదు.అయితే ఏదో జరిగి ఈ విధముగా అయినది. విచారకరమైన విషయమేదనగా దేవుడు సృజించిన మొదటి మానవులైన ఆదాము హవ్వలు దేవునికి అవిధేయత చూపుటకు ఎన్నుకొనిరి.

మన క్రియలను బట్టి మనము ఎన్నుకొనుదానిని బట్టి మరియు మన తీర్మానముల వలన ఏర్పడు పర్యవసానములు మన స్వంత అనుభవములో ఏవిధముగా ఉండునో మనకు తెలియును ఆదాముఅవ్వలు దేవుని అతిక్రమించుట ద్వారా వచ్చిన పరియవ సానమే ఈ లోకములో పాపము వ్యాధి మరియు మరణము. పాపము యొక్క జీతము (వేతనం, పారితోషికం) మరణము (రోమా 6:23).

## దేవుడు లేకుండా మనము నిరీక్షణ లేని వారము!

ఆదాము అవ్వలు దేవునిని అతిక్రమించుటకు తీర్మానించు

కొనుట ద్వారా మన మందరము దేవుని నుండి వేరుపర్చబడిన వారిగా జన్మించాము. పాపమునకు వారి తీర్మానము నిత్యత్వములో శారీరక మరియు ఆత్మీయ మరణ శిక్షా విధికి కారకులమైనాము.

మన పాపము, మొండి తనము ద్వారా మనలో ప్రతి ఒక్కరము దేవుని నుండి వేరుపరచబడితిమని బైబిల్ భోధించుచున్నది. దీనిని బట్టి మనము నిజముగా నిరీక్షణ లేని వారము. దేవుని లేని వారముగా ఉన్నాము. మన పాపమును బట్టి నిత్య మరణమను శిక్షకు పాత్రులమైతిమి.

అయినప్పటికి మనము దీనికి పాత్రులమైనను మనలను దేవుడు ఎంతగానో ప్రేమించి ఆయనలో సహవాసము మరియు ఐక్యతను సమకూర్చుటకు ఒక సంకల్పము ఏర్పరచెను.ఆ సంకల్పము చాలా సులభమైనది. దేవుడు తన సంపూర్ణ కుమారుడైన యేసుక్రీస్తును మన స్థానములో మన పాపముల కొరకు శిక్షించు టకు ఈ భూమి మీదకు పెంపెను.

పరిశుద్ధాత్మ శక్తి ద్వారా కన్య మూలముగా ఒక చిన్న శిశువుగా యేసు ఈ లోకమున కొచ్చెను. పాప రహితునిగా జీవించి మరణ పర్యంతము సిలువ వేయబడి ఘోరమైన మరణము అనుభవించెను. యేసు సిలువలో నున్నప్పుడు లోక పాపము యొక్క న్యాయతీర్పు ఆయన మీద మోపబడి, దేవుడు తన పరిశుద్ధతతో సిలువ వేయబడి నపుడు యేసు నుండి వెనుతిరుగ వలసివచ్చెను.అయితే తరువాత అద్భుతముగాను ఆశ్చర్యముగాను సమాధి నుండి మూడవనాడు తిరిగి లేపెను.

యేసు దేవుని కుమారుడని మన పాపముల నిమిత్తము మన స్థానములో శిక్షించబడెనని నమ్మినప్పుడు; ఆయనను దేవుడు

మరణము నుండి లేపెనని నమ్మినప్పుడు; యేసును రక్షకునిగాను నీ జీవితమునకు ప్రభువుగా స్వీకరించినప్పుడు మరియు దేవునికి ఆయన వాక్యమునకు విధేయునిగా నడచుటకు తీర్మానించు కొనినప్పుడు ఆయనతో పరలోకములో నిత్యమహిమలో జీవించు అర్హతను పొందుకొందువు.

నీ చిత్తమునకు బదులు ఆయన చిత్తమును మార్చుకొందువు నిత్య శిక్ష విధికి బదులు ఆయనలో నిత్యము పరలోకము అందు కొందువు. నీ భయము కలవరము చింతలతో కూడిన జీవితమునకు బదులు మనము మానవ గ్రహింపునకు అతీతముగా ఆయన సమాధానముతో నింపబడుదుము (ఫిలిప్పీ 4:7).

## క్రయము చెల్లించుట

ఒక వేళ ఒకని పసిబిడ్డ బలత్కారముగా ఎవరైన అపహరించి నప్పుడు ఆ బిడ్డ తల్లిదండ్రులు అపహరించిన వారు కోరిన క్రమము చెల్లించి బిడ్డను దక్కించు కొందురు వారు ఒక “క్రయము” దొంగిలించ బడిన విలువైన దానిని విడిపించు కొనుటకు చెల్లింతురు.

సరే దేవుని ప్రకారము మనము ఆయన సృష్టి, మనము అపహరింపబడియున్నాము. మనము ఆయన శత్రువైన సాతానుకు బలిపశువులముగా మన స్వంత పాపమును బట్టి మనలను దొంగిలించి మనలను బానిసలుగా చేసి సంకెళ్లతో బంధించెను. మనకు మనముగా క్రయము చెల్లించలేము మరియు విడిపించు కొనలేము. మనము పూర్తిగా నిస్సహాయులము సాతాను మరియు మన స్వంత పాప స్వభావమును బట్టి పట్టుబడితిమి!

దేవుడు మనలను తన శత్రువు చేతికి విడిచిపెట్టవచ్చును. ఆయన మనలను సృష్టించి అటు పిమ్మట మనలను నివారించుకొనుటకు మనలను విడిచిపెట్టవచ్చును.అయితే ఆయన మనలో సన్నిహిత సహవాసము చేయ ఆశించెను గనుక మనలను విడిపించుటకు తన కుమారుని పంపెను.ఇదే మనలను ఆయన సృష్టించిన జంతువులనుండి వేరుపరచునది.ఆయన సృష్టించిన జీవులుగా గాక తన **బిడ్డలు** గా నుండి తండ్రితో ప్రేమగల సహవాసములో జీవించుట ఆయనకు ఇష్టము.

శుభవార్త ఏమనగా మనలను దేవుని బిడ్డలుగా చేసికొనుటకు దేవుని కుమరుడైన యేసు క్రీస్తు తన స్వంత రక్తమును క్రయముగా నిచ్చెను. నీ యొక్క నా యొక్క జీవితము యొక్క క్రయమును సిలువ మరణము ద్వారా చెల్లించెను.మన పాపము మనలను అపరాధులుగా చేయుచున్నప్పటికి నిత్య మరణమునకు పాత్రులమైన మన కొరకు మన స్థానములో ఆయన మరణించెను. మనము ఆయనను రక్షకుడు ప్రభువుగా అంగీకరించినప్పుడు మనము పాపము మరియు సాతాను సంకెళ్ళనుండి మనము విడిపించ బడుదుము!

## జైలు నుండి విడుదల పొందుము!

మీరు చెరసాలలో బంధించబడినట్లు నేరములు ఒప్పింప చేయ దానికి అపరాధి అయితిరని ఉహించుకొనుడి ఉరిశిక్షగా తీర్పుతీర్చబడి ఊరిశిక్ష అనుభవించుటకు వరుసలో ఉన్నాను. ఉనట్లుండి ఎవరో నీస్థానములో ఉరిశిక్ష అనుభవించుటకు ఇష్టపడెనని మీరు తెలుసుకొని యున్నారు.

అప్పుడు చెరసాలలో ఉండి ఉరిశిక్షఅనుభవించుటకు ఎదురుచుచుచుందువా? కచ్చితముగా ఉండవు!విడిపించ బడుటకు ఆత్రుత పడుచుందువు చెరసాలనుండి వేగముగా బయట పడి వెనుకకు ఇక ఎన్నడూ చూడకుందువు.

నిజం, నీవు క్రైస్తవునిగా అయినప్పుడు జరుగునది ఇదే.నీవు మరణ వరుసలో ఉన్నప్పటికి దానికి పాత్రుడవైననూ నిన్ను చెరసాల నుండి విడిపించుటకు ఇష్టపడుచున్నాడు.నీవు ఇక నీ పాపమను జైలునుండి తప్పించబడి వెనుకకు చూడకుండా నిన్ను ఆనిత్య మరణము నుండి విడిపించిన వానికి కృతజ్ఞుడై ఉండ ఎదురు చూడ బడుచున్నావు.

ఒక పల్లవి ఈ విధముగా చెప్పుచున్నది “మనము చెల్లించలేని ఋణము ఉన్నది. ఋణపడని వాడు దానిని చెల్లించెను.” మన పాపము తీసివేయుటకు మన ప్రయత్నములు ఏవియు దేవుడు అంగీకరించడు గనుక మనలను మనము విమోచించు కొనుటకు ఏ క్రయమును చెల్లించలేము ఎందుకు? ఎందుకనగా యెషయా గ్రంథములో ఈ విధముగా చెప్పబడినది”*మేమందరము అపవిత్రులమైతిమి మానీతి క్రియలన్నియు మురికి గుడ్డవలె నాయెను.*” (యెషయా 64 :6)

“నీతి అను పదమునకు దేవుని యెదుట సరిగా నిలబడుట అని అర్థము. మన స్వంతముగా ఎవరమూ నీతి మంతులము కాదు. దేవుని ఎదుట నిలబడి మన పాప స్వభావము తలంపులకు సాకులుగాని మనలను మనము సమర్థించు కొనుటగాని చేయలేము. అయితే దేవుని వాక్యము ఈ విధముగా ప్రకటించు చున్నది.“*ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు*

*పాపమెరుగని ఆయనను మీ కోసము పాపముగా చేసెను"* (2 కొరింథీ 5:21)

## క్లిష్టము కాని సువార్త

సువార్త సంభవము సుకరమైనది నిన్ను చేసిన దేవునితో సహవాసము అవసరమని చెప్పుట, మనపాపములను బట్టి అపరాధమును దేవుని న్యాయతీర్పు అంగీకరించుట, నీ పాపముల నుండి విడిపించబడి నిన్ను నీవు విడిపించు కొనలేని నిస్సహాయ కుడవను సత్యము ఎదుర్కొనుట.

నీ పాపస్థితికి దేవుడు ఇచ్చు పరిష్కారములోని ఒకే ఒక్క జవాబు : యేసు ప్రభువు నీవు ఆయన నీ జీవితములోనికి ఆహ్వానించినప్పుడు ఆయన నీ పాపములు క్షమించి, నీ జీవితము నకు ప్రభువుగా నుండి నీ పాపములు మరియు దేవుని మరణ శాసనము క్రీస్తు మీదకు బదిలీ చేయబడునని గ్రమించుటయే మరియు ఈ గొప్ప మర్పిడిలో నన్ను నేను రక్షించు కొనగలనను సామర్థ్యము మీద నమ్మకమును క్రీస్తు మాత్రమే అనుదానిపై పెట్టుదువు.

నీవు క్రీస్తును నీ జీవితమునకు ప్రభువుగా ఆహ్వానించుట ద్వారా నీ జీవిత ప్రతీ అంశమునకు ఆయన అధికారము క్రింద ఉండుటకు ఆహ్వానించుచున్నావు.నీ పాపము నను బదులు ఆయన నీతిని తీసికొనుట ద్వారా ఆయన రక్షణను స్వతంత్రించు కొను చున్నావు "రక్షణ"అనగా స్వతంత్రులుగుట విడిపించ బడుట భద్రపరచ బడుట, స్వస్థత, మరియు పాపము వ్యాధి మరణముల నుండి సంపూర్ణముగా విడుదల పొందుట.

## ఈ గొప్ప మార్పిడి నీవు చేసికొని యున్నావా?

ఒకవేళ ముందుగానే నీ యొక్క జీవితమంతటి కొరకు ఈ అతి ప్రాముఖ్యమైన తీర్మానము చేసియుంటే.....యేసుక్రీస్తును నీ జీవితములోనికి ఆహ్వానించు తీర్మానము...మన పాపముల క్షమాపణ... మీ జీవితమునకు రక్షకునిగా యజమానునిగా చేసికొనుట.

మరొక ప్రక్క దేవుని ఉచిత బహుమానమైన రక్షణ పొంద లేదా... ఆయనను నీప్రభువుగా అంగీకరించకపోయనచో... ఈ గొప్ప మార్పిడి దేవునితో చేసికొనినచో, నీవు చేయవచ్చును..

ఎట్లు? ఇది ఎంతో సులభము. బైబిల్ ఈవిధముగా చెప్పుచున్నది. యేసుప్రభువని నీనోటిలో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షించ బడుదువు. *"ఏలయనగా నీతి కలుగు నట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును"* (రోమా 10:9-10). చూడండి.

ఇది నా మర్గాము కాదు లేక నీ మార్గము కాదు.ఇది దేవుని మార్గమై ఉండాలి. యేసు చెప్పెను. *"నేనే మార్గమును సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు"* (యోహాను14:6)

## ఎవరిని సేవించెదవో ఎన్నుకొనుము?

మన పరలోక తండ్రియైన దేవుడు సహాయము చేయకుండా మన యేసు యొద్దకు కనీసము రాలేమని బైబిల్ చెప్పుచున్నది. (యోహాను 6:44-65) యేసును ఇప్పటివరకు నీ రక్షకునిగా

ప్రభువుగా అంగీకరించ ఉన్న నీవు ఇప్పుడు ఒక వేళ నీ హృదయములో నీ జీవితము యొక్క రిక్త స్థితి నుండి విడిపింపబడవలెనను అనుభూతి కలుగుచుండిన ఇది ఖచ్చితముగా దేవుని పరిశుద్ధాత్ముడు క్రీస్తు వైపునకు ఆకర్షించుచున్నాడని అర్థము.

దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమించుచున్నాడు! నాతో ఆయన పంచుకొనుటకు ఆయన యొద్ద అనేకమైన అద్భుతమైన దీవెనలు వాగ్ధానములు మరియు వరములు ఉన్నవి. శాశ్వతముగా ఆయన కుటుంబములో ఒక భాగముగా ఉండుటకు నిన్ను ఎన్నుకొనెను. అయితే నీవు ఆయనను ఎన్నుకొనవలెను.నిన్ను బలవంతము చేయడు లేక బలవంతముగా ఆయన నీ యెద్దకు రాడు.ఒకవేళ 100 అడుగులు దేవునికి నీకు మధ్య ఉన్నచో, 99అడుగులు ఆయన వేసి ఆ ఒక్క చివరి అడుగు నీ కొరకు విడిచి పెట్టును.

నీవు స్వంతముగా ఎన్నుకొనుటకు దేవుడు నీకు స్వయ చిత్తము నిచ్చెను. నీవు ఎవరిని సేవించెదవో నీవు ఎన్ను కొనవలెను... నిన్ను పీలేనా లేక దేవునిగా యేసుని నీ ప్రభువుగా అడుగుదువా? ఈ దినమే ఇప్పుడే నీవు నీ జీవిత ప్రతీ అంశమును ఆయన అధికారము క్రింద ఉందువని తీర్మానించు కొందువా? నీవెపుడైతే దేవుని మరియు ఆయన కుమారుని ఎన్నుకొందువో, అప్పుడు నీవు ఆయన శక్తి,సన్నిధి మరియు నీ జీవితములో సమాధానమును అనుభవించెదవు.

## మహా గొప్ప అద్భుతము

ఈ లోకము అంతటిలో మహాగొప్ప అద్భుతము అనుభవించ దలచిన .....అది రక్షణ అను అద్భుతము.....ఇప్పుడే అందుకొన వచ్చును.

యేసు నా జీవితములోనికి వచ్చి నా పాపములు క్షమించు మని ఆహ్వానించిన చాలును. నా గతమునంతటిని తుడిచి నా జీవితము నకు ప్రభువుగా యజమానిగా ఉండమని అడుగుము.తరువాత యేసుని మరణమునుండి దేవుడు లేపెనని హృదయమందు విశ్వసించుము. ఇది ఎంత సులభమో చూడుడి.

ఇప్పుడు నాతో కలిసి ప్రార్థించెదవా.?

*ప్రియ యేసూ !*

*నేను పాపినని నాకు తెలుసు దయచేసి నా పాపములు క్షమించి హృదయము కడిగి శుద్ధీకరించుము. నా కొరకు సిలువలో మరణించి నందుకు వందనములు.*

*యేసు ప్రభువని నా నోటిలో ఒప్పుకొని మరియు నా హృదయ ముందు విశ్వసించిన యెడల నేను రక్షించబడుదునని దైవ గ్రంథము చెప్పుచున్నది.నీవు ప్రభువనియు దేవుడు మరణమునుండి నిన్ను లేపెననియు నమ్ముచున్నాను.*

*దయచేసి నా హృదయములోనికి వచ్చి నాలో జీవించుము. మిగిలిన జీవితమంతయు నీతో నడచి నీ కొరకు జీవించ నాకు బోధింపుము. నా జీవితము రక్షించి నిత్యము పరలోకములో నీతో జీవించు అవకాశము అనుగ్రహించినందుకు వందనములు. ఆమెన్.*

నీవు ఈ ప్రార్థనను చేసి యేసును నీ రక్షకునిగా నమ్మినచో నీవు నూతన జీవితములోనికి “మరలా జన్మించి” దేవుని ఆశ్చర్య కృపతో రక్షింప బడిరి! నిన్ను గూర్చియూ నీ రక్షణ గూర్చియూ అక్షరాలా దేవదూతలు పరలోక మందు ప్రహర్షించుచున్నారు; దేవుని కుటుంబములోనికి ఆహ్వానము!

దేవుని అనుసరించు తీర్మాణము తీసుకొనినందుకు నేను ఎంతగానో సంతోషచుచున్నాను. ఈ సులువైన ప్రార్థన ద్వారా నీపేరు "గొఱెపిల్ల యొక్క జీవగ్రంథము" అను ప్రత్యేక గ్రంథములో వ్రాయబడినది.హృదయములలో క్రీస్తును అంగీకరించిన ప్రతిఒక్కరి పేర్లు ఈ గ్రంథములో ఉండను (ప్రకటన 3:5). నీరీక్షణ నిర్ధారించుచూ దేవుడు తానే తన గ్రంథములో నీపేరును వ్రాసెను! ఇప్పుడు నీవు దేవుని బిడ్డవు!

## నీ జీవితమునకు దేవుని సంకల్పము

బైబిల్ ఈ విధముగా చెప్పుచున్నది."*నా అంతరింద్రియము లను నీవే కలుగజేసితివి నాతల్లి గర్భముందు నన్ను నిర్మించినవాడవు నీవే! నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.*" (కీర్తన 139:13-14) దేవుడు నిన్ను ఎంతగా ప్రేమించును! నీ జీవితమును ఒక ప్రత్యేక సంకల్పము రూపించినాడు.

నీ జీవితము పట్ల దేవుని సంకల్పము నిన్ను వృద్ధి చేయుటయే గాని నిన్ను గాయపరచుట కాదు. నీకోక బవిష్యత్ నీరీక్షణ ఇచ్చుటయే ఆయన సంకల్పము (యిర్మియా 29 :11) దేవుడు నీ కొరకై గొప్ప కార్యములు భద్ర పరచి యుంచెను.

ఆయనతో ఈ నూతన జీవితము అనగా ఈ గొప్ప సాహ వాసము ఈ పరవశ యాత్రను ప్రారంభించిన నీవు ఆయనతో సమయము గడపవలెనని ప్రోత్సహించుచున్నాను. ఆయనతో మాట్లాడుము.ఆయన స్వరము నీతో మాట్లాడునట్లుగా నిశబ్ధముగా కూర్చోని వినుము.

దేవుని స్వరము గుర్తించుటకై అనుదినము దేవుని వాక్యము చదువుట సహాయపడుము. గొఱ్ఱెలను నడిపించు కాపరిగా యేసుక్రీస్తు తన్నుతాను చూపించు కొనుచు **"గొఱ్ఱెలు అతని స్వరమెరుగును** *గనుక అవి అతనిని వెంబడించెను."* (యోహాను 10:4) ఆయన స్వరము గుర్తించ గలిగినది ఆయన వాక్యము బాగుగా గ్రహించినప్పుడే

నీ నూతన విశ్వాసములోను దేవుని జ్ఞానములోను నీవు ఎదుగుచున్నపుడు ప్రభువు స్వరము నీ మనస్సులోను హృదయము లోను వినుట నేర్చుకొందువు. నీవు లేఖనములు గ్రహించుకొలదీ ఆయన అద్భుతమైన ఆదరణ నీ జీవితముకైన మార్గమును ఆయన తీసికొనివచ్చును.

ఆయన స్వరము వినుట నేర్చుకొనినప్పుడు దేవుడు నీ జీవితము పట్ల ఆయన సంకల్పము మరియు ఉద్దేశము బయలు పరచమొదలు పెట్టును. దేవుడు నీ కొరకు ఏమి భద్రపరచియున్నాడో దాని కొరకు భయపడు అవసరము లేదు. నీ పట్ల దేవుని సంకల్పము పరవసించగదినది మరియు మంచిది!

## తలమునకలు చేసికొవద్దు!

నీ జీవితము యొక్క సంకల్పమంతయూ ఒకే సారి దేవుడు చూపించడు.ఆయన వాక్యము నీ పాదములకు దీపము నీత్రోవలను వెలుగై యున్నదని ఆయన చెప్పుచున్నాడు. (కీర్తన 119 :105) దీని అర్థమేమనగా ప్రభువు తన ప్రేమ వెలుగును మరియు ఆయన వాక్య వెలుగునూ మన జీవితముల మీద ప్రకాశింపజేసి, నీవు వేయవలసిన తరువాత అడుగును బయలుపరచును. ప్రతీగడియ వెంబడి గడియ

దినము వెంబడి దినమునకు దేవుని నమ్ముము. ఇదియే విశ్వాసము.

విశ్వాసమనగా నీ జీవితమునకు నీవు నమ్ము దేవుని చిత్తమునకు స్పందించి లోబడుటయే.నీవు దేవుడు చెప్పుచున్నది 100% ప్రత్యేకముగా నీ నూతన జీవిత ప్రాథమిక దశలో అర్థము చేసికొనలేము. అయిననూ అది పరవాలేదు. నీవు ఆయన స్వరము విని ఆయనకు విధేయతను చూపుటకు నీవు చేయు ప్రయత్నమే ఆయనను ప్రియపరచును!

దేవుని స్వాధీనములో నీ నూతన జీవితము మరియు క్రీస్తు నీ ప్రభువుగా ఉండుట ఒక్కొక్క అడుగా నీవు నడచు యాత్ర మరియు అనుదిన పుణ్యక్షేత్రము. నీవు ఆయన యొద్దకు వచ్చినప్పుడు దేవుని వాక్యము చెప్పుచున్నది. ఆయన నీ యొద్దకు వచ్చును. (యాకోబు 4:8) ఒక్కొక్క మెట్టుగా ఆయన నీవు వెళ్ళవలసిన మార్గములోనికి ఆయన నడిపించును.దేవుని సంకల్పము శేష్టము మరియు ఆయన మార్గము ఎల్లపుడు సరి కనుక దానిని ధైర్యముగా కనుగొనుము.

## కుమ్మరి వాని చేతులు

దేవునికి నీ హృదయము తెలియును. వాస్తవానికి నీ గూర్చి నీకు తెలిసిన దానికంటే ఆయనకే బాగుగా తెలియును.కావున దేవుని నమ్మి నీ జీవితమునకు రూపము ఏర్పరచుటకు దేవునిపై ఆధారపడుట నేర్చుకొనవలెను.

ఈ సత్యము దైవగ్రంథములో దేవుడు యిర్మియా అను మనుష్యుని గూర్చి మాట్లాడినపుడు ఉదహరింపబడెను.దేవుడు యిర్మియాను కుమ్మరివాని గృహమునకు వెళ్ళుమనెను. దానికి యిర్మియా విధేయత చూపెను.

ఆయన అక్కడకు వెళ్లినప్పుడు కుమ్మరి తన కుమ్మరి సారె మీద పనిచేయుట చూచెను. ఆయన రూపించుచున్నది, పాడగుచున్నపుడు ఆ కుమ్మరి మరలా మరొక కుండను చేయుటకు పూనుకొనుచుండెను. అప్పుడు దేవుడు యిర్మియాతో మాట్లాడుచూ "జిగట మన్ను కుమ్మరి చేతిలో ఉన్నట్టుగా మీరు నా చేతిలో ఉన్నారు." (యిర్మియా 18:6).

కుమ్మరి లేకుండా జిగట మన్ను రూపము ఏర్పరచుకొనలేదు. కుమ్మరి తాను తన చేతులతో దాని రూపము ఏర్పర్చక పోయినచో కుమ్మరి వాని ఉద్దేశము, దాని రూపము దానికి రాదు.

జిగటమన్ను కుమ్మరి వాని చేతులో రూపము ఏర్పరచుకొనిననూ దాని ఉద్దేశము నెరవేర్చుబడుటకు ఆయన చేతులలోనే ఉండవలెను.కుమ్మరి ఒక కుండగా చేసిననూ అది తనకు తానుగా నీరు చేదలేదు.ఆ కుండనింపునది దాని నుండి నీరు చేదునది కుమ్మరివాడే.

ఎడిలైడీ పోలార్డ్ 1907వ సంవత్సరములో "నీ స్వంత మార్గము నీకు కలదు. ప్రభు" అను గీతమును వ్రాసెను. ఈ గొప్ప గీతము యొక్క మాటలు యివే.

*"నీ స్వంతమార్గము నీకు కలదు.*
*ప్రభూ నీ స్వంత మార్గము నీకు కలదు.*
*నీవు కుమ్మరివి నేను జిగట మన్ను*
*నీ చిత్తములో నన్ను మలచి రూపమిమ్ము*
*నీ నిమ్మదిగా ఎదురుచూస్తూ లోబడి యున్నాను.*
*నీ స్వంతమార్గము నీకు కలదు.*
*ప్రభూ నీ స్వంత మార్గము నీకు కలదు.*

*నా ఉనికి పూర్తిగా నీవు పట్టుకొనుము*
*నేను ఊగిసలాడను.*
*ఎల్లపుడు క్రీస్తే నాలో జీవించుచున్నాడని*
*అందరూ చూచేవరకు నీ ఆత్మతో నింపుము"*

నిన్ను సృష్టించిన సృష్టికర్తకు లోబడ వలెనను అర్థము ఇచ్చుచున్నదా? కుమ్మరి వాని చేతిలో జిగటమన్నువలె నీవును ఆయన చేతిలో రూపింపబడుటకు ఉండవలెను. దేవుని నమ్ముము మరియు బైబిల్ చెప్పినట్లుగా "*ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని (సంపూర్ణము లేక పరిపక్వము చేయునని) రూఢిగా నమ్ముచున్నాను.*" (ఫిలిప్పీ 1:6)

"*యేసుక్రీస్తు దినము*" అనగా పరలోక గృహములోనికి తన అనుచరులను తీసుకొని పోవుటకు యేసు ఈ లోకమునకు తిరిగి వచ్చుదినము ఎంత మహిమార్థమైన దినముగా అది ఉండునో!

(గమనిక : నీకు ఇప్పటివరకు దైవ గ్రంథము లేనిచో ఇప్పుడే ఒకటి పొందుకొనుమని ప్రొత్సహించు చున్నాను. అనేక పుస్తకశాలలలో లభ్యమగును. నీవు దైవ గ్రంథము చదువ మొదలు పెట్టినప్పుడు నూతన నిబంధనలోని యోహాను సువార్తతో ప్రాంభించుము. ఈ పుస్తకము యేసు ఎవరు అను దానిగూర్చి మరియు ఆయనలో నీ నూతన జీవితము ఏ విధముగా నుండినని భోదించును!)

# అధ్యాయము 2

## ఈ నూతన మార్గము

“నూతన జన్మ” లేక “రక్షణ” అను
పదములు మనుష్యులు
ఉపయోగించుట విన్నారా?
నూతన క్రైస్తవునిగా
ఈ పదములు మీకు
అర్థమివ్వక పోవచ్చును.

“తిరిగి జన్మించుట ” అనగా మరలా రెండవ సారి తల్లి గర్భము నుండి పుట్టుట కాదు.తిరిగి జన్మించుట అనగా ఆత్మీయ జన్మముగూర్చి మాట్లాడుచున్నది. క్రీస్తుతో నీవు నడుచుట ప్రారంభించినప్పుడు నీ నూతన జీవితము ఆరంభమగును. నీ పాపములను క్షమించమని ప్రార్థించి ఆయనను నీ జీవితమునకు ప్రభువుగా చేసికొనినప్పుడు నీవు ఆ నూతన జీవితము ప్రారంభించుచున్నావు.!

ఈ సత్యము గ్రహించుట కష్టసాధ్యమైన ఒక వ్యక్తి దైవగ్రంథము లో కలడు. అతని పేరు నికోదేము అతడు యేసుదినములలో ఒక యూదా నాయకుడు.

నికోదేము ప్రశ్నలతో వచ్చినప్పుడు యేసు ఈ విధముగా చెప్పెను.

*“ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చడలేదు. అందుకు నికోదేము ముసలి వాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింప గలడా అని ఆయనను అడుగగా*

*యేసు ఇట్లనెను ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలము గాను జన్మించితినేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.*

*శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించి నది ఆత్మయునై యున్నది.”* (యోహాను 3:3-6).

యేసు ఆత్మీయ జన్మను గూర్చిమాట్లాడు చుండెను. నీవు తిరిగి జన్మించినప్పుడు దేవుని పరిశుద్దాత్ముడు నీ ఆత్మ లోనికి నూతన జీవము ఊదును. అప్పుడు ఆత్మీయముగా క్రీస్తు జన్మించును.

ఆది క్రైస్తవ సంఘంలో శక్తిగల నాయకుడును క్రీస్తు అనుచరుడునునైన పౌలు ఈ కార్యమును ఈ విధముగా వర్ణించెను. *"మీ యందున్న క్రీస్తు మహిమ, నిరీక్షణయై ఉన్నాడు."* (కొలస్సి 1:27).

క్రీస్తును నీ హృదయంలోనికి రమ్మని అడిగినప్పుడు ఆయన నూతన తాజా జీవితం ప్రారంభింపచేయును. వాస్తవమునకు దైవగ్రంథము *"నూతన సృష్టి"* అని పిలచుచున్నది.

*"కాగా ఎవడైన క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను. ఇదిగో క్రొత్త వాయెను."* (2కొరింథీ 5:17). దేవుడు ఆత్మయే నీ హృదయములో నివసించుటకు వచ్చెను. ఇది మర్మము మరియు  అద్భుత సువార్త!.

క్రైస్తవునిగా నీవు ప్రారంభించిన ఈ నూతన జీవితము ప్రకృతి జన్మను పోలినది.వాస్తవమునకు ప్రకృతి పరముగా నూతనముగా జన్మించిన బిడ్డకు  ఆత్మీయముగా నూతనముగా జన్మించిన బిడ్డకు గొప్ప సమాంతరము కలదు.

ఒక శివువు జన్మించినప్పుడు అది బ్రతుకుటకు మరియు పెరుగుటకు అనే కార్యములు చేయు అవసరము కలదు.ఆశిశువు పోషింప బడవలెను. ఆహారము మరియు పోషణా లేకుండా ఉన్నచో బహు సమీపములో బిడ్డ క్షీణించును.

ఒక శిశువు తన ప్రాథమిక అవసరములకు తన తల్లిదండ్రుల మీద ఆధారపడును.తన పట్ల తాను శ్రద్ధ చూపుకొనలేదు. ఎవరో ఒకరు వస్త్రములు ధరింపజేయవలెను. మరియు పోషించవలెను. ఎవరో ఒకరు అతని ప్రేమించి నీడ కలిగించ వలెను.శిశువు ఆదరణ పొంది భద్రముగా ఉన్నాననే అనుభూతి పొందుటకు ప్రేమగల కరములు అవసరము.

శిశువు తన అభయానుభూతి పొందుటకు ఎవరో ఒకరు మృదువుగా పాడవలెను. పరామర్శించక, నిర్లక్ష్యము చేయబడిన శిశువు ఎక్కువకాలము బ్రతుకలేడు. ఆశిశువు ప్రేమను పొందవలెను.వైద్య పరిజ్ఞానము ప్రకారం ప్రకారం ప్రేమ ఆప్యాయతలు కోల్పోవు శిశువులు జీవించు ఇష్టమునే కోల్పోవుదురు. ఒక్క మాటలో శిశువు సున్నిత శరీరులు.

ఒక శిశువు జన్మించినపుడు వెంటనే ఒక రోజునే మాట్లాడ లేడు, లేక నడవలేడు, లేక తన్నుతాను పరిమర్శించుకొనలేడు. ఆ శిశువు పెరుగుటకు, పరిపక్వము చెందుటకు నేర్చుకొనుటకు సమయము తీసుకొనును.

## ఆత్మీయ పోషణ

ఇవే సమాంతరాలను ఆత్మీయముగా నూతనముగా జన్మించిన వానికి వర్తించును. ఒక క్రైస్తవ శిశువునకు ఆహారము నీడ, వస్త్రము ఆప్యాయత, శ్రద్ధ మరియు ప్రేమ అనునవి ఆత్మీయ అర్థములోను అవసరము. ప్రకృతి పరముగా ఒకే రాత్రిలో ఏవిధముగా పరిపక్వము చెందలేదో అదే విధముగా ఆత్మీయముగాను చెందలేరు. దానికి సమయము పట్టును.

ఏవిధముగా నూతనముగా *"తిరిగి జన్మించిన"* వ్యక్తి ఆత్మీయ పోషణ పొందును?దేవుని వాక్యమును చదివి దానికి విధేయత చూపుట ద్వారా ఏవిధముగా నూతనముగా జన్మించిన శిశువు తరుచూ ఆహారము తీసుకొనవలెనో. అదేవిధముగా ఆత్మీయముగా జన్మించిన వారును పొందవలెను. తద్వార క్రైస్తవునిగా పెరుగును. బైబిల్ జీవాహారము మరియు ఆ మాటలు మన ప్రాణమునకు

ఆహారము.నీవు బైబిల్ చదివినప్పుడు ఆయా వాక్యము అర్థము చేసుకొనుటకు అర్థము చేసుకొనుటకు దేవుని సహాయము కొరకు ప్రార్థించుము.

దేవునితో మాట్లాడి ఆయనను ఆరాధించుటకు సమయము ఇచ్చినప్పుడు నీ ఆత్మ పోషించబడును. దానికి తోడు బైబిల్ యొక్క పూర్తి సత్యమును నమ్ము విశ్వాసులు ఇతర క్రైస్తవులు,సంఘముతో సహవాసము కలిగి యుండవలెను.విశ్వాసుల సమాజములో ప్రేమ, ఆదరణ,కాపుదల మరియు నీడ చూడగలము. మనము దేవుని బిడ్డల సమాజముతో జీవించ వలెననునది దేవుని సంకల్పము.

ప్రతీదినము బిడ్డకు నూతన వస్తువులు, ముఖములు, శబ్ధములు రంగులు మరియు కదలికలతో నేర్చుకొను అనుభవము పొందుచుండును. నూతన ఆహర పదార్థములు,నూతన స్థలములు, మాటలు తలంపులు సంధించుచుండును. జీవితం పెరిగినేర్చుకొనుట ఒక జీవిత విధానమని శిశువు నేర్చుకొనును.

## యాత్ర

జ్ఞాపకముంచుకొనుడి, దేవునితో నీ సహవాసము ఒక యాత్ర.నీ జీవితము రూపించి వాటిని నేర్చుకొనుచూ ఎదుగు ఒక ప్రక్రియ ప్రభువుతో ఎంతగా సమయము గడుపుదుమో అంతకంతకూ ఆయన సంపూర్ణ స్వరూపములోని రూపాంతరము పొందుదువు. రక్షకుడైన యేసుక్రీస్తు వలె అధికముగా మార్చబడుటయే క్రైస్తవునిగా ప్రథమ గురియై యున్నది. కుమ్మరి జిగట మన్నును గూర్చి తెలుసు కొనునట్లుగా ఆయనను తెలుసుకొనుటకు సమయము వెచ్చించి నచో ఆయన తన కుమారుని స్వరూపములోనికి మలచును.

నీ జీవిత పయనములో ఎత్తు పల్లములు ఉండును.దేవుని వాక్యము అనుసరించు కాలమముండును, ఆయన వాక్యము అనుసరించుటలో తప్పిపోవు కాలములు ఉండును. దైవ గ్రంథములో అనేక గొప్ప స్త్రీ పురుషులు వారి జీవితము పాపముతో పోరాడిన వారు ఉన్నారు.

పౌలు తన శరీరములో రగులుచున్న యుద్ధము గూర్చి మాట్లాడుచూ; తప్పనకు మరి సరికి మధ్య ఆయనకు ఏర్పడిన పోరాటము గూర్చి చెప్పెను. ఎల్లప్పడు ఆయన ఎల్లప్పడు సరియైన కార్యములు చేయుటకు ఎన్నుకొనలేదు. రోమా 7:18లో ఆయన ఈ విధముగా చెప్పచున్నాడు. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నదిగాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు. రోమా 7వ అధ్యాయమంతయు చదివినప్పడు దేవుని నీతికి నీకును మరియు నీ శరీరము నీ ఆత్మను మధ్య ఏర్పడుచున్న పోరాటమును అర్ధము చేసికొనవచ్చును.

క్రీస్తు కొరకు జీవించుట నిన్ను సంపూర్ణునిగా చేయదు. కాని నీవు ఎంతగా దేవునితో సహవాసములో ఎదుగుదువో, అంతసుల భముగా అయనను నమ్ముటకు, నీ శోధన మరియు పరీక్ష కాలములో ఆయన కృపకై ఆయన మీద ఆధారపడగలవు. “*ఆయన యందు మమ్మును ఎల్లప్పడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము*” (2 కొరింథి 2:14).

మన మందరము అనుభవించు నట్లుగా మన యొక్క పోరాటములు, ఓటమిలో దేవుని హృదయము ఎల్లప్పడు మనలను సమకూర్చి తిరిగి మరలా సరియైన బాటలోనికి నడిపించును.

## మధుర సమర్పణ:

నీవు చేయగల అతి ప్రాముఖ్యమైనదేదనగా అనుదినము క్రీస్తుకు మనలను మనము మరలా అర్పించుకొనుట. రోమా 12:1లో అపోస్తలుడైన పౌలు క్రైస్తవులకు వ్రాస్తూ "*పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనిడి*" దీని అర్థము మనము అనుదినము మన చిత్తమును, తీర్మానమును, చేయువాటిని ఆయనకు సమర్పించుట నేర్చుకొనవలెను. యేసు నీ జీవితమున స్వాధీన పరచుకొనవలె నను దాని అర్థము. యేసును ప్రభువుగా చేసికొని జీవించుట, చివరకు సంతోషము సమాధానము యొక్క నిజమైన అర్థమును కనుగొందువు.

సొలోమోను రచించిన సామెతల గ్రంథము ప్రభువుకు మనలను లోపరచుకొను అనుచరనాత్మకమైన సలహాలు కలవు. "*నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మక ముంచుము నీ ప్రవర్తన యంతటియందు ఆయన అధికారమునకు ఒప్పకొనుము అప్పడు ఆయన నీ త్రోవలను సరళము చేయును*" (సామెతలు 3:5-6).

అధికముగా నిన్ను నీవు దేవునికి లోబడుట మెదలు పెట్టిన ప్పడు, ఆయన పరిశుద్ధాత్ముని నీ జీవితములో సృష్టముగా చూడ గలవు. నీవు ఒక శోధనగుండా వచ్చినప్పడు, లేదా శోధించు పరిస్థితు లు వచ్చినప్పడు, దేవుని ఆత్మ నీలో చురుకుగా నుండి శరీరక ఇచ్ఛలు క్షీణించినట్లుగా కనుగొందువు.

ఇది 2 కొరింథి 3: 18 పని చేయుట ఈ వచనము ఈ విధముగా చెప్పచున్నది. "*మహిమ నుండి అధిక మహిమను*

*పొందుచూ, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము".* "మహిమ" అనుపదము యొక్క అర్థమేమనగా ఘనత, హెచ్చించు, వైభవము. దేవుడు ఒక దినమున నీవు యేసుతో పరలోకమందు ఆయన మహిమ స్వారూప్యములోనికి సంపూర్ణముగా రూపాంతము చెంది నిలబడుటను మహిమ నుండి మహిమ నుండి మహిమకు నీ జీవితము తీసుకొని పోవును.

## నీ స్వాస్థ్యము!

ఇప్పుడు యేసును నీ హృదయమందు ప్రభువుగా, రక్షకునిగా చేసుకొని ఆయన బిడ్డగా మార్చబడినావు. గలతి 4:6-7 ఈ విధముగా చెప్పుచున్నది, *"మరియు మీరు కుమారులై యున్నందున నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు".*

"నాయనా" అనుదాని గ్రీకు పదము "అబ్బా" దేవుడు నిన్ను తన రాజ్యములోనికి తన కుటుంబములోనికి తన బిడ్డగా దత్తత తీసుకొనెను. ఆయనలో నిత్యజీవమను స్వాస్థ్యము పొందియున్నావు. అహా! ఎంత ఆశ్చర్యమైన ఆధిక్యత!

ఆస్తిని, స్వాస్థ్యమును, లేదా ఒక వ్యక్తి మరొక వ్యక్తి ఇవ్వదలచిన దాని లాభము పొందువాడే వారసుడు, మనము ఈ భూమిని విడిచి వెళ్లినప్పుడు మనకు కలిగిన దానిని మన బిడ్డలు స్వతంత్రించు కొందురు. వారు వారసులగుదురు ఎందు కనగా మనము వారిని ప్రేమించి ఆశీర్వదించుటను ఇష్టపడితిమిగనుక.

దేవుని బిడ్డగా, కుటుంబాల సభ్యులుగా ఆశీర్వాద ప్రయోజన ములన్నిటిని పొందనర్హుడవు. "యేసుక్రీస్తు తోటి వారసులుగా" మనలను చేసెను రోమా 8:17.

నీవు స్వతంత్రించుకొన్నది ఏమి? మొదటిగా అతిప్రాముఖ్య ముగా నిత్యజీవమును స్వతంత్రించు కొంటివి. నీ పాపములు క్షమించబడినవి. నీ గమ్యము పరలోకము ఆయన బిడ్డగా, లేఖనము లలో వాగ్దానములన్నియు ఇప్పడే నీవిగా స్వతంత్రించుకొంటివి.

ఆయనతో సన్నిహిత సహవాసముతో నడచినప్పడు, ఆయన సన్నిధి, సమాధానము, సమకూర్పు యొక్క వాగ్ధానము మనకుండును. ఆయన సంతోషము, సహనము ఆధరణకు బద్ధులము. ఆయన బిడ్డగా ఏ సమయములోనైననూ ఆయన యొద్దకు వెళ్లి మాట్లాడు టకు, ఆయనతో ఉండు అర్హత మనకున్నది. మరియు మరణించి నప్పడు ఆయనతో నిత్యము పరలోకములో నివసించు స్వాస్థ్యము పొందుదువు. నీ యొద్దనుండి ఎవ్వరూ ఈ స్వాస్థ్యము తీసుకొనలేరు.

ఈ స్వాస్థ్యము, ఈ వరములు మరియు ఈ ఆశీర్వాదములు దేవుని పిల్లలకు మాత్రమే అని తెలియునా? దేవుని విశ్వసించి, రక్షకునిగా, ప్రభువుగా చేసికొననివారు వీటికి వారసులు కారు. కావున, ఆయన సన్నిధి, సమాదానము లేక వృద్ధికి వీరు బద్ధులు కాకుందురు. దేవుని కుమారులకు కుమార్తెలకు మాత్రమే ఈ ఆశీర్వాదము స్వాస్థ్యముగా అనుగ్రహింపబడును.

## జీవితము ఎల్లప్పడు సులభముకాదు!

నీవు దేవుని బిడ్డగాను, పరలోక రాజ్యవారసులమైనంత మాత్రమున ఈ లోకములో మన జీవితము సంపూర్ణము మరియు

సులభమైనది కాదు. నీ పూర్ణ హృదయముతో దేవుని నమ్మిననూ కష్టకాలములు ఉండును. దైవగ్రంథము చెప్పచున్నది. సూర్యడు చెడ్డవారి మీదను మంచి వారి మీదను ప్రకాశించుచున్నది, మరియు నీతిమంతుల మీదను ఆ నీతిమంతుల మీదనూ వర్షించుచున్నది (మత్తయి 5:45) ఇంకను వర్షాకాలము, కష్టకాలము మన జీవితములో ఉండును.

"*అయితే విశ్వసించుటలో అర్ధమేమిటి?*" అని నీవు అడుగవచ్చు. మంచిది, నీవు ఇప్పడు క్రైస్తవుడవు కనుక ఈ విధమైన కష్టకాలములలో "*నిన్ను ఎన్నడు విడవడు ఎడబాయడు.*" (హెబ్రీ 13:5) నిన్ను విడవని నమ్మదగిన స్నేహితుడు మనకున్నాడు. ఎన్నడూ నీవు ఒంటరికావు!

ప్రతీ విరోధ కార్యము నుండి జయము పొందు శక్తిని దేవుడు నీకు అనుగ్రహించును. నీ బలహీనతలో ఆయన బలము పరిపూర్ణమగును (2కొరింథీ 12:9). యెషయా గ్రంథములో, దేవుడు మనతో మాట్లాడుచూ "*భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను దిగులు పడకుము నేను నిన్ను బలపరతును నీకు సహాయము చేయువాడను నేనే, నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును*" (యెషయా 41:10).

ఈ అద్భుత విశ్వము యొక్క సృష్టికర్త మన పక్షమునుండగా ఎందుకు నీవు లేక నేను చింతించలెను? నీకొక సమస్య ఉండి అది నీ హృదయములో భారముగా ఉన్నచో అది దేవునికి ఇచ్చి వేయుము. "*నీ భారము యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును నీతి మంతులను ఆయన ఎన్నడూ కదలనీయడు*" (కీర్తన 55:22).

పరిస్థితి పెద్దదైనను, అల్పమైనను దేవుడు చూచుకొనును. ఆయన నీ జీవితములో ప్రతి వివరముపై అక్కరకలవాడు. మన తలవెంట్రుకలు కూడ ఆయన లెక్కించెను (మత్తయి 10:30).

## ధైర్య పరచబడుము

నీవు దేవునికి ప్రత్యేకమైన వాడవు. ఆయన నిర్లక్ష్యము చేయు ఏ చిన్న అక్కరగాని, లేక పరిష్కరించలేని పెద్ద సమస్యగాని దేవునికి లేదు. *"మనలో కార్యసాధకమైన తన శక్తిచెప్పన మనము అడుగు వాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు"* (ఎఫెసి 3:20). గావున గొప్ప విషయములను నేను అలంచ వచ్చును ఎందుకనగా నేను ఊహించిన దాని కంటె అధికముగా దేవుడు చేయునను నిశ్చయత మనకున్నది.

నీ జీవిత పునాది ఒక వేళ దిగజారుచున్న ఇసుకలో నీ పునాది ఉన్నదా? ధైర్యము తెచ్చుకొనుము మత్తయి 7 : 24-27లో స్థిరమైన పునాది మీద కట్టబడిన వానిపై వచ్చిన తుఫానును గూర్చి యేసు వివరించుచు, *"వర్షము వచ్చెను, వరదలు పొంగెను, గాలి వీచి బలముగా ఆ గృహమును కొట్టెను, కాని అది బండమీద దాని పునాది ఉండెను గనుక అది పడలేదు"*. యేసుక్రీస్తులో ఇప్పుడు బండమీద స్థిరముగా నిలబడుచున్నావు.

శ్రమ గాలివలె నీ మీదకు వచ్చినప్పడు నిశ్చింతంగా ఉండుము. *"గాలి వాన తగుల కుండా ఆశ్రయముగాను వెట్టతగులకుండా నీడగాను ఉంటివి"* (యెషయా 25:3).

ఒక వేళ నిరాశ, నిస్పృహ ఉన్నదా ధైర్యము తెచ్చుకొనుము. సామెతలు 18:24 ఈ విధముగా చెప్పచున్నది. *"బహుమంది*

*చెలికాండ్రు గలవాడు నష్టపడును సహోదరునికంటెను ఎక్కువగా హత్తియుండు స్నేహితుడు కలడు.*" యేసే నీ శ్రేష్టమైన స్నేహితుడు, లియన సహోదరుని కంటె సన్నిహితుడు.

# దేవుడు ఎవరు?

దైవగ్రంథము ప్రత్యేకముగా పాతనిబంధన, దేవుని వర్ణించుటను పలునామములు కలిగియున్నది. ఈ క్రింది వచనములు ఆ స్వభావము గూర్చి స్పష్టమైన అర్థమిచ్చుచున్నది.

ఆర్థిక ఇబ్బందులు మరియు ఒత్తిడి వచ్చినప్పడు "*యెహోవా యిరే*" అని జ్ఞాపకముంచుకొనుము అనగా "దేవుడు సమకూర్చువాడు" ఆయన మన పక్షమునున్నాడు.

వ్యాధి, రోగము లేక నొప్పి నిన్ను నీ కుటుంబమును కప్పినప్పడు నీవు వైద్యుని యొద్దకు రమ్ము ఆయన "*యెహోవా-రాఫా*" అనగా "*స్వస్థపరచు యెహోవా*" యెషయా ఈ విధముగా చెప్పచున్నాడు "*మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన గాయములచేత మనకు స్వస్థత కలుగుచున్నది*" (యెషయా 53:5).

నీ జీవితశైలిలో ఏదో ఒక అలవాటుకు వ్యసనమగుచున్నావా? నీకొక నిరీక్షణ కలదు. ఎందుకనగా "*ప్రభువైన యెహోవా నా రక్షణ దుర్గము*" (కీర్తన 140:7). నిరుత్సాహము, విషాదము లేక ఒంటరితనము నీ హృదయమును పగులకొట్టి అలసిపోచేయుచున్నదా? దేవుడు నిన్ను ఆదరించగలడని దయచేసి తెలుసుకొనుము. 2కొరింథి 1:4 ఈ విధముగా ప్రకటించుచున్నది "దేవుడు

*మమ్మును ఏ ఆదరణతో ఆ ఆదరణతో ఎట్టి శ్రమలో ఉన్నవారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు, ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును ఆదరించుచున్నాడు"* ఆయనే మన *"యెహోవా - షాలోము"* అనగా *"యెహోవాయే సమాధానము".*

దేవుడు మనలను ప్రకృతిబహ్యమైన సంతోషముతో నింపును అదే మన బలమగును. *"యెహోవా యందు ఆనందించుట వలన మీరు బలమొందుదురు"* (నెహెమ్యా 8:10).

నీకు జ్ఞానము, మార్గము, నడిపింపు కావలసినప్పడు దేవుని అడుగుము, ఆయన నీకు ఇచ్చును (యాకోబు 1:5).

ఏదైనా నీవు గ్రహించలేనిది ఉన్నచో ఒక విషయము గ్రహించుము *"పరిశుద్ధాత్ముడు సమస్తమును మీకు భోదించును"* (యోహాను 14:26).

జీవితము భారముగాను అలసట గాను ఉన్నచో దేవునిని నమ్ముము యెషయా 26:3-4 ఈ విధముగా చెప్పచున్నది *"ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతి గలవానిగా కాపాడుదువు ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు. యెహోవా, యెహోవాయే నిత్యాశ్రయదుర్గము".*

కష్టకాలములు వచ్చినప్పడు, సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము ఇచ్చునని తెలుసుకొనుడి. ఫిలిప్పి 4:6-7 ఈ విధముగా చెప్పచున్నది *"దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయము లోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయముల కును మీ తలంపులకును కావలియుండును".*

## నిత్యమైన సమతుల్య స్థితి

"నిత్యమైన సమతుల్య స్థితి" లో ఉండుమని ప్రోత్సహించు చున్నాను. అనగా కొన్ని క్షణములకో లేక శ్రమల సమయములో పట్టుకొనుటకాదు. అంతము దృష్టిలో ఉంచుకొని విశ్వాసి జీవించ వలెను అనగా ఒక దినమున యేసుక్రీస్తు మనకొరకు తిరిగివచ్చి ఆయన పరలోక గృహమునకు మనలను కొనిపోవును. ఆయనను చివరిలో ముఖాముఖిగా చూచుట ఒక విశ్వాసికి ఎంత మహిమార్థ మైనది!

దీనిని బట్టి, కష్టములు వచ్చినప్పుడు మనము పౌలుతో ఈ విధముగా చూడగలము *"మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని ఎంచుచున్నాము"* (రోమా 8:18).

నీవు ఎటువంటి పరిస్థితులలో ఉన్నప్పటికి, నీ అవసర సమయములో దేవుడు నిన్ను సంధించును. ఆయన నీకు చాలిన దేవుడు; మంచి సమయములలోను, చెడు సమయములలోను దేవుడే మన బలము. ఆయన మాత్రమే ఉన్నాడు అను అనుభూతి నీకు కలిగినా, ఉన్న నిశ్చయత ఏదనగా ఆ మాత్రమే నీకు అవసరము అనునది.

## సమస్తము దేవుని స్వాధీనము

బైబిల్‌లోని వాగ్ధానములు అన్నియు మనకు నిరీక్షణనిచ్చును. వాటిని మనము చదివి పోత్సహించబడి మనలోని విశ్వాసము పెరుగుచున్నదను అనుభూతి పరవశింపచేయును. అయినప్పటికి,

కొన్నిసార్లు ఒత్తిడి మనలను చుట్టినప్పుడు దేవుని వాగ్ధానములు సులభముగా మరిచిపోవుదుము.

నీ జీవితములో శ్రమలు తీర్మానములు ఎదుర్కొనినప్పడు వాటిని ఎదుర్కొను నూతన విధానము కలదు. వాటిని మన చేతులలోనికి తీసుకొనకుండా, మరియు మన పరిమిత బలముతో సమస్యలు ఎదుర్కొనకుండా దేవునియందు నమ్మకముంచి ఆయనను మొదట చూడవలెను.

ఇది సులభముకాదని నాకును తెలియును! మన సొంతముగా పరిష్కరించుట ప్రయత్నించుట అతిసులభము. అనేక సంవత్సరము లుగా మన సమస్యలు మనమే పరిష్కరించుటకు ఒంటరిగా ప్రయత్నిం చితిమి మన స్వాధీనములో ఉన్నదని అనుకొందుము. అతే మన జీవితములో శ్రేష్టమైనది ఏదో మనకు తెలియదు అనునది సత్యము. మొదటినుండి చివరి వరకు నీ జీవితము దేవునికి తెలియును. మన కష్టమైన పరిస్థితుల యొక్క ముగింపు ప్రకృతికి బాహ్యమైన జ్ఞానము, మార్గము నడిపింపునకై దేవుని వైపునకు చూచుట ఉత్తమము.

ఈ విశ్వమును సృష్టించిన సృష్టికర్త మన పక్షమున ఉన్నాడు. ఆయన అన్నింటిని చేసెను అన్నింటిగూర్చి ఆయనకు తెలియును. క్రైస్తవునిగా అనగా దేవుని బిడ్డగా ఎంత గొప్ప ఆధిక్యతను పొంది యున్నాము. ఈ భూమిలో మనము గ్రహించలేనంతగా ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు. ఆయన రాజ్యములోనికి దత్తత తీసుకొని తన బిడ్డగా చేసుకొనెను.

ఆయన ఎల్లప్పడు, సహాయము చేయును, మార్గము చూపును, బోధించును, ఆదరించును మరియు సమాధానము, సంతోషము, సహనము మరియు బలమును ఉచ్చను. నీ

కవసరమైన ఏదైననూ, దేవుని కృపా ఆయన సమకూర్పు మనకు సమకూర్చును, ఇది పరవశమైన సమృద్ధికరమైన జీవముగా ధ్వనించుచున్నది కదా?.

అతి త్వరలోనే ఏ విధముగా ఇంతకాలము ప్రభువు లేకండా జీవించితివని ఆశ్చర్యపడుదువు! ఈ జీవితములో ఈ భూమి మీద ప్రయోజనములు పొందుట మాత్రమే కాక, నీ రక్షకునితో నిత్యము జీవించు పరలోకమందు ధననిధిని నీ కొరకు సమకూర్చుకొందువు.

# అధ్యాయము 3

# ఎందుకు యేసు సిలువలో మరణించవలసి వచ్చెను

*యేసు ఎందుకు మరణించెనని*
*నీ వనుకొనవచ్చును అయితే*
*మనము క్షమించబడి*
*నిత్యజీవము పొందుటకు.*
*యేసు మనలను రక్షించుటకు*
*వేరొక మార్గము ఉండిన*
*బాగుండునని ఆశించితిని*
*అయితే లేకుండెను.*
*ఆయనే తన స్వంత ప్రాణము*
*అర్పించుటను బట్టి*
*నేనెంతో కృతజ్ఞుడను.*

దేవుడు లోకమును సృజించినప్పడు, అది సంపూర్ణముగాను నిందారహితముగాను పాపము లేనిదిగాను ఉండెను. ఆదాము అవ్వలు ఏదేను తోటలో నివశించి దేవునితో అనుదినము నడిచిరి. అక్కడ పాపము లేదు, వేదనలేదు మరియు మరణములేదు.

ఆదాము హవ్వలకు స్వచిత్తమును ప్రసాదించెను. అనగా వారు చేయుదలచిన దానిని చేయు సామర్థ్యమును ఇచ్చెను. దేవుడు ఆడించు బొమ్మలను చేయలేదు. ఆయన తన బిడ్డలు ఆయనును సేవించి, ఆయను విధేయతను చూపు వారిని ప్రేమించుచున్నాడు. గనుక ఆయన అడుగు జాడలను అనుసరించ వలెనని కోరుచు న్నాడు. ఒక్క ఆజ్ఞతో ఆదాము హవ్వలకు సమస్త సృష్టిని ఏలే అధికారము ఇచ్చెను. *"మంచి చెడుల జ్ఞానమిచ్చు వృక్షఫలము మాత్రము తినవద్దని దేవుడు చెప్పెను"* (ఆది 2:17).

## నిషేదింపబడిన ఫలము

ఆదికాండము 3:1లో సాతాను సర్పము వలె హవ్వ యొద్దకు వచ్చి ఈ విదముగా అడిగెను *" ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలమునైనను తినకూడదని దేవుడ చెప్పెనా? అని అడిగినందుకు స్త్రీ ఈ తోటచెట్ల ఫలములను మేము తినవచ్చును అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలము ముట్టకూడదనియు చెప్పెను".*

అప్పడు సాతాను హవ్వతో అబద్దమాడెను అదేమనగా దేవుడు *"నీవు నిశ్చయముగా చనిపోవని"* నిజమైన అర్ధమేమనగా మీరు మంచి, చెడ్డలను ఎరిగినవారై దేవదూతలవలె నుందురని సాతాను అబద్దమాడెను. నీవు దేవునితో సమానముగా ఉందువని ప్రలోభపెట్టి ఫలము తినునట్టుగా చేసెను.

ఒక నూతన విశ్వాసిగా, సాతాను పన్నాగములకు మెలుకువగా ఉండవలెను. దేవునికి అవిధేయత చూపమని ప్రత్యక్షముగా చెప్పలేదు. దేవుని ఔన్నత్యము, మంచితనము, పై సందేహము కలిగించెను. అక్కడ నుండి అవిధేయత చూపుటకు ఒక చిన్న మెట్టువేసెను. శోధన గూర్చి పుస్తకములో మనము చదువుదము. గాని ఇప్పుడు సందేహము అవిశ్వాసము నుండి మీ మనస్సులను కాపాడుకొనమని పోత్సహించు చున్నాను.

హవ్వ అబద్ధమును నమ్మి శోధనలో పడెను. తరువాత ఆదాము దేవునిని ఘనపరచుటకు బదులు తన భార్యను కాపాడుటకు దేవునికి అవిధేయుడై ఆ నిషేదింపబడిన ఫలమును అతడునూ తినెను. వారి అవిధేయతకు ఫలమే ఈ లోకములోనికి పాపమును ప్రవేశించినది.

పాపమువలన వచ్చిన పరియవస్థానములను ఆయన సృష్టి అనుభవించవెలెనని దేవుడు నిర్ధేశించలేదు. కాని మానవుడు తన సొంత తీర్మాణమునుల తీసుకొను సామర్థ్యము కలవాడై స్వచిత్తము కలిగియుండవలెనని దేవుని ఉద్దేశ్యమైయున్నది.

ఆదాము హవ్వలను దేవుడు తోలు బొమ్మలుగా చేయలేదు. వారికి తీగలను కట్టి ఇదిగో ఇప్పడు ఆరాధన సమయము వచ్చినదని చెప్పి తీగనులాగి చెప్పవిధానములో మనిషి దేవునిని ఆరాధించుట గాని, లేక ఆయనకు విధేయునిగా ఉండుటగాని దేవునికి ఇష్టముకాదు. వారు ఇష్టపూర్వకముగా ఎన్నుకొని ఆరాధించుటకు ఆయన ఇష్టపడును.

ఆదాము హవ్వలు వారి స్వేచ్ఛా చిత్తమును ఉపయోగించి దేవునికి అవిధేయులగుట వలన లోకములోనికి పాపము ప్రవేశించెను.

అలాగునగా వ్యాధి, దు:ఖము, కీడు మరియు మరణము కూడా ప్రవేశించెను. ఈ లోకములోనికి శారీరక మరణము మాత్రమేకాక అతిప్రాముఖ్యముగా ఆత్మీయ మరణము మరియు దేవుని యొద్ద నుండి నిత్యఎడబాటు కలుగుచున్నది. ఇది క్రీస్తును రక్షకునిగా, ప్రభువుగా స్వీకరించని వారందరికీ కలుగును.

## రక్తము చిందించుట

ఆదాము అవ్వలు వారి పాపమును బట్టి ఇక దేవుని సన్నిధిలో ఉండలేక పోయిరి, దానిబట్టి తోట నుండి వెలుపలకు పంపివేయ బడిరి. సమయము గడిచెను, తరములు గతించుచుండినను దేవుడు మాత్రము ఒక సంకల్పము కలిగియున్నాడు!

దేవుని సంకల్పములో నిర్ణీత సమయమందు తన సంపూర్ణ కుమారుని ఈ లోకమును పంపి, తనరక్తము చిందించి మరణించుట ద్వారా, దేవుడు మన పాపములు క్షమించగలడను సంకల్పము కలదు. మన పాపములు క్షమించుటకు ఎందుకు రక్తమును చిందించు పద్ధతి స్థిరపరచెనో నాకు తెలియదుకాని, ఆయన చేసెను.

హెబ్రీ 9:22 ఈ విధముగా చెప్పుచున్నది. "*ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తముచేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపబడ కుండా పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును*". సులభముగా చెప్పవలెనన్నా పాపము మరణము తెచ్చెను, అయితే రక్తములో జీవమున్నది. కావున రక్తబలియాగము ద్వారా ఆత్మీయ జీవము సమకూర్చబడును. యేసు విషయములో, ఈ బలియాగము ద్వారా మన రక్షణ సమకూర్చబడెను అదియు

నమ్ము ప్రతీ ఒక్కరి కొరకు ఒకేసారి సమకూర్చబడినది.

మనము దేవునితో సమాధాన పరచబడు ఒకే మార్గము మనము చేసిన పాపములను బట్టి ఆయన రక్త బలియాగము ద్వారా ప్రాయశ్చిత్తము పొందుటయే. "ప్రాయశ్చిత్తము" అనగా "కప్పబడుట" లేక "కడుగబడుట" మనము పాపము చేసినప్పుడు "అయ్యే నన్నుక్షమించు" అనిన సరిపోదుగాని మన పాపము కప్పబడుటకు, కడుగబడుటకు దేవుని న్యాయతీర్పును ఇవ్వబడవలెను.

## రక్త బలియాగములు అర్పించుట

పాతనిబంధనలోని మొదటి పుస్తకములనుండే, పాపప్రాయ శ్చిత్తముకు మానవులు ఏ విధముగా దేవునికి జంతువులను బలిగా అర్పించవలెనో స్పష్టమైన సూచనలు ఇవ్వబడెను. పాప ప్రాయశ్చితము నకు జంతువుల రక్తము అర్పించుట అను పరిశుద్ధమైన, మార్చలేని వాగ్ధానమును నిబంధన దేవుడు స్థిరపరచెను. వారి బలి నిజమైన ఒక బలిగా ఉండవలెను.

పలు ఉద్దేశముల కొరకు పలువిధములైన బలులు దేవునికి అర్పించుట కలదు. కొన్ని వారి పాపములు కడగబడుటకు, మిగిలిన దహన బలులు దేవునికి వారు ప్రతిష్ఠించు కొను వాటికొరకు మరికొన్ని బలులు వారు ఐక్యపరచబటకైన బలులు.

ఈ నవీన సమాజము జంతు బలులు అను తలంపునే వింతగా చూచును. అయినను ఇది దేవుడు స్థాపించిన కార్యము కాని ఏ బలియాగము మన పాపమునకు పూర్తి ప్రత్యాన్మయముగానో, పూర్తి క్రయమును గానో చెల్లించలేదు.

దేవునికి అనుదిన బలులు అర్పించుట కొన్ని వందల

సంవత్సరములు కొనసాగెను కాని. పాప ప్రాయశ్చిత్తమునకైన నిబంధన అసంపూర్ణమని పలుకుచున్నది. మొదటి నిబంధన లోపములేనిదైతే రెండవదానికి అవకాశముండనేరదు. అయితే ఆయన ఆక్షేపించి వారితో ఆలాగు చెప్పుచున్నాడు. ప్రభువు ఇట్లనెను "*ఇదిగో యొక కాలము వచ్చుచున్నది. అప్పటిలో ఇశ్రాయేలు ఇంటి వారితోను యూదా ఇంటివారితోను నేను క్రొత్తనిబంధన చేయుదును.*" హెబ్రీ 8:7-8.

## ఒక నూతన ఒడంబడిక

ఆయన యొక్క గొప్ప ప్రేమ, కనికరమునుబట్టి దేవుడు నూతన ఒడంబడికను స్థాపించుటకు ఇష్టపడెను. ఈ నిబంధనలో ఆయనే అంతిమ బలియాగముగాను సంపూర్ణ క్రయమును చెల్లించుటకు సిద్ధపడెను. ఆయన తన ఒకే ఒక్క కుమారుడైన యేసును ఈ లోకమునకు పంపెదననుకొనెను. దాని ద్వారా యేసు సర్వలోకము యొక్క పాపమును తీసివేయుటకై వచ్చెను. ఆయన తన పరిపూర్ణ మైన ప్రశస్తమైన రక్తమును కలువరి సిలువలో చిందించి మన స్థానములో ఆయన మరణించి మన అప్పునంతటిని ఆయన తీర్చెను.

యేసు దేవుని అంతిమ బలి ఆయెను. ఆయనకు అప్పగింప బడిన పని సులభమైనది కాదు. ఆయన తన పరలోక గృహమును విడచి, భూమిపై వచ్చి, మాంసరక్తములతో మానవ స్వరూపిగా వచ్చెను. తరువాత అతి భయంకరమైన, ఊహకందని, చిత్రహింసలితో కూడిన మరణమును అనుభవించవలసి వచ్చెను. సైనికులు యేసును సిలువ వేయుటకు ముందే వేరే ఏదైనా మార్గము కలదా అని ఒక క్షణము తలంచెను.

తన భౌతిక వేదనకు అతీతమైన జ్ఞానమేదనగా సర్వలోకము యొక్క పాపము ఆయన మీద మోపబడుననునదియే, మనలను పాపము దేవుని యొద్ద నుండి దూరపరచుచున్నదనియు తద్వారా సిలువపై ఉండు ఆ సమయములో ఆయనను పరలోకపు తండ్రి నుండి దూరపరచునను తలంపే ఎంతగానో భరింపలేనిదై యుండెను. కావున ఈ శ్రమలు సిలువ వేధన తప్పింపబడుటకు వేరే ఏదైన మార్గము కలదా అని తన తండ్రిని అడిగినను ఆయన తన ప్రార్థనను ఈ విధముగా ముగించెను *"అయినను నా చిత్తము కాదు నీ చిత్తమే నెరవేర్చుము"* అని పలికెను (మార్కు 14 : 35-36).

యేసు దేవుని చిత్తమునకు లోబడుటను బట్టి నేనెంతగానో కృతజ్ఞుడను. ఆయన లోబడక పోయినచో ఇంకనూ మనము పాపబానిసత్వములో ఉండి నిరీక్షణ లేని వారమై యుందుము. అపోస్తలుడైన పౌలు ఈ విధముగా వ్రాయుచున్నాడు. *"నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు, మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను."* రోమా 5 : 7-8.

యేసు సిలువలో వ్రేలాడినపుడు యేసు అక్షరాలా లోకపాప మును తీసుకొనినప్పడు (జరిమానా మరియు అవమానము) భూమి కటిక చీకటితో నిండెను. దేవుడు పాపమును చూడలేడు గనుక తన తండ్రి సన్నిధి తనను విడచిపెట్టుట యేసు అనుభవించెను. యేసు తన తండ్రి విడిపోయిన ఆ క్షణములలో యేసు ఈ విధముగా కేకలు వేసెను. *" నా దేవా నా దేవా నన్నెందుకు చేయివిడచితివి?"* (మత్తయి 27: 46-54).

అప్పడు అది సమాప్తమైయెను. ఆ ఘోరసిలువలో యేసు మరణించినప్పడు మనకొరకైన క్రయమును తన స్వంత రక్తము ద్వారా చెల్లించెను. మన పాపముల కొరకు ఎంత గొప్ప క్రయమును చెల్లించెనో చూడుడి. మనము నిత్యము దేవునితో పరలోకములో గడుపుటకై దేవుడు మనలను అంతగా ప్రేమించెను గనుక తన స్వంత ప్రియకుమారుని మన కొరకు బలిగా అర్పించుటకై సిద్ధపడెను.

యేసుక్రీస్తు యొక్క యాజకత్వము, మరియు రక్తము చిందించుట ద్వారా ఆయన మనతో ఏర్పరచుకొనిన నిబంధనను అధికముగా గ్రహించుటకు హెబ్రీ పత్రికలోని 8,9 అధ్యాయములను చదువమని ప్రోత్సహించుచున్నాను.

## చిరిగిన తెర

యేసు దినములలో యూదులు దేవునిని ఆరాధించుటకు యెరూషలేము దేవాలయము లోపలి వెలుపటి ప్రాంగణము, పరిశుద్ధ స్థలము, మహాపరిశుద్ధ స్థలము నుండి వేరు పరచుటకు ఒక గొప్ప తెర కలదు.

ప్రధాన యాజకుడు తన పక్షముగాను, మరియు ప్రజల పక్షముగాను వారి పాపముల ప్రాయశ్చిత్తము నిమిత్తమై మహాపరిశుద్ధ స్థలములో గల దేవుని బలిపీఠము మీద జంతువుల రక్తమును ప్రోక్షించును. ఆ స్థలములోనికి ఎవరును ప్రవేశించరాదు ఎందుకనగా అక్కడ దేవుని సన్నిధి వశించును. ఆ మహాపరిశుద్ధ స్థలము లోనికి ప్రధాన యాజకుడు మాత్రమే ప్రవేశించుటకు, అదియునూ సంవత్సరమునకు ఒక్కమారు అనగా ప్రాయశ్చిత్త దినమున మాత్రమే ప్రవేశించుటకు దేవుడు అనుమతించెను.

యూదుల సాహిత్య గ్రంతమైన తాల్ ముడ్ TALMUD అను గ్రంథములో ప్రధాన యాజకుని గూర్చి ఈ విధముగా వర్ణింపబడెను. దేవునికి బలి అర్పించుటకై ప్రధాన యాజకుడు మహా పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించినపుడు అతడు అంచులకు గంటలు తొడగ బడిన అంగీని ధరించి అతని కాలునకు ఒక త్రాడు కట్టబడి యుండును. ఇది వినుటకు వినోదముగా ఉన్నాను ఈ విధమైన వస్త్రధారణకు ఒక కారణము కలదు. దీనిలో హాస్యాస్పదము ఏమియు లేదు.

వెలుపట ఉన్న ప్రజలకొరకే ఆయన వస్త్రపు చెంగునున్న గంటల శబ్ధము యొక్క ఉద్దేశ్యము. ఆ గంటల శబ్ధము వినపడుచున్నంత సమయము యాజకుడు బ్రతికేయున్నాడని అర్థము. దానికంటే అధికముగా ఈ మ్రోగెడి గంటల శబ్ధము దేవుడు వారి బలిని, అర్పణను అంగీకరించుచున్నాడనుటకు సూచన. వారికి ఎట్లు తెలియును! సర్వశక్తిమంతుడైన దేవుని సన్నిధిలో ఆ యాజకుడు అక్షరాలా తన భౌతిక శరీరములో దేవుని సన్నిధిని బట్టి కదల్చబడును. ఈ విధముగా కదల్చబడుట వలన అతని వస్త్రపు చెంగునున్న గంటలు మ్రోగు శబ్ధము వినబడును. ఆ మ్రోగు శబ్ధమే బలి అర్పించుటకు వచ్చిన వాని అర్పణ దేవుడు అంగీకరించెనని అతనికి తెలియును.

ఆ బలి అర్పణ అంగీకరించబడనిచో దేవుని సన్నిధి యాజకుని మీదకు దిగదు గనుక అతని అంగీకిగల గంటలు మ్రోగవు.

లేదా, ఆ యాజకుడు తన హృదయములో అపవిత్రునిగానో, దేవుని ఎదుట యధార్థముగానో లేని ఎడల అర్పింపబడిన బలి అంగీకరింపబడదు మరియు యాజకుడు అచ్చటనే పడి మరణిం చును. బయట నున్న ప్రజలు మహాపరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించిన వారునూ మరణింతురు గనుక ఆ స్థలములో నుండీ

యాజకుని శరీరము బయటకు లాగుటకు తన కాలునకు కట్టబడిన త్రాడు ఉపయోగపడును.

దేవుడు తన ప్రజలపై ఒక సంకల్పము కలిగియున్నాడు దానిని తన కుమారుడైన యేసు ద్వారా మనకెంతో సన్నిహిత సంకల్పముగా మనకు సాధ్యపరచియున్నాడు.

యేసు మన కొరకు తన ప్రాణమును అప్పగించినప్పడు సంపూర్ణమైన, నింధారహితమైన అంతిమ బలియాగముగా ఆయెను. ఆయన రక్తము లోకపాపములన్నిటిని కప్పెను. ఆయన మరణించి నప్పడు దేవాలయములోని తెరపై నుండి క్రిందకు రెండుగా చినిగెను.

ఒక మానవుని "చేతి వెడల్పు" యంత మందము కలిగిన తెరగా వర్ణింపబడెను గనుక ఒక మనిషి దానిని చింపుట అసాధ్యము. నాలుగు నుండి ఆరు అంగులముల మందము గల ఉన్ని నారతో చేయబడినది. పరలోకము నుండి దిగివచ్చిన దేవుని హస్తము మాత్రమే. ఆ తెరను రెండుగా చీల్చగలదు. దీనికి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొనినది. ఎందుకనగా ఆ తెర ఆవలె ప్రక్క మునుపటి కాలములలో ఈ భూమిపై వశించిన దేవుని సన్నిధి కలదు. యేసు మరణము మన పాపములకు క్రయమును చెల్లించి పాపక్షమాపణ మరియు పరలోకములో నిత్యజీవమును తీసుకొని వచ్చుట మాత్రమే కాక ఈ సిలువ దేవుని యొద్దకు మనము నేరుగా ప్రవేశించునట్లుగా అనగా క్రీస్తును అనుసరించు ప్రతి వానిలోను అక్షరాలా దేవుని సన్నిధి నివశించుటకైన మార్గము ఏర్పరచినది.

ఇప్పడు మనకు యేసే ప్రధాన యాజకుడు గనుక వేరొక ప్రధానయాజకుని ద్వారా వెళ్లవలసిన అవసరము లేదు. మనము దేవునిని వెదకుటకు వేరొకరిపైన ఆధారపడవలసిన అవసరము లేదు.

మనకు ఇంకనూ శ్రేష్టమైన మార్గము దేవుడు ఏర్పరచియున్నాడు. దేవుడు తన బిడ్డలు, ఒక్కొక్కరితో ఒక వ్యక్తిగత సహవాసమును కలిగియుండుటకు ఇష్టపడుచున్నాడు. ఆయన తోటలో ఆదాము హవ్వలతో ఏ విధముగా చేసెనో అదేవిధముగా మనతో ఆయన మాట్లాడుటకు, నడచుటకు ఇష్టపడుచున్నాడు.

క్రీస్తు సిలువ మరణబలియాగము మరియు ఆయన రక్తము చిందించెను గనుక ఆయనను మన స్వంత రక్షకునిగా ప్రభువుగా చేసుకొనినచో ఇట్టి ఆధిక్యతను పొందగలుగుదుము. సర్వోన్నతుడైన దేవుని సన్నిధిలోనికి ప్రేశించుట మనకివ్వబడిన ఒక గొప్ప ఆధిక్యతయేకదా!

మన స్తుతి ఆరాధన ఆయనకు అర్పించినప్పడు మన వస్త్రములకు ఏ విదమైన గంటలుగాని, లేక కాలునకు త్రాడుగాని ధరించకయే మాహాపరిశుద్ధ స్థలములోనికి నేరుగా ప్రవేశించెదము మనము ఆయన ఎదుటకు వచ్చి ఆయన పరలోక సింహాసనము ఎదుట ప్రార్థించగలుగుదుము. ధైర్యముతో ఆయన కృపాసింహాసన మును ఎదుర్కొనుటకు మార్గము ఏర్పరచిన మన గొప్ప ప్రదాన యాజకుడును మరియు రక్షకుడైన ఆయనతో నడువగలము మాట్లాడగలము (హెబ్రీ 4 :16) ఇప్పడు ఎన్నడూ ఆయనతో స్నేహితునివలె సహవాసము కలిగియుందుము. “ప్రాయశ్చిత్తము”నకు ఎడ్లను, గొర్రెలను అర్పించుటకు బదులు (హెబ్రీ 13 :15) మనము క్రీస్తు యొద్దకు మన *“స్తుతి యాగమును”* తీసుకొని రాగలము (హెబ్రీ 13 :15), నూతన నిబంధనను బట్టి దేవునికి వందనములు.

# అధ్యాయము 4

## ఆశ్చర్యమైన కృప

అపరాధ భావము మరియు
విక్షావిధి కలిగించి అతి
సహజమైన అబద్ధము ద్వారా
సాతానుడు ఒక నూతన
విశ్వాసిని తాకును. అయితే
మీ కొకటి జ్ఞాపకము
చేయుచున్నాను.
యేసు సిలువలో నీ కొరకు
మరణించినప్పడు,
ఆయన మన పాపములలో
సగము లేక
లోక పాపములలో
సగము నుండి మాత్రమే
విమోచించుటకు క్రయము
చెల్లించలేదు.

పాక్షికముగా స్వాతంత్రులను చేయుటకు దేవుడు తన కుమారుని ఒక మానవ రూపములో వచ్చి సిలువ శ్రమలు వేదనను సహించి, పరలోకపు తండ్రి నుండి వేరుపరచ బడుటకు ఆయన నిశ్చయముగా అనుమతించడు. మార్గమే లేదూ! యేసు రక్తము ప్రతి చిన్న, గొప్ప పాపమును కప్పను. యేసు రక్తము వాటన్నింటిని కప్పను. ఆయన సిలువ మరణము ద్వారా, యేసు లోక పాపములన్నింటికై చెల్లించెను. అనగా నీవు పదివేల జీవితకాలములలో చేయగల వాటిన్నింటికి చెల్లించెను.

కీర్తన 103 : 1-3 ఈ విధముగా చెప్పచున్నది. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమునకున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. *"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు."*

ఈ లేఖనము నీ పాపములన్నింటిని అనగా నీ అవమానము మరియు అపరాధ రుసుము పూర్తిగా చెల్లించును. 10% కాదు 50% కాదు లేక 75% కాదు గాని అంతటిని!

శిక్షావిధి లేక అభద్రతా భాపపు అపరాధ భావములు మీలోనికి అనుమతించరాదు. ఇవి మన రక్షకుని మరణము మరియు మనలోని ఆయన జీవమును హీనపరచుటకు సాతాను చేయు అల్ప ప్రయత్నములు మాత్రమే.

నీ లోని ఒక పాపమును గూర్చి దేవుని ఒప్పదల భావము కలిగినప్పడు, దానిని ఒప్పకొనము. మరియు దాని అపరాధ రుసుము మరియు అవమానమును యేసు పూర్తిగా కడిగి వేసెనని నమ్ముము.

నీ విశ్వాసము నాశనము చేయుటకు నీ మనస్సు మీదకు విరుద్ధ తలంపులతో సాతాను దాడి చేయును. వాక్యములో స్థిరముగా నిలబడుము! (రోమా 8 : 1-3) కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమమునుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను.

శిక్షావిధి అను అపరాధ భావములో చిక్కబడుట ఎంత వెట్టితనము? ఒక విశ్వాసిగా నీవు క్రీస్తులో పూర్తిగా స్వతంత్రుడవు (యెహాను 8 : 36) నీ కొరకైన దేవుని వాగ్ధానములను పట్టుకొనుము.

## దేవుని కృప ఆశ్చర్యమైనది

గతము చూస్తూ లేక అపరాధ భావముతో కృంగి నీవు జీవించలేవు. వెనుక అద్దము నుండి చూస్తు వాహనమును ముందుకు నడుపుట ఎంతో కష్టము. అపరాధము, శిక్షావిధి నీవు బంధింపబడి, నిరుత్సాహముతో నిన్ను నీవు కట్టుకొనలేని నిస్సహాయునిగాను, దేవుని రాజ్యము కట్టుబడకుండుటకు సాతానుడు ఉపయోగించు సాధనములు.

యేసు సిలువ త్యాగము మరియు దేవుని కనికరమునకు మనమెవరము పాత్రులము కాము. దేవుని ఆశ్చర్య కృపను నమ్మి ఆయనపై అనుకొనుట నేర్చుకొనవలెను. కృప అనగా పాత్రులుకాని వారికి దేవుడు ఇచ్చు దయ మరియు ఆశీర్వాదము. ఆయన కృప ద్వారా మనము పాత్రులము కాకున్ననూ కనికరము క్షమాపణ ఇచ్చియున్నాడు. దాని కొరకు ప్రాకులాడ నవసరము లేదు. కృతజ్ఞతా

సంతోషముతో దేవుని యొద్ద నుండి పొందుకొనుట మరియు ఇది దేవుని హృదయమునకు ప్రియమైనది.

## శుభవార్త!

ఈ క్రింద వ్రాయబడిన ఐదు వాక్య భాగములు 'రోమీయుల బాట' (రోమన్స్ రోడ్) అని పిలువబడును. ఎందుకనగా అవి అన్నియు రోమా పత్రికలో ఉన్నవి. ఈ వచనములు దేవుని సువార్తను స్పష్టమైన "రహదారి పఠము" (రోడ్ మ్యాప్).

రోమా 3 : 23 " అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు."

రోమా 5:8 " దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు."

రోమా 6 : 23 " పాపమువలన వచ్చు జీతము మరణము"

రోమా 10 : 9 " యేసు ప్రభువని నీ నోటితో ఒప్పకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు."

రోమా 10 : 13 " అన్యజనులగు మీతో నేను మాటలాడుచున్నాను. నేను అన్యజనులకు అపొస్తులుడనై యున్నాను."

## పరలోకమునకు ఒక్కో ఒక్క మార్గము మాత్రమే!

మనము పాపములమైనప్పటికి, యేసు మనకొరకు మరణించుటకు అనుమతించి, నిత్యజీవమను వరమును అనుగ్రహించి,

జీవవరము ఇచ్చునంతగా ప్రేమించెను. మనము చేయవలసినదంతా మనము పాపులమని ఒప్పకొని యేసును మన ప్రభువుగా రక్షకునిగా నమ్ముటయే.

ఒక వ్యక్తి తన మంచితనము ద్వారా పరలోక రాజ్యమునకు వెళ్లలేడు. **మన రక్షణ సంపాదించు సత్‌క్రియలేదు.** ధర్మశాస్త్రములోని పది ఆజ్ఞలు అనుసరించినా కూడా పరలోకమునకు మనలను చేర్చలేదు. సంఘము లేక సండేస్కూలుకు వెళ్లుట పరలోక ప్రవేశము నకు హక్కును కలుగుచేయదు. దేవుడు ఉన్నాడు అని నమ్ముట కూడా ఈ మహిమార్థమైన పరలోక ప్రకాశము ఇవ్వదు. పరలోక మున్నదని నమ్మి అధిక శాతము ప్రజలు ఈపైన ఉదహరింపబడిన ఏదోఒక విధముగా ప్రవేశించ వచ్చునని తలంచుచున్నారు. విచారమే మనగా అది తప్ప!

పరలోకమునకు ఒకా ఒకే మార్గము కలదు. నిత్యత్వమునకు, రక్షింపబడుటకు దేవుని కృపమాత్రమే, విశ్వాసముద్వారా మాత్రమే యేసుక్రీస్తులో మాత్రమే, (అ.పో.కా.4:12) మరి ఎవనివలనను రక్షణ కలుగదు, ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

## కృప పాపమునకు ఒక అధికార అనుమతా (లైసెన్స్‌సా)?

నీవు రక్షింపబడినప్పడు, దేవుని ఆశ్చర్యమైన కృపను పొంది యున్నావు. ఆయన తన కృప అనుగ్రహించుటను బట్టి ఆయన కృపను మనము అలక్ష్యము చేయరాదు. అయితే కొందరు భక్తి హీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగ పరచుచు

యేసు క్రీస్తును విసర్జించుచున్నారు. (యూదా 1:4) దేవుడు క్షమించునని చెప్పి నిర్లక్ష్యంగా పాపము చేయకూడదు. దేవుని కృప ఏ విధము గాను అధికార పూర్వకమైన అనుమతి కాదు. "*అందుచే సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట ఆ స్వాతంత్ర్యమును యొకనికొకడు దాసులై యుండుడి. ఈ విధముగా చెప్పుచున్నది.*" (గలతి 5:13).

దేవుని ఆత్మ నీలో నివసింప వచ్చినప్పుడు నీ అంత రంగములో మార్పు ఏర్పడును. ఆ మార్పును స్పృశించకపోవచ్చు. లేక పొందక పోవచ్చునుగానీ నీ చుట్టూ ఉన్నవారు మాత్రము దానిని గుర్తింగ గలుగుదురు.

పౌలు ఈ విధముగా వ్రాయించుచున్నాడు. "*కాగా ఎవ్వడైనను క్రీస్తు నందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను.*" (2కొరింథి 5:17)

కాబట్టి ఈనామాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండ మీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధి మంతుని పోలియుండును. (మత్తయి 7:20) లో మనలను యేసు ఫలించు వృక్షములతో పోల్చెను. మనము ఏధముగా ఫలముల ద్వారా గుర్తించి ముండ్ల పొదలలోని ఫలములను తీయ ప్రయత్నించమో, అదే విధముగా మనము ఆయన పిల్లలను వారి ఫలముల ద్వారా గుర్తించ గలము. మీ క్రియలే ఇతరుల నుండి మనలను వేరుపరచునది.

దీనిని బట్టి మన క్రియల ద్వార రక్షణను సంపాందించుకొన గలమని చెప్పుటలేదని దయ యుంచి గ్రహించవలెను. జ్ఞాపకముంచు కొనుడి మీరు చేయు ఏ క్రియ రక్షణను సంపాదించలేదు. యేసుక్రీస్తు బలియాగము యొక్క రక్తము ద్వారా మాత్రమే నీరీక్షణ సంపూర్ణమై

నది. మరియు ఆయనను నీ సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా విశ్వాస సహితమైన ప్రార్థన ద్వారా స్వీకరించుటను బట్టి ముద్రింప బడినది. నీ పట్ల నీ రక్షణపట్ల దేవుడు చూపిన కనికరము వలన కలుగు కృతజ్ఞతను బట్టి మంచి కార్యములను చేయ ప్రేరేపించబడు చున్నావు. నీ "మంచి ఫలము" దేవుడు నీ జీవితములో ప్రారంభించిన "మంచి క్రియల" యొక్క బహిరంగ సూచన.

## ఆయన కృపలో నడచుట

క్రీస్తులో మన నడక దేవుని విధానములలో నడచుటకు నేర్చుకొను ఒక ప్రయాణము. *"మరియు ఆయన అందరితో ఇట్లనెను ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించు కొని, ప్రతి దినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను."* (లూకా 9:23). ఈ లోక శరీరేచ్ఛలను అనుదినము తృణీకరించుచు ఆయన కృపలో మాత్రమే నడచుట క్రీస్తును అనుదినము అనుసరించుట ద్వారా నీవు నేర్చుకొందువు.

కొన్ని పర్యాయములు ఏర్పడు విపత్తులను బట్టి నీవు దేవునిని క్షమించమని కోరి, ఆయన కృపలో నడచుటకై బలమును నూతన పరచుకొనవలెను. ఈ విధమైన పరిస్థితులలో అనగా నీ గురిని తప్పినప్పుడు అపరాధభావము మరియు శిక్షవిధి నీపై జయము పొందుటకు అనుమతించవద్దు. కొన్ని సందర్భములలో మనము పాపములో పడుదుమని దేవుడు ఎరిగి : *"మనము పాపం లేని వారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మ దగిన వాడును నీతి*

*మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి  మనలను పవిత్రులునుగా చేయును.”*
(1యోహాను :1:8-9)

మన జీవితములలో ఉన్న పాపములను పరిష్కరించు దేవుని పద్దతి:

1. మన జీవితములోని పాపమును పరిశుద్ధాత్ముడు ఒప్పింపజేయును.
2. దేవుని ఎదుట మన పాపములను మనము ఒప్పుకొందుము.
3. పాపము నుండి పశ్చాత్తాప పడుదుము లేక *“దాని నుండి వెనుదిరుగుట”.*
4. మనము మరచి పోవుదుము ఆయనయూ మరచిపోవును.

ఫిలిప్పి 3:13-14 వచనములలో పౌలు ఈ విధముగా చెప్పుచున్నాడు. *“సహోదరులారా, నేనిది వరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటిచేయుచున్నాను.; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు. క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాడు.”* (ఫిలిప్పి 3:13,14)

దేవుని ఎదుట నీ పాపములను ఒప్పుకొని క్షమాపన అడిగిన వెంటనే నీవు నూతనమైన పరిశుద్దాత్మ శక్తిలోకి ప్రవేశింపవలెను ఇది దేవుడు  మనకనుగ్రహించిన వరము. మరియు విశ్వాసి యొక్క హక్కై యున్నది. కీర్తనలు 103 :12లో “తూర్పు *నుండి పడమర ఎంత దూరమో”* అంతగా దేవుడు మన పాపములను తీసివేసెను.

నీ జీవిత ప్రయాణములో నీవు ఎచ్చట ఉన్నప్పటికి ఎల్లపుడు దీనిని జ్ఞాపక ముంచుకొనుము.

“మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు,  దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము.”

(ఎఫెసి 2:8-10).

# అధ్యాయము - 5

## ఆత్మీయ వృద్ధి
## నీతి బాప్తీస్మము

*నీవు యేసును
అనుసరించుటకు
తీర్మానించుకొనిన వెంటనే
ఇతరులకు ఈ నూతన
విశ్వాసమును గూర్చి
తెలియజేయుటకు ఒక
పరవశమైన అవకాశము
ఏర్పడినది. యేసుతో నీ
సహవాసమును
బహిరంగ ప్రకటన
చేయుటకు నీటి బాప్తిస్మము
దేవుడు మనకిచ్చిన లేఖన
పరమైన మాదిరి.*

ఎందుకు విశ్వాసులు నీటి బాప్తీస్మము పొందుచున్నారు. యేసు తన బహిరంగ పరిచర్యను ప్రారంభించుటకు ముందు బాప్తిస్మమిచ్చుటకు నిరాకరించిన బాప్తిస్మమిచ్చు యోహాను చేతుల మీదుగా బాప్తిస్మము తీసుకొనుట ద్వారా దేవునికి లోబడి తన్నుతాను పూర్తి విధేయునిగా ప్రకటించుకొనెను. యోహాను దేవుని కుమారునికి బాప్తిస్మమిచ్చుటకు తడబడుచున్నపుడు *"నీతి యావత్తు నెరవేర్చబడుటకై"* ఈ బాప్తిస్మము అని యేసు ప్రత్యుత్తర మిచ్చెను. (మత్తయి 3:15). యోర్దాను నదిలో యేసు మునిగినపుడు దేవుడు వినబడదు స్వరముతో *"ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను."* అని ప్రత్యుత్తర మిచ్చెను. (మత్తయి : 3:17). మనము క్రీస్తును పోలినడుచుకొన వలెనని పౌలు బ్రతిమాలుచున్నాడు (1కొరంథి : 11:1) క్రీస్తును పోలి నడచుకొనుటకు గల అనేక విశేషమైన విధానములలో బాప్తీస్మము ఒకటి.

యేసు తన శిష్యులతో ఈ విధంగా చెప్పెను. *"అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోక మందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి* బాప్తీస్మమిచ్చుచు. *నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను."* (మత్తయి 28: 18-20).

యేసు తన శిష్యులకు మీరు నేను బోధించిన సంగతులను లోకమునకు బోధించి మరి విశేషముగా నమ్మిన వారికి బాప్తీస్మ

మియ్యెడ ఆజ్ఞాపించెను. కావున బాప్తిస్మము దేవునికి విధేయతను చూపించు ఒక చర్యగా నున్నది.

## నీటి బాప్తీస్మము యొక్క చిహ్నము లేక ప్రతీక

బాప్తిస్మమనగా అంతరంగములో కలిగిన మార్పుకు బహిరంగ ప్రకటన నీటితో నీవు బాప్తిస్మము పొందిన వెంటనే నీవు క్రీస్తుతో నూతన సృష్టి అనియు, నీవు ప్రభువుని ప్రేమించుచున్నావనియు, ఆయనే నీ జీవితమునకు ప్రభువనియు, నీ చుట్టునున్న ప్రజలకు ప్రకటించుచున్నావు.

*"నీవు నీటి బాప్తిస్మము ద్వారా నిత్య జీవమును స్వతంత్రించుకొందువా"?* అని కొందరు అడుగుదురు. దానికి జవాబు లేదు. లేక కాదు. నీటి బాప్తిస్మము అంతరంగములో జరిగిన మార్పునకు సూచన, ఒక గుర్తు మరియు బహిరంగ ప్రకటన. అది మాత్రమే కాక ఈ విధముగా చేయవలెనని లేఖనము బోధించుచున్నవి.

ఈ విధముగా ఆలోచించెదము మనుష్యులు వివాహసమయములో ఉంగరములను మార్చుకొందురు. ఈ వివాహఉంగరము ఆ వ్యక్తి వివాహము చేసుకొనెను అనుటకు ఒక బహిరంగ సూచన లేక గుర్తు.

వివాహ ఉంగరము ధరించుకొనుట ద్వారా అది వివాహమగునా? లేదు. మరొక ప్రక్క ఒకవేళ ఆ వివాహ ఉంగరము ధరించుకొనుట మరచిపోయినా నీకు వివాహము కాలేదు. అని అర్థమా? కచ్చితముగా కాదు. కావున వివాహ ఉంగరము అనునది నీ జీవితములో జరిగిన ఏదో ఒక దానికి ఒక గురుతు మాత్రమే.

నీటి బాప్తిస్మము కూడా ఈ విదమైనదే. నీవు నీటిలో మునుగుట ద్వారా నీ సొంత జీవితమును పాతి పెట్టినట్లుగా అనగా మరొక అర్ధములో నీ పాపముల నిమిత్తమై సిలువలో క్రీస్తు మరణించి నట్లుగా నీవు మరణించినట్లు ఉండును. తరువాత నీవు నీటినుండి పైకి లేచినప్పుడు నీవుకడుగబడి, శుద్ధీకరింపబడి యేసు వలె నూతన జీవము పొందునట్లుగా పునరుత్థానుడగుటకు సూచన. దేవునిలో నీకు గల విశ్వాసము ద్వారా నూతన వ్యక్తి అగుచున్నావు. ***"మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడపాతిపెట్టబడినవారై*** *ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి."* (కొలస్సి : 2:120) లో ఈ విధముగా చెప్పబడినది. నీటి బాప్తిస్మమను ఈ చర్య నీ పశ్చాత్తాప హృదయము నకు మరియు క్రైస్తవునిగా అగుటకు ఒక గుర్తు.

అపోస్తలుల కార్యములలో అపోస్తలుడైన పేతురు గొప్పజన సమూహమునకు ప్రసంగించుచున్నాడు. వినిన ప్రజలు ఆయన మాటలకు ఎంతగానో కదల్చబడి మేము ఏవిదముగా స్పందించవ లెనని అడిగినప్పుడు, పేతురు దానికి ప్రత్యుత్తరముగా "పేతురు మీరు *మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణపొందుడని వారిని హెచ్చరించెను."* (అపొ 2: 38-40). 41వ వచనములో రక్షణ సందేశమును అంగీకరించిన ప్రతి ఒక్కరు బాప్తిస్మము పొంది ఆదినమున ఆది సంఘములో 3000

మంది చేర్చబడినట్లుగా చదువుము. (అపో : 2: 38-41)

అపోస్తల కార్యములంతటినీ చదివినా, యేసుక్రీస్తు యొక్క సందేశమును ప్రజలు అంగీకరించి వారి నూతన విశ్వాసమునకు బహిరంగ ప్రదర్శనగా నీటి బాప్తిస్మము పొందినట్లుగా చూడ గలము.

కావున యేసుపట్ల మన ప్రేమను బహిరంగముగా ప్రకటించుటకు నీటి బాప్తిస్మము ఒక ప్రాముఖ్యమైన అంశము. నీటి బాప్తిస్మము పశ్చాత్తాప హృదయమునకు మరియు క్రైస్తవ విశ్వాసములోనికి నీవు మార్చబడిన దాని బహిరంగ ప్రదర్శన.

## త్రిత్వము

ఇచ్చట త్రిత్వమును గూర్చి క్లుప్తముగా వివరించుచున్నాను. ఎందుకనగా పరిశుద్ధాత్మతో నింపబడుటను గూర్చి మాట్లాడినపుడు ఇది సహాయపడునని, నమ్ముచున్నాను. మరియు నీవు విశ్వాసములో అధికముగా సత్యములను నీవు గ్రహించుట ఎంతో అవశ్యము. త్రిత్వము అనగా తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్ముడైన దేవుడు.

త్రిత్వమను అంశమే ఒక మర్మము. అవును ఎందుకనగా ఒకే దేవునిలో మూడు వ్యక్తిత్వములు ఐక్యమైయుండుటను గూర్చి గ్రహించుట గాని లేక వివరించుట గాని ఎంతో కష్టము. త్రిత్వములో ఆకాశమహాకాశములలో హెచ్చరింపబడిన తండ్రియైన దేవుడును, మనలను రక్షించు కుమారుడైన యేసుక్రీస్తు, మనయొద్దకు వచ్చి మనలో నివసించు పరిశుద్ధాత్ముడు ఉన్నారు.

# పరిశుద్ధాత్ముడు

త్రిత్వమును గూర్చి మనుష్యులు మాట్లాడినపుడు తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన దేవుని గూర్చియే అధికముగా దృష్టించుట కనబడును. ఐతే త్రిత్వములో మనము నిర్లక్ష్యము చేయకూడని ప్రాముఖ్యమైన భాగము పరిశుద్ధాత్ముడే యోహాను 16:13లో పరిశుద్ధాత్ముడు మనకు బోధకునిగా మనలను *"సర్వసత్యములోనికి నడిపించును"* అని దైవగ్రంథము చెప్పుచున్నది. ఆయన మన ఆధరణ కర్త మన బోధకుడు (యోహాను : 14:26) దేవుని ఆత్మమన జీవితమునకు సంచకరువుగా వర్ణించబడినది. 2కోరింథి :5:5 ఈ విధముగా చెప్పుచున్నది. *"దీని నిమిత్తము మనలను సిద్దపరచినవాడు దేవుడే; మరియు ఆయన తన ఆత్మ అను సంచకరువును మన కనుగ్రహించియున్నాడు."*

పరిశుద్ధాత్మను గూర్చిన గ్రహింపునకు అపోస్తలుల కార్యముల గ్రంథమును చదువుటయే శ్రేష్టమైనది. విశ్వాసుల జీవితములలో ఆయన పాత్రను గూర్చి ఈ గ్రంథము వర్ణించుచున్నది. పరిశుద్ధాత్మను గూర్చి ఉచ్చరింపబడినప్పుడెల్లా అది శిష్యులకు ఒక బోధగాను, మార్గదర్శిగాను, చూపబడెను. అపో 1:2, మరియు 10:9-22 లో కొన్ని ఉదాహరణలను చూడగలము.

పరిశుద్ధాత్ముడు సంఘమును బలపరచి ప్రోత్సహించెను. ఉదాహరణకు అపో 9:31ఈ విధముగా చెప్పుచున్నది *"యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధి నందుచు సమాధానము కలిగియుండెను."* ఇది ఎంతో ప్రాముఖ్య మైన వచనము. ఎందుకనగా అపో 2వ అధ్యాయములో పరిశుద్ధాత్మ

నింపుదల తరువాత పరిశుద్ధాత్ముడు ఏవిధముగా ప్రజలకు సహాయ పడెనో చూపబడెను.

వాస్తవమునకు యేసు ప్రభువు తిరిగి పరలోకములో తన తండ్రియొద్దకు తిరిగి వచ్చినంతవరకు పరిశుద్ధాత్ముడు ఏ మనిషిలోనూ నిశసించలేదు. (అపో :1 అధ్యాయం) పాత నిబంధనలో ఒక ప్రత్యేకమైన కాలమునకు ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యమునకు మాత్రమే మనుష్యుని మీదకు పరిశుద్ధాత్ముడు వచ్చినట్లుగా చూడగలము. ఉదాహరణకు న్యాయాధిపతులు గ్రంథములో నాలుగు ప్రత్యేక సందర్భములలో అతని పై (సంసోన్) *“ దేవుని ఆత్మబలముగా వచ్చెను.”* అని లేఖనములు చేప్పుచున్నవి. ఇది ఒక ప్రత్యేక బలముతోను శక్తితోను. పనిచేసెను.

ఈ విధానము పాతనిబంధన అంతటనూ కొనసాగినది.

## పరిశుద్ధాత్మ వరములు

యేసు భూమిని విడచి పరలోకమునకు వెళ్లినపుడు ఇదంతయూ మారిపోయెను. తండ్రి వాగ్ధానము చేసిన దానిని పొందుకొనుటకు వేచియుండుడని యేసు తన శిష్యులకు చెప్పెను. అపో : 1:4 *“ ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను మీరు యెరూషలేము నుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్ధానముకొరకు కనిపెట్టుడి.”* ఏ వాగ్ధానమును గూర్చి యేసు మట్లాడెను? దాని జవాబు 5వ వచనములో కనబడును. అపో : 1:5 *“యోహాను నీళ్లతో బాప్తీసమ్మము ఇచ్చెను గాని కొద్ది దినము లోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తీస్మము పొందెదరనెను.”* తండ్రి యొక్క బహుమానము ఆశీర్వాదకరమైన పరిశుద్ధాత్ముడే. ఇప్పుడు సాటి లేని

వార్త ఏదనగా పరిశుద్ధాత్ముడు ఏదో ఒక గడియకో, ఉద్ధేశ్యమునకో మాత్రమే వచ్చుటలేదు. ఆయన విశ్వాసులందరిని, అన్నిచోట్లా, అన్ని సమయములా నింపుటకు వచ్చుచున్నాడు.

అపో 1:8లో పరిశుద్ధాత్మని పొందినపుడు రెండు కార్యములు జరుగునని యేసు చెప్పెను:

1. ఆయన శక్తిని ఇచ్చును.
2. మీరు నాకు సాక్షులైయుందురు.

సాక్షులు అను ఈపదమునకు రుజువునిచ్చుట, లేక సాక్ష్య మిచ్చుట అని అర్థము. యేసు తాను ఎవరినని తనను గూర్చి తాను చెప్పెనో దానిని గూర్చి రుజువును చూపు శక్తిని పరిశుద్ధాత్ముడు అనుగ్రహించును.

## అధికారమిచ్చుట!

శిష్యులు యేసు చెప్పినది చెప్పినట్లుగా చేసిరి వారు యెరూష లేములోని మేడగదిలోనికి వెళ్ళి వేచియుండిరి. వారు వేచియుండి దేవునిని స్తుతించినపుడు ఆ వాగ్ధానము వారికి అనుగ్రహించ బడియుండెను. శిష్యులు పరిశుద్ధాత్మతో నింపబడిరి. పరిశుద్ధాత్ముడు వారు ప్రసంగించుటకు మరియు దేవుని గొప్పతనమును సాక్ష్యమిచు టకైన ధైర్యమునిచ్చెను. వారు దానిని చేసినప్పుడు అద్భుతములు వాటిని అనుసరించెను.

పౌలు తన ప్రజలతో ఉపన్యాసములు గాని జ్ఞానయుక్తమైన తీయని మాటలను వినియోగింపక "పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు" కనపరచు దృష్టాంతములనే వినియోగించుచున్నానని చెప్పెను. అదే విధముగా మనుష్యుల విశ్వాసము మానవుని జ్ఞానము

మీద కాక దేవుని శక్తి మీదనే అనుకొనును. (1కొరింథి 2:4-5).

పరిశుద్ధాత్ముడు ప్రపంచ మంతటికి దైవగ్రంథముకాని. ఏనవీన విజ్ఞానము అనగా ఈ నాటి ముద్రణ విధానములు, రేడియో టెలివిజన్‌లు, లేక ఇంటర్‌నెట్ లేకుండనే, అనుచరనాత్మకముగా అది సంఘము సువార్తీకరణ చేయుటకైన అధికారమును శక్తిని అనుగ్రహించెను. చరిత్ర ప్రకారము క్రీస్తు మరణ పునరుత్థానముల పిదప మొదటి 200 సం॥ల లోపే ప్రపంచ మంతటికి సువార్త వ్యాపించినది.

ఆదిక్రైస్తవులు ఎచ్చటికి వెళ్లినను వారు సువార్తను పంచు కొనిరి; ఇది వారు పరిశుద్ధాత్మ ద్వారా నింపబడుట వలన వారి నుండి ప్రవహించెను.

## వాటికంటే గొప్ప కార్యములు

అపోస్తులుడైన పేతురు యొక్క నీడయే వ్యాధి గ్రస్తులకు స్వస్థతను కలుగజేసెను. (అపో : 5:15) ఇది పేతురును బట్టి కలిగినది కాదుగాని పరిశుద్ధాత్మ ద్వారా పేతురు నింపబడెను గనుక అది జరిగినది. యేసు తన యొక్క శిష్యులకు తాను ఈ లోకములో నడచినప్పుడు చేసిన దానికంటే "గొప్ప కార్యములను" చేతురని చెప్పెను (యోహాను 14:12) ఆయన పరలోకములోని తన తండ్రియొద్దకు వెళ్ళి "ఆధరణ కర్త" యగు పరిశుద్ధాత్ముని పంపుట ద్వారా.

యొర్దాను నదిలో యేసు బాప్తిస్మము తీసుకొనినపుడు అధికారమిచ్చి, సిద్ధపరచి, నింపబడిన అదే పరిశుద్ధాత్ముడు ఇప్పుడు **మన**లను నింపి పరిచర్య ధర్మమును నిర్వహించుటకు మనలను సిద్దపరచి అధికారమిచ్చును. (అపో : 1:4-5,8; యోహాను 14 :12).

యేసు వ్యాధి గ్రస్తులను స్వస్థపరచెను. గ్రుడ్డివారి నేత్రములను తెరచెను. కుంటివారిని నడువచేసెను. జీవితములను సమకూర్చెను. మరియు అదిమాత్రమే కాక మృతులు తిరిగి లేచిరి. ఈ అద్భుతము లన్నిటిని ఆయన చేసి వీటికంటే మరి గొప్ప కార్యములను చేతురని చెప్పెను. ఇవన్నియు పరిశుద్ధాత్మ నింపుదల ద్వారా మాత్రమే సాధ్యము. ఆయన శక్తిని పొందవలెనని ఆయన అధికారమును శక్తిని **మనకు** అనుగ్రహించెను.

అపో 3లో పేతురు ఆ కుంటివాడితో "నా యొద్ద వెండి బంగారములు లేవుగాని నాకు కలిగినదే ఇచ్చెదను: నజరేయుడైన యేసు పేతురుకు కలిగినది ఏమి? శక్తి! ఎచ్చట నుండి వచ్చినది? అది పరిశుద్ధాత్మయే.

"*తండ్రి నన్ను పంపినట్లుగా నేనును మిమ్ములను పంపుచున్నాను.*" (యోహాను : 17:18, 20:21)లో కనీసము 2సార్లు యేసు ఉచ్చరించెను. ఏ విధముగా తండ్రి యేసును పంపెను? సర్వశక్తి మరియు సర్వ అధికారమంతా మత్తయి 28 :18లో "*పరలోక మందును భూమియందును సర్వాధికారము నాకు అనుగ్రహించ బడియున్నది.*" అని యేసు చెప్పెను.

## సర్వాధికారము

సర్వాధికారముతో యేసును తన తండ్రి పంపెను గనుక మనలను తన తండ్రి పంపినట్లుగా పంపుచు క్రీస్తుకు అధికారము అనుగ్రహించ బడినట్లుగా మనకును అధికారము అనుగ్రహించును. 1యోహాను 4: 17లో "*ఆయన ఎట్టివాడైయున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టి వారమై యున్నాము*" అని చెప్పబడియున్నది. ఎంత ఆశ్చర్యము!

మొదటి శతాబ్ధపు సంఘము మాత్రమే ఆశక్తిలో నడచుటకు దేవుడు ఉద్దేశించి యున్నాడా? కాదు నిశ్చయముగా కాదు. శిష్యులు మరియు ఆది సంఘము అనుభవించిన ఈ వరములు అనేక సం॥ల ముందే ఈనాటి వేదాంతపండితులు విరుద్ధ బోధవలె గతించి పోలేదు. యేసు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు. (హెబ్రీ13:8) యేసు ఈ లోకములో జీవించినప్పుడు నడచిన అదేశక్తితో మనమును నడవ వలెనని దేవుని ఉద్దేశ్యము.

## పరిశుద్ధాత్మ బాప్తిస్మము

యేసు ఈ లోకములో ఉన్నపుడు చేసిన అవే అద్భుతములను విశ్వాసులును చేయుట ఏ విధముగా సాధ్యమని నీవు ఆశ్చర్యపడ వచ్చును. యేసు ఏవిధముగా ఆయన కంటే మనము గొప్ప కార్యము లను చేయగలమని చెప్పగలిగిరి దీని జవాబు పరిశుద్ధాత్మ అను వ్యక్తిత్వములో కనబడును.

నీటి బాప్తిస్మమును గూర్చి మాట్లాడితిమి. కాని రెండవ బాప్తిస్మము కూడ కలదు. దానిని గూర్చి కూడా నేను మీతో పంచు కొందును. అదియే పరిశుద్ధాత్మ బాప్తిస్మము.

అపో.కా 21: 38-39 వచనములలో అపోస్తులుడైన పేతురు ఈ విధముగా చెప్పెను. "*ఈ దినములకు మునుపు రాజద్రోహమునకు రేపి, నరహంతకులైన నాలుగు వేలమంది మనుష్యులను అరణ్యము నకు వెంటబెట్టుకొని పోయిన ఐగుప్తీయుడవు*" పేతురు ఇక్కడ మూడు విషయములను చెప్పుచున్నాడు. దానిని గమనించెదము.

1. "మారు మనసు" మారు మనసు అనగా స్వార్ధ ఇచ్ఛల నుండి మరియు నీ పాప మార్గముల నుండి **వెనుదిరిగి** దేవుని

రాజ్యము మరియు ఆయన మార్గముల వైపునకు తిరుగుట.

2. "*బాప్తిస్మము పొందుట*" - పేతురు ఇక్కడ నీటి బాప్తిస్మమును గూర్చి మాట్లాడుచున్నాడు.

3. పరిశుద్ధాత్మ వరములు పొందుకొనుట.

కొన్ని సంఘములు, మరియు సంఘ శాఖలు నీవు తిరిగి జన్మించినప్పుడు నీవు యేసును పొందుకొందువు మరియు యేసును పొందుకొనుట ద్వారా పరిశుద్ధాత్మను పొందుకొనెదవని ఈ దినములలో బోధించుచున్నారు.

పరిశుద్ధాత్మ నింపుదల మరియు శక్తి శిష్యులకు లేక క్రీస్తు దినములలోని విశ్వాసులకు లేక అది సంఘమునకు మాత్రమే అనుగ్రహింపబడినవి. మరోకొన్ని సంఘములు సంఘశాఖలు బోధించుచున్నవి.

మరికొందరైతే *రక్షణ* మరియు *పరిశుద్ధాత్మనింపుదల* రెండు వేరు వేరు అనుభవములని నమ్ముచున్నారు. మరియు వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ అను ఈ వరము ఈనాటి విశ్వాసులందరికి లభ్యమగుచున్నవి.

సంఘ సంప్రదాయములలో వ్యత్యాసములు ఉన్నప్పటికి వ్యాఖ్యానించు నియమములు కలవు. మరియు ఆ నియమములకు వెసులుబాటు కలదు. యేసు మత్తయి 18:16 "*అతడు వినని యెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరినిద్దరిని వెంటబెట్టుకొని అతనియొద్దకు పొమ్ము*" లో ఈ విధముగా చెప్పెను. అధికము న్యాయవ్యవస్థలలో కూడా ఒక నేరస్తుని గా రుజువు చేయుటకు కనీసము ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు అవసరము. లేనిచో ఒకని మీద ఒకడు ఆరోపించుకొనినట్లుగా ఉండును.

శుభవార్త ఏమనగా లేఖనములలో పరిశుద్ధాత్ముని గూర్చి అనేక సాక్షములు ఉన్నవి.

నూతన నిబంధనలో పరిశుద్ధాత్మ పొందుకొనిన విశ్వాసుల అనుభవము అనేక విధములుగా చూపబడెను. అపో. కా 2:38లో "*వరము*"గా చూపబడినది మరికొన్ని లేఖనములలో "*కుమ్మరించ బడెను*" (అపో 10 :45), మరికొన్ని వాక్యములలో "*నింపబడెను*" (అపో 2:4), మరొక చోట "*తో బాప్తిస్మము పొందిరి*" (మార్కు 1:8) (అపో. కా 1:5) ఈ లేఖనములు చదివినప్పుడు ఈ వాక్యభాగము లన్నిటిని వాటి అర్థములను బట్టి ఆ పదములను ఒక దానికొకటి మార్చుకొనవచ్చును.

రక్షణ మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము రెండు ప్రత్యేక మరియు సాటిలేని అనుభవములని దైవగ్రంథము బోధించు చున్నదని నేను నమ్ముచున్నాను. దీనికి సంబంధించిన లేఖనము : యేరుషలేములోని అపోస్తులులు సమరయలోని వారు దేవుని వాక్యమును అంగీకరించిరని వినినప్పుడు పేతురు యోహానులను ఆ విశ్వాసుల యొద్దకు పంపిరి.

ఎందుకు? పేతురు యోహానులు ఒక ఉద్దేశ్యముతోనే సమరయకు పంపబడిరి. సమరియ దేవుని వాక్యము అంగీకరించి రని యెరూషలేములోని అపోస్తులులు వినిరి. అయితే పేతురు యోహానులను ఎందుకు పంపవలసి వచ్చెను.?ఎందుకనగా సమరియ ప్రజలు ఇంకను పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందలేదని తెలుసుకొనిరి గనుక

అపో.కా 8:14-17 "*సమరయూరు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును*

*యోహానును వారియొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థనచేసిరి.* ***అంతకు ముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు,*** *వారు ప్రభువైన యేసు నామమున బాప్తీస్మము మాత్రము పొందియుండిరి. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి."* ఈ విధముగా చెప్పుచున్నది.

కావున విశ్వసించిన ప్రజలను చూచుచున్నాము వారు క్రైస్తవులని సంబోధింపబడిరి. వారు నీటిలో బాప్తిస్మము పొందిరి. అయితే ఏదోఒక కారణమును బట్టి ఈ నూతనముగా జన్మించిన క్రైస్తవులలో విశేషమైన ఏదో ఒక దానిని వారు కొరతగలవారుగా యెరుషలేములోని అపోస్తులులు తలంచిరి. హస్త నిక్షేపన ద్వారా వారు పరిశుద్ధాత్మను పొందుటకు పేతురు, యోహానులు పంపబడిరి.

రక్షణ, మరియు నీటి బాప్తీస్మము రాదు విభిన్న అనుభవములు అనుటకు మరొక లేఖనము:

అపో.కా : 19లో క్రీస్తును అనుసరించుచున్న కొరంథీపట్టణ వాసులను పౌలు సంధించెను. *"యేసు క్రీస్తు అనుచరులు"* అనగానేమి? నిశ్చయముగా ఆ ప్రజలుమార్పు పొందిన వారని దీని అర్థము, వీరు యేసు క్రీస్తును వారి జీవితములోనికి ఆహ్వానించిన వారు. సజీవుడైన దేవుని యొక్క పునరుత్థాన కుమారుడనియు నమ్మి నీటి బాప్తిస్మము పొందిన వారు.

*మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మ పొందితిరా?.* అని పౌలు వారిని అడిగెను. ఒక వేళ యేసు ప్రభువుగా నమ్ముటయు, పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒకే అనుభవమైనచో ఎందుకు పౌలు ఈ ప్రశ్నను అడుగవలెను.?

*పరిశుద్ధాత్ముడు ఉన్నడనియు మేము వినలేదని వారు పౌలుతో అనిరి.* స్పష్టముగా వారు విశ్వాసులే ఎందుకనగా మొదటి వచనము లో వారు శిష్యులు అని పిలువబడిరి. అప్పుడు పౌలు వారి మీద చేతులుంచి నప్పుడు *వారి మీదకు పరిశుద్ధాత్ముడు వచ్చినప్పడు వారు అన్యభాష లతో మాట్లాడుటకును మరియు ప్రవచించుటకును మొదలు పెట్టిరి.*

ఈ రెండు ఉదాహరణలలో పేతురు అపో.కా 2:38లో కనపడు మాదిరిని చూడగలము. నమ్మి బాప్తిస్మము పొంది పరిశుద్ధాత్మను పొందుకొనుట ఏది ఏమైనప్పటికి త్వరపడి ఒక నియమముగా ఈ మాదిరిని చేయకుందుము.

అపో. కా 9వ అధ్యాయములో సౌలు యొక్క మార్పును గూర్చి చదువుము. సంఘమును క్రైస్తవులను హింసించిన యూద మత భక్తుడు సౌలు దమస్కు మార్గములో యేసు ప్రత్యక్షమై "*నన్నెందుకు హింసించు చున్నావని*" అడిగెను. ఈ అనుభవములో సౌలు భౌతికముగా గ్రుడ్డివానిగాను ఆత్మీయముగా మార్పును పొందెను. దినములు గడచిన తరువాత అననీయ అను ఒక వ్యక్తి సౌలు మీద చేతులుంచి ప్రార్థించినప్పుడు అతడు కనుదృష్టిపొందెను మరియు పరిశుద్ధాత్మ ద్వారా నింపబడెను. అటు పిమ్మట బాప్తిస్మము పొందెను. పిమ్మట సౌలు పౌలుగా మార్చబడి నూతన నిబంధన అంతటిలోనే 2/3 వ వంతు వ్రాసి అపోస్తులులందరిలో గొప్ప వానిగా నిలబడెను.

1) మారు మనస్సు 2) నీటి బాప్తిస్మము 3) పరిశుద్ధాత్మను పొందుకొనుట అను ఈ వరుసక్రమములోని మార్పులను అనేక లేఖనములలో చూడవచ్చును.

మారుమనసునకు ముందే బాప్తిస్మము పొందుట సాధ్యమా? సాధ్యమే. కాని ఒక వ్యక్తి స్నానము చేసిన దానికంటే అధికమైన

ప్రభావము కనబడదు. ఎందుకు? నీటి బాప్తిస్మము పొందుటకు గాని ఆత్మతో నింపబడుటకు గాని ముందు అవసరమైనది మారు మనసు పొంది యేసు క్రీస్తును ప్రభువుగాను రక్షకునిగాను స్వీకరించవలెను.

అయితే ఒక వ్యక్తి మారుమనసు పొంది నీటి బాప్తిస్మమును పొందుటకు ముందుగానే పరిశుద్ధాత్మను పొందుకొను సాధ్యత స్పష్టముగా మనము చూచితిమి.

## యేసును ఒక మాదిరిగ

యేసుక్రీస్తు ఈ లోకములో ఉన్నపుడు దేవుని కుమారుని యొక్క భౌతిక రూపముగా శిష్యులు ఆయనను చూడగలిగిరి. యేసుక్రీస్తు ఈ లోకమునకు శరీరధారిగా వచ్చిన సజీవుడైన దేవుని కుమారుడు.

దైవ గ్రంథము ఈ విధముగా చెప్పుచున్నది. (యోహాను 1:14) " *ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి.*"

మరల (ఫిలిప్పీ 2:6-7) "*ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదు.*" లో చెప్పుచున్నది.

దేవుడు కుమారునిగా పరలోకము నుండీ దిగి, భూలోకము నకు వచ్చి, మానవ స్వరూపమును ధరించుకొని, పాపరహితునిగా జీవించి, సిలువవేయబడి, సమాది చేయబడి మూడవ దినమున పునరుత్థానునిగా లేచెను.

తరువాత అనేక దినములు ఆయన ఈ లోకములో సంచరించుచూ ఆయన పునరుత్థానము నిస్సందేహమైన రుజువుగా అనేక వందల మందికి తన్నుతాను కనబడచుకొనెను. వెనువెంటనే ఆయన తిరిగి పరలోకమునకు ఆరోహనుడై ఇప్పుడు దేవుని కుడిపార్శమున ఆశీనుడైయున్నాడు.

యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చినప్పుడు ఒక శిశువుగా ఈ లోకములోనికి వచ్చెను. ఉన్నట్లుండి ఏదో ఒక దినమున సంపూర్ణముగా ఎదిగిన ఒక మానవునిగా వచ్చి తన్నుతాను దేవుని కుమారుడనని చెప్పుకొనలేదు. పరిశుద్ధాత్ముడు ఆవరించుట ద్వారా కన్యయైన మరియ గర్భమునుండే యేసు వచ్చెను. లూకా 1:35 "*సర్వోన్నతుని శక్తి నిన్ను కొమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.*" లో ఈ విధముగా చెప్పబడెను. 9 నెలల తరువాత ప్రసవ దినములు నిండినపుడు శిశువు జన్మించు నట్లుగా యేసునూ జన్మించెను.

మన నూతన జన్మ అనుభవమునకు దేనికి ఒక సమాంతరము కలదు. ఏ విధముగా పరిశుద్ధాత్ముడు కన్య మరియ గర్భములో యేసు భీజమును గర్భధారణ జరిగినదో అదే విధముగా ఇప్పుడు నీలో పుట్టును. ఇది ప్రసవ దినములు సంపూర్ణమగు 9 నెలల వ్యవధి ఉండదు, కాని ఆయనను నీ జీవితములోనికి ఆహ్వానించి నీ పాపములను క్షమించమని అడిగి దేవుని బిడ్డగా చేసుకొనమని అడిగిన అదే ఘడియలో జరుగును.

అపోస్తులుడైన పౌలు. ఇది సువార్త యొక్క మర్మము అని పిలిచెను. కొలస్సి 1:27 "*అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు,*

*మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరి శుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను."* ఆత్మీయమైన క్రీస్తు బీజమును పరిశుద్ధాత్ముడు మనలో ఊచినపుడు మనము తిరిగి జన్మించుదము. అనగా క్రీస్తు నీలో జన్మించును.

నికోదేముతో యేసు మాట్లాడినపుడు యేసు చెప్పుచున్నది ఇదే. "*నీవు తిరిగి జన్మించవలెను*" యోహాను 3:13 మన రక్షణ అనుభవములో మనలో ఈ క్రీస్తు బీజమును ఉంచునది పరిశుద్ధాత్ముడే.

పిమ్మట యేసు తన పరిచర్యలో "*నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు*" అని చెప్పెను. ఇది తండ్రిన పోలిన కుమారుడు అను సామెతగా ఉన్నది. అది మాత్రమే కాక యేసు నా తండ్రి పలికిన మాటలనే నేను పలుకుచున్నాను. అని అనెను. (యోహాను 8 : 28)

యేసు ఈ లోకములో ఉన్నపుడు ఆయన సంపూర్ణముగా దేవుడైనప్పటికీ, దేవుని కుమారుడు అను వ్యక్తియై యున్నాడు. కొలస్సి 2:9 లో "*ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది.*" అనగా దీని అర్ధము తండ్రి యొక్క సంపూర్ణ కుమారుని యొక్క సంపూర్ణత, పరిశుద్ధాత్ముని యొక్క సంపూర్ణత యేసులో వశించెను.

"*నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు.*" యేసు చెప్పినప్పటికి ఈ భూమిమీద ఉన్నపుడు ఆయన తండ్రియైన దేవునిగా గాని లేక పరిశుద్ధాత్మ దేవునిగా గాని ఆయన లేడు. అయితే పరిశుద్ధాత్మ దేవుడు భూమి మీదకు వచ్చి క్రీస్తు జీవితములో నింపి శక్తి వంతునిగా చేసెను.

# పరిచర్యకై శక్తితో నింపెను

యోర్ధానులో బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా యేసు బాప్తిస్మము పొందినప్పుడు ఆకాశము తెరువబడి పరిశుద్ధాత్ముడు పావురరూపములో ఆయనపై వ్రాలెను. అప్పుడు దేవుడు తన స్వరముతో *"ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను."* అని అనెను (లూకా 3: 22). త్రిత్వములోని మూడవ వ్యక్తియైన పరిశుద్ధాత్ముడు యేసు జీవితములోనికి వచ్చి. ఆయనను శక్తితో నింపెను.

యోహాను 1: 33-34 " *నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్లలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపినవాడు నీ వెవనిమీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చు వాడని నాతో చెప్పెను"* లో బాప్తిస్మ యోహాను ఈ విధముగా చెప్పెను.

పరిశుద్ధాత్ముడు తనలో నివశించు అనుభవము తరువాతనే యేసు తన పరిచర్యను ప్రారంభించెను. (మత్తయి 3:11-17, 4:17)

ఒక వేళ నీవు యేసు దేవుని యొక్క కార్యములను పరిశుద్ధాత్ముని నింపుదల ద్వారానే జరుగునా అని దావీదును ప్రశ్నించవచ్చును. దానికి జవాబు ఔను అనియే చెప్పవలెను. ఔను యేసు దేవుని కుమారుడు అయితే యేసు జీవితము ఆయన పరిచర్యను శక్తితో నింపినది. పరిశుద్ధాత్ముడే.

ఒక దినమున సిలువ వేయబడుదునని, యేసునకు తెలియును ఒక దినమున ఆయన పునరుత్థానుడగును, ఒక దినమున పరలోకములోని ఆయన తండ్రియొద్దకు ఆరోహనుడగును. మరియు ఒక దినమున ఆయన మనకు అనగా సంఘమునకు

సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటింప ఆజ్ఞాపించు నని ఎరుగును.

యేసునకు కలిగిన అదేశక్తి లేకుండ అది ఏవిధముగా మనకు సాధ్యమగును? అందును బట్టియే *"తండ్రినన్ను పంపునట్లుగా నేనునూ మిమ్ములను పంపుచున్నాను"* అని యేసు అనెను. అందుచేతనే యేసు ఇదిగో నేను పరలోకములోని నా తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను. ఐతే ఆయనను నింపిన అదే శక్తితో వారును నింపబడు వరకు యెరూషలేములో వేచి యుండుమని శిష్యులకు చెప్పను.

యేసు తన పరలోకపు తండ్రి క్రియలను చేయుటకు పరిశుద్ధాత్మ నింపుదల ఆయనకు అవసరమైనది. దేవుని కార్యములను చేయుటకు శిష్యులును పరిశుద్ధాత్మ నింపుదల పొందవలసిందే, మరియు మనము కూడా దేవుని కార్యములను చేయుటకు పరిశుద్ధాత్మ నింపుదల పొందు అనుభవము అవసరము.

యేసు ప్రభువు తన పరిచర్య ప్రారంభమునకు ముందు ఆయన బాప్తిస్మము తీసుకొనినప్పుడు ఏవిధముగా పరిశుద్ధాత్మతో నింపబడెనో అదే విధముగా మేడగదిలో శిష్యులును నింపబడిరి. అప్పటినుండి వారి పరిచర్య ప్రారంభమాయెను అపో.కా.1:8 *"ఆయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలోములోను, యూదయ సమరయ దేశము లయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయు ందురని వారితో చెప్పెను"* లో యేసు తన శిష్యులకు ఈ విధముగా చెప్పను.

శుభవార్త ఏమనగా ఈనాడు సంఘమును అదే పరిశుద్ధా త్ముడు నింపుచున్నాడు. పరిశుద్ధాత్ముడు దేవుని యొద్దనుండి వచ్చిన

వరము. ఆయన విశ్వాసులందరి కొరకు మరియు సంఘమంతయు పరిశుద్ధాత్మ శక్తితో నింపబడుట దేవుని ఉద్దేశ్యమని నేను నమ్ము చున్నాను.

యేసు ప్రభువు తన తండ్రి కుడి పార్శ్వమున ఆశీనుడై తనకు విధేయులైన వారి మీద కుమ్మరింపునకై ఆశక్తితో ఎదురు చూచు చున్నాడు.

దేవుడు బలహీనమైన సంఘమునకు జన్మనివ్వలేదు. దేవుడు తన సంఘమునకు ఆయన ఆత్మతోను మరియు ఆయన శక్తితోను నింపఉద్దేశించెను. యోహాను 3:34లో హద్దులు లేని ఆత్మను ఇచ్చునని దైవగ్రంథము చెప్పుచున్నది. నీ జీవితములో ఆయన శక్తి పనిచేయవలెనని దేవుడు ఆశించుచున్నాడు. ఇది నీకై ఆయన వరము మరియు నీవు ఆయన సాక్షిగా నుండుట జీవిత గమ్యము.

పరిశుద్ధాత్మ వరమును అపేక్షించుమని లేఖనములు బోధించి, ప్రోత్సహించుచున్నావని:మరియు దేవునియొక్క కార్యము లను చేయుచు క్రీస్తుకొరకు విజయ వంతమైన జీవితమునకై శక్తిని ఆయన ఇచ్చుచున్నాడని నేను నమ్ముచున్నాను.

అందువలన బాప్తిస్మమిచ్చు యోహాను ఈ విధముగా చెప్పుచున్నాడు. *" నేను నీళ్లలో మీకు బాప్తిస్మము ఇచ్చుచున్నాను; అయితే నా వెనుకవచ్చుచున్నవాడు నా కంటే శక్తివంతుడు; ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను;* ***ఆయన పరిశుద్ధాత్మలోను,అగ్నితోను బాప్తిస్మము ఇచ్చును."*** మత్తయి 3:11-17.

పరిశుద్ధాత్మ సన్నిది నీలో నివసించినప్పడు, యేసే నీకు పరిశుద్ధాతో బాప్తిస్మము ఇచ్చును. దీనిని గూర్చి బాప్తిస్మమిచ్చు

యోహాను మాటలను జ్ఞాపకము చేసుకొనుడి. " *ఆయనే (యేసే) పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడు*" (యోహాను 1:33)

## కొన్ని ప్రాముఖ్యమైన దైవ లక్షణములు

యేసు అనగా కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ మూలముగా జన్మించెను. పిమ్మట యోహాను ద్వారా బాప్తిస్మము పొంది. పరిశుద్ధాత్మచే నింపబడెను.

కొలస్సి 2:9 " *ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది.*" ఈ విధముగా చెప్పుచున్నది. యేసు ఈ విధముగా చెప్పెను. యోహాను10:30 " *నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను*" ఇచ్చట యేసు తండ్రియొక్క లక్షణమును ఆయన హృదయమును స్పష్టముగా ప్రతి బింబింప చేసెను. ఆయన ప్రవర్తన, మాటలు, తన తండ్రి ప్రతిబింబములే. వాస్తవమునకు ఆయన నామములలో ఒక నామము "ఇమ్మానుయేలు" అనగా అక్షరాలా "దేవుడు మనకు తోడు" అని అర్థము.

యేసు తన తండ్రి ఆశించినదే మాట్లాడితిని, చేసితిని, అని ఆయన చెప్పినప్పుడు ఆయనకు ఒక వ్యక్తిత్వము, కలదని తెలియు చున్నది. అనగా విశ్వాసము యొక్క ఒక గొప్ప మర్మము అదేమనగా యేసు దేవుని కుమారుడు మరియు కుమారుడైన దేవుడు.

యేసు ప్రభువును మన హృదయములలోనికి ఆహ్వానించి తిరిగి జన్మించినప్పడు క్రీస్తుయొక్క వ్యక్తిత్వము మరియు లక్షణములు మనలో పుట్టుచున్నవి. అవి మరియు గర్భములో క్రీస్తు ఆత్మీయ భీజమును పరిశుద్ధాత్ముడు ఉంచెనో. అదే విధముగా మనలో ఉంచుచున్నాడు.

పాతనిబంధనలో పరిశుద్ధాత్ముడు ప్రత్యక్షమైనప్పటికి మనుష్యుల మీదకు ఒక ప్రత్యేకమైన ఉద్దేశము నకు మరియు పనికి మాత్రమే ప్రత్యక్షమాయెను. ఆ దినములలో దేవుని ఆత్మ మనుష్యులలో నివశింప లేదు. పరిశుద్ధాత్ముడు వారి మీదకు వచ్చినప్పుడు, దావీదు సంసోనుల వలె వారి యుద్ధములలో అసాధారణ శక్తిని ఇచ్చెను. మరియు యెషయ యెహెజ్కేలు, దానియేలు వంటి ప్రవక్తలకు, ప్రకృతికి బాహ్యమైన విషములను బయముపరచి వాస్తవమునకు దైవ గ్రంథములోని గ్రంథకర్తలందరు పాత నిబంధనతో సాహ పరిశుద్ధాత్మ ప్రేరణతోనే వ్రాసిరి.

అయితే యేసుతో మొదలు పరిశుద్ధాత్ముడు. మనలోనికి వచ్చి నివశించుట ప్రారంభమాయెను. యేసు పరలోకమునకు తిరిగి వెళ్లినప్పటి నుండే పరిశుద్ధాత్ముని “శాశ్వత” పరిచర్య వచ్చెను. ఆయన శిష్యులతో యేసు ఈ విధముగా చెప్పను. (అపో.కా 1:5) “*యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.*”

అపో.కా 1:8లో పరిశుద్ధాత్ముడు వారి శిష్యుల మీదకు వచ్చి అక్షరాలా వారితోనే నివశించునని చెప్పెను. కావున ఒక విశ్వాసిగా ఇప్పుడు నీ శరీరము పరిశుద్దాత్ముని “ఆలయము” (1కొరంథీ 3:16)

పరిశుద్ధాత్ముడు మనలో నివశించుచున్నాడు. మన ఆలోచన కర్త మనలను నడిపించువాడు ఆయనే సర్వసత్యములోనికి మనలను నడిపించును మన కొరకు లేఖనములను వ్యాఖ్యానించి, యేసును ఈ భూసంబంధమైన పరిచర్యకై శక్తితో నింపెనో అదే విధముగా మనలను నింపుము. క్రైస్తవ జీవితమునకు మన మాదిరి యేసే ఆయన నింపబడెను, పరిశుద్ధాత్ముని ద్వారా సిద్దపరచిబడి నట్లుగా మనమును స్దిపడవలెను.

# దేవుని సత్యం

ఈనాడు అనేక మంది సంఘములో బలహీనమైన శక్తిలేని విశ్వాసముకలిగి యున్నారు. వారు మారుమనసు పొంది యుండ వచ్చును. నీటి బాప్తిస్మమును పొందియుండవచ్చును. అయిననూ దేవుని విలువైన వాగ్ధానము కలిగ యుండియూ పరిశుద్ధాత్మ శక్తితో నింపబడలేదు.

చివరిగా మిమ్ములను కొంత తబ్బిబ్బు పెట్టదలచితిని, వీట న్నిటినీ, నీ యెదుట ఉంచుటకు గలకారణము మీ క్రైస్తవనడతలో ఏదో ఒక సందర్భములో ఈవిధమైనటువంటి మనుష్యులను మీరు సందించెను.

పరిశుద్ధాత్మను గూర్చి ఎన్నో పుటలుగా పుస్తకములు వ్రాయబడి నవి అయితే ఈ పుస్తకము వివిధ సంఘములు పరిశుద్ధాత్ముని గూర్చి తలంచు వివిధ ఉపదేశములను గూర్చి తెలియజేయువలెననికాదు.

నేను వేదాంత పండితుడను కాను. నేను బైబిల్ యొక్క సగటు విద్యార్థిని ఈ పుస్తకమంతటిలోను దైవగ్రంథము ఏమి చెప్పుచున్నదో దానినే పంచుచున్నాను గాని ఏదో ఒక ప్రత్యేకమైన ఒక సంఘమో లేక సంఘ శాఖను గూర్చియో చెప్పుటలేదు.

వివిధ కోణములు కలవని చింతింపవద్దు. దానికి బదులు లేఖనములను గూర్చి వివిధ ప్రజలు వ్యత్యాసమైన విధానములో వాఖ్యానించిరని గ్రహించవలెను. ఒక సారి ఒక సంఘకాపరి ఆయన సంఘ శాఖలో అందరూ ఒకే విధముగా నమ్ముటలేదని చెప్పుట నాకు జ్ఞాపకము, అది మాత్రమే గాక ఆయన బోధించిన సంఘము లోనే అందరూ ఒకే విధముగా లేఖనములను వాఖ్యానించుట

లేనట్లుగా గ్రహించితినని చెప్పెను. చివరిగా "నేను, నా భార్యకూడా *కొన్ని లేఖనములలో ఒకే అంగీకారము కలిగి ఉండము"* అని చెప్పెను.

ఈ పుస్తకమును మీరు చదువుచున్నపుడు దేవుడు మీతో మాట్లాడి ఆయన సత్యమును నీ హృదయములో బయలుపరుచుమని దేవుని అడిగి ప్రార్థించుము. నేను చెప్పునది ప్రాముఖ్యమైనది కాదు గాని దేవుడేమి చెప్పుచున్నాడనునదియే ప్రాముఖ్యము.

## వాగ్ధానమును చేత పట్టుకొనుము

మనము మానవ చరిత్రలో అంత్య దినములలో జీవించుచున్నాము. ఒక వేళ మన తరములోనే క్రీస్తు రెండవ రాకడ సంభవించవచ్చును. ఇదే వాస్తవమైతే మునుపటికంటే ఇప్పుడు అధికముగా అపోస్తులకార్యము నుండి బోధనలు వినవలెను. సంఘము జ్ఞానము కలిగి ఆది శిష్యుల సలహాలను తీసుకొనవలెను. మనము నిలువబడి ధైర్యముతో మనకు ముందుగానే అనుగ్రహింపబడిన విజయములో నడువవలెను.

మన తండ్రి వాగ్ధానములను అందుకొని చేతపట్టుకొనవలెను. అనగా పరిశుద్ధాత్మ శక్తితో నింపబడి ఆయన చిత్తమును చేయుటకు సిద్దపడవలెను. అందువలన అపో. కా.2:17,18 లో అంత్య దినములలో మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదనని దేవుడు చెప్పెను. ఈనాడు ఆయన కొరకు ఆకలిగలిగిన వారి కొరకై చుచుచున్నాడు. ధైర్యముతో ఆయనకు ఇష్టపూర్వకముగా లోబడు వారి కొరకై ఎదురు చుచుచున్నాడు.

ముందెన్నడూ ఈ భూమిపై చూడని దేవుని శక్తి చూచుటకై సిద్దపడుదము. ఈ భూమి యందంతట తన శిష్యుల మీద ఈ

గడియలోనే పరిశుద్ధాత్మ నింపుటకు చుచుచున్నాడు. ఆయన 100% శక్తితో మనము నడువవలసిన సమయమిదే. 100%శత్రువుని శక్తిపై సంఘము 100% విజయము పొందవలెనని దేవుని సంకల్పము.

మత్తయి : 28 ప్రకారము దేశమంతట. శిష్యులను చేసి తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మమియ్యవలెనని మనము ఆజ్ఞాపించబడితిమి. ఇది మనకు ఇవ్వబడిన ఆజ్ఞా మరియు మనకివ్వ బడిన బాధ్యత. ఈ వాగ్ధానము సంఘము పట్టుకొన వలసిన సమయము ఆసన్నమైనది. మరియు నీవు విశ్వాసివి గనుక నీవునూ దీనిలో ఉన్నావు. నీవు నూతన క్రైస్తవుడవైనను క్రీస్తుని యాజక పరిచర్యతలో నీకు బాగమున్నది.

పేతురు ఈ విధముగా వ్రాయుచున్నాడు. (1పేతురు 2-9.) నీవు ఈ శబ్ధమును కనీసము వినుటకు సాహసించకపోయినను దేవుడు ప్రతి విశ్వాసిని *"పరిశుద్ధ యాజకుడు"* అనియు, పరిశుద్ధాత్మ శక్తితో ప్రభువును దేవుడనుగ్రహించిన అధికారముతో ఈ లోకము నకు చూపింపవలెను.

## పరిశుద్ధాత్మతో నింపబడుము

పుస్తకములోని ఈ వాక్య భాగమును మాత్రమే వేగముగా త్రిప్పుటకు దయచేసి ప్రయత్నించవద్దు. మనము ఈనాడు జీవించు చున్న ఈ లోకములో మన జీవితములలో దేవుని శక్తియొక్క అవశ్యము ఎంతో ప్రాముఖ్యమైనది. యేసు మరియు ఆది శిష్యులు చేసిన అద్భుతముల సారర్ధ్యము సంఘమునకు ఉన్నది. అయితే మనము ఎందుకు చేయుటలేదు.

ఈనాడు లోకమంతట మానసికమైన అలసత్వము కనబడు

చున్నది. అనేక మంది క్రైస్తవులు వారు ఈ లోకములో వ్యత్యాసమును కనపర్చగల కనీస సాధ్యత కలవారమను అవగాహణ లేని వారైయు న్నారు. ఎందుకనగా రక్షణ పొందియు పరిశుద్ధాత్మచే నింపబడి సిద్ధపరచబడక పోవుటవలన.

సంఘము, క్రీస్తు శరీరము. కుటుంబములను సమాజము లను, విద్యావ్యవస్థలను, ఉద్యోగస్థలములను పట్టణములు మరియు ఈ ప్రపంచ దేశములను ఆత్మీయ క్షీనత నుండి దేవుని రక్షించు కృప మరియు సజీవుడైన దేవుని శక్తిలోనికి నడపించవలసిన సమయము **ఇదే**. నీవు ఆ వ్యత్యాసము కనపరచగలవు ఇదే సమయములో నీవింకను పరిశుద్ధాత్మతో **నింపబడనిచో** ఇప్పుడే పరిశుద్ధాత్మ మరియు శక్తితో నింపుటకై యేసును నీ జీవితములోనికి ఆహ్వానించుము. ఈ ప్రార్థనలో నాతో ఏకీభవించుము.

*ప్రియ పరలోకపు తండ్రీ దైవ గ్రంథములో నీ శిష్యులకు పరిశుద్ధాత్మ వరమును పంపెదనని వాగ్దానము చేసితివి ప్రభువా నా జీవితములో నీవు నాకెంతో అవసరము నీ శక్తి నాకైరితో అవసరము గనుక దయ ఉంచి ఇప్పుడే పరిశుద్ధాతో అవసరము గనుక దయ ఉంచి ఇప్పుడే పరిశుద్ధతో నన్ను నింపుము యేసు నా హృదయమును శుద్ధీకరించి నీ ప్రశస్తమైన పరిశుద్ధాత్మతో నాకు బాప్తిస్మమిమ్ము ఈ ఆశ్చర్యమైన బహుమానమును బట్టి నీకు వందనములు. నీవు ఈ లోకములో ఉన్నపుడు సేవించిన విధానము లో నేనును సేవించునట్లు సహాయము చేయుము. నీ పరిశుద్ధాత్మ శక్తితో దయతో నన్ను నింపి ఇతరులకు నీ అపారమైన ప్రేమను చూపుటకు సహాయము చేయుము. పరిశుద్ధాత్మా నా జీవితము లోనికి నిన్ను ఆహ్వానించుచున్నాను. నీ కొరకై నా హృదయమును*

తెరచుచుచున్నాను. యేసు నామములో ప్రార్థించుచుచున్నాము. ఆమెన్.

ఇప్పుడే దేవుని పరిశుద్ధాత్మ నీలో తన సంపూర్ణశక్తితో జీవించునట్లు నీ హృదయములో పొందుకొనుము.

# విభాగము - 2

# యేసు
# లో
# వశించుట

# అధ్యాయము - 6

## దేవుని వాక్యము పఠించుము

నీవు అనుదినము పోషించు
ఒక భౌతిక శరీరము
నీకు కలదు. అదే విధముగా
అనుదినము ఆరోగ్యమైన
ఆత్మీయ ఆహారముతో
పోషించబడవలసిన
ఒక ఆత్మ నీకు కలదు.

దీనిని ఈ విధముగా ఆలోచించుడి భోజనము లేకుండా ఎంతకాలం ఉండగలరు? ఒక దినము? సమస్యలేదు. దినాస్తమయములో ఏవిధముగా అనిపించును?

ఒక వారమున్నచో ఏమగును? సవాలుతో కూడినదైనను చేయుటకు ప్రయత్నించవచ్చును అయితే వారాంతములో ఏమగును? అలసట? ఒకవేళ బలహీన పడవచ్చును గదా? నిశ్చయముగా అదేవిధముగా 30-40 దినములు ఆహారము లేకుండా ఉన్నా..... అదేవిధముగా కొనసాగించినా శరీరము పూర్తిగా కృశించి మరణించుదువు.

మనము సజీవులుగా ఆరోగ్యవంతులుగా నుండుటకు “మనలను మనము కాపాడుకొను ఒక సూత్రము” ను దేవుడు స్థాపించియున్నాడు. అదేమనగా జీవించుటకు భుజింపవలెను నీకిష్టము లేనిచో ఈ సూత్రమును నమ్మవలసిన అవసరము లేదు. అయితే దీనిని ఉల్లంఘించిన 30 దినముల తరువాతను, 40దిన ముల తరువాతను, లేదా ఇంకనూ 50 దినముల తరువాతను నీవు మరణించుదువు.

ఇదే సూత్రము ఆత్మీయ కార్యములకు వర్తించును. మన ఆత్మీయ పోషణఏది? దేవుని వాక్యమే దీనిలోని జీవమును లేకుండా ఎంతకాలముందులో మన ఆత్మలు అంతబలహీనమగును. నీ ఆత్మలోని క్రీస్తు జీవము పెరిగి, బలపడి ఆరోగ్యముగా ఉండుటకు పోషింపబడవలెను. దైవగ్రంథము చదువుట వలన నీ ఆత్మకు పోషణ కలుగును ఆయనను స్తుతించుట, ఆరాధించుట, ఆత్మీయపాటలను పాటుడ జీవనదినుండి మనము త్రాగినట్లుగా ఉండును. (ప్రకటన 22:1)

ఆయనతో మాట్లాడుటకై సమయము గడుపుట క్రీస్తుతో

బలమైన, అర్ధసహితమైన సహవాసమును పెంచుటకు ఒక ముఖ్యమైన అంశము. లేఖనములను చదివినప్పుడు వేల సంవత్సర ములకు ముందే వ్రాయబడినప్పటికీ ఈనాటి మన జీవితమునకు అది ఎంతగానో సంబంధితమైనది. ఆ పుస్తకములో కనబడు కథపాత్రలను మనతో గుర్తింపజేసుకొని, నూతన పాఠము లను నేర్చుకొని నీ ఆత్మలను ఉత్తేజపరచుకొని అవసర సమయములో నీవు ఆధరణ పొందవచ్చును.

## అనుదిన ధ్యానములు

*"మా అనుదిన* ***ఆహారము*** *మాకు దయచేయుము"* (మత్తయి 6:11) అని యేసు ప్రార్థించెను. నీవు అనుదినము దేవుని వాక్యమును చదివి *"ఆత్మీయ ఆహారమును"*ను భుజించుటకు సమయము ఏర్పరచుకొనుట ఎంతో ప్రాముఖ్యము. కనుక క్రైస్తవులు సమయ మును *"ధ్యాన సమయము"*గా ఉచ్చరింతురు.

ధాన్యము అనగా దేవునితో మాట్లాడుటకై వెచ్చించు నిశబ్ధస మయము మరియు ఆయనను ఆరాధించుట నీకు పరిశుద్ధాత్ముడు బోధించినది నేర్చుకొనుటకైన సమయము. దేవుడు తన వాక్యము ద్వారా మాట్లాడును అది ఆ దినమునకు నీకు బలమునిచ్చును.

ఈ ధ్యాన సమయము ఉదయము లేక సాయంకాలము కావచ్చును. సమయము ముఖ్యమైనది కాదు గాని ముఖ్యమైనది ఆయనతో గడుపు శ్రేష్టమైన సమయము.

ఇతరులకంటే నీవు అధికముగా దేవుని యొక్క వాక్యములో సమయము గడుపుట ద్వారా నీవు అధిక పరిశుద్ధుడవు కాలేవు. నీవు దేవునితో గడుపు నిశబ్ధ సమయము గడియారము ద్వారా

కాక ఆయనపట్ల ప్రేమ వలన గడపవలెను.

## దేవునితో సమయము గడుపుము

నీవు ఎవరినైనా ప్రేమించి వారు నీకు ప్రత్యేకమైన వారైనచో సహజముగానే ఆ వ్యక్తితో అధిక సమయము గుడుపుదువు. అదేవిధముగా ప్రభువుతో నీవు గడుపుదువు. ఆయనతో నీవు గడుపు సమయము మంచి క్రమ శిక్షణతో ఉండవలెను గాని ఒక ఆచారము గా ఉండకూడదు. ఒక దినమున దేవుని వాక్యమును చదువుట కుదరక పోయినా అపరాధ బావముతో నుండవద్దు. అనేక మంది క్రైస్తవులు వారి దయనందిన ధ్యానము నిశబ్ధముగా శ్రేష్టమైన సమయమును ప్రభువుతో గడుపుటకైన ఉద్దేశ్యమును కోల్పోవుదురు. దేవుడు ఆశించినది ఇది కాదు!

నీ జీవితము త్వరితముగా పరుగెట్టుటయు, నీవు చెల్లించవలసిన రుసుముల యొక్క చివరి గడియలు వచ్చి యున్నవని దేవుడు గ్రహించును. ఆయన నీ యొద్దనుండీ అడుగునది ఏమనగా నీ దినములోని ఒక భాగమును ఆయనతో ఉండుటకు నిశ్చయించుకొని దినమంతట ఆయన సజీవ సన్నిధిలో ఉండుట నేర్చుకొనుము. "ఎడతెగక ప్రార్థించుడి" (1థెస్సలో 5:17)లో పౌలు చెప్పెను. దీని సారాంశమేమనగా మనము ఏమి చేయుచున్నాను ప్రభువే మనకు సర్వమై యుండవలెను. అందువలన యేసు "*మీరు నాయందు నిలచియుండుడి నేను మీయందు నిలచి యుందును*" అని (యోహాను 15:4)లో చెప్పచున్నాడు. ఆయనను సేవించుట యందు ఫలభరితముగా ఉండుటకై మన ఆలోచనలు, క్రియలన్నింటి యందు అన్ని సమయముల యందును ఆయనతో కలపబడి యుండవలెనని యేసు మనకు సవాలు చేయుచున్నారు.

దేవునితో శాశ్వత జీవము పరలోకమందు పొందుటకు తన అద్వితీయకుమారుని మనకొరకు అర్పించెను. ఆయన నిన్నెంతగానో ప్రేమించి అధిక సమయము నీతోగడుపుటకు ఇష్టపడుచున్నాడు. నీతో సహవాసము కలిగియుండుట ఆయన ఆశయైయున్నది. దేవుని వాక్యమును చదువుట ద్వారా ఆయనతో సహవాసము చేయుటకు అధిక సమయము గడుపుట ద్వారా ఆయనతో ఏర్పడిన సంబంధము అధికమగును.

దేవుని సన్నిధి నీతో ఉన్నదని గ్రహించి అనుదినము అధిక సమయము ఆయనతో గడుపు వాంచ ఏర్పడినప్పుడు నిస్సందేహము గా ఈ ధ్యానము ఒక విశేష సమయముగా ఉండి ఆ దినమంత యు అదే మానసిక స్థితిలో ఉందువు. ఆయనతో సహవాసమును వృద్ధి చేసుకొనుటకు దేవుని వాక్యము దేవునితో సమయము గుడపుటయే అనుచరణాత్మకమైన విధానములలో ఒకటి.

## దేవుని స్వరము వినుట

క్రైస్తవమనగా సజీవుడైన దేవునితో సహవాసమని జ్ఞాపక ముంచుకొనవలెను. ఎవరితోనైనను సంభోదించకుండా వారితో సహవాసము చేయలేము. దేవునితో సంభోదించగల అనేక మార్గములు కలవు. నీవు మాట్లాడినప్పుడు దేవుడు తిరిగి దానికి ప్రత్యుత్తరమిచ్చును మేఘములనుండి గంభీరమైన స్వరమో లేక ఆకాశములో గొప్ప మెరుపుల కొరకు ఎదురుచూడవలసిన అవసరము లేదు. దేవుడు తన బిడ్డలతో అనేక విధానములలో మాట్లాడును.

దేవుని అనేక విధానములలో ఒకటి దేవుడు తన వాక్యముతో మాట్లాడును. అందును బట్టియే ధ్యాన సమయము ఎంతో ప్రాముఖ్య

మైనది ఎందుకనగా దేవుడు నీతో మాట్లాడు అవకాశమిది. ఆయన సత్యము, జ్ఞానము నీ జీవితమునకు అవసరమైన అనుచరణాత్మకమైన కార్యములు, నీవు నీ హృదయమును తెరచి ఆయన చెప్పినది వినుటకు ఇష్టపడినప్పుడు వాటిని బయలు పరచును.

దేవుడు మాట్లాడు మరొక మార్గము "మిక్కిలి మెల్లని స్వరము" (1రాజులు 19:12) సాధారణముగా ఆయన స్వరము వినపడదుగాని అధికముగా నీ హృదయములో సమాధానము, ధైర్యము కలిగి ప్రభువు నీతో మాట్లాడుచున్నట్లుగా "గ్రహింపు" పొందుదువు.

దేవుని సమాధానము మన హృదయములలో కలిగించు దానిని గ్రహించుటయే ఆయన మన జీవితములకు మార్గమును చూపి మాట్లాడు విధానము (ఫిలిప్పీ 4:7) ఈ విధముగా చెప్పుచున్నది (అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును.). క్రైస్తవులుగా దీనిని గ్రహించవలెను (కొలస్సి 3:15) "*క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి, ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువ బడితిరి.*"

దేవుడు ఏ విధముగా మాట్లాడినను ఆయన స్వరము పరిశుద్ధాత్మతోను, ఆయన పరిశుద్ధ లేఖనములతోను కూడుకొనినదై యుండును.

## నా గొర్రెలు నా స్వరము వినును

దైవ గ్రంథములో యేసును గూర్చి ఆయన కాపరిగాను, మనము ఆయన గొర్రెలుగాను చూపబడెను. 23వ కీర్తనలో ఎంతో

స్పష్టముగా *"యెహోవా నా కాపరి"* అని ఉన్నది.

యోహాను సువార్తలో యేసు ఈ విధముగా చెప్పెను *" ద్వార మున ప్రవేశించువాడు గొఱ్ఱెల కాపరి. అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును, గొఱ్ఱెలు అతని స్వరము వినును, అతడు తన సొంత గొఱ్ఱెలను పేరు పెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపినిచును. మరియు అతడు తన సొంత గొఱ్ఱెలనన్నటిని వెలుపలికి నడిపించున పుడెల్ల వాటికి ముందుగా నడుచును, గొఱ్ఱెలు అతని స్వరమెరుగును గనుక అవి అతనిని వెంబడించును."* (యోహాను 10:2-5).

నీ వెంతగా ప్రభువుతో సమయం గడుపుదువో అంతగా ఆయన స్వరమును గుర్తించగలు గుదువు. టెలిఫోన్ సంభాషణలో ఏ విధముగా నీవు అవతలి ఉన్న నీ స్నేహితుని స్వరము గుర్తించగలవో అదేవిధముగా ప్రభువును తెలిసికొనుటలో అధిక సమయమును వెచ్చించినా ఆయన నీతో మాట్లాడినప్పడు ఆయన స్వరమును సులభముగా గుర్తించగలుగుదువు. నీ కాపరి స్వరమును గుర్తించి తెలియని స్వరమును అనుసరింపక ఆయననే నీవు వెంబడింతువు.

దేవుని స్వరమును నీహృదయములో వినుచున్నపుడు సందేహమైనను, కలవరమైనను ఏర్పడిన ప్రార్థనలో ఈ విషయమును గూర్చి దేవునితో మాట్లాడుము. దేవుడు నీతో మాట్లాడుట లేదని నీవు తలంచుట నాకు వినబడుచున్న ఈ స్వరము నా స్వంత ఊహ అని తలంచుట సాతానునికి ఎంతో ఇష్టము. సాతాను అబద్ధముల వలన కలవరపడకుము.

ఒకవేళ నీవు కలవరపడిన ప్రభువా నాకు సహాయము చేయుమని అడుగుము 1కొరింథీ 14:33లో *"పరిశుద్ధుల సంఘము లన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్త కాడు."*

ఆయన నీకు సమాధానము అనుగ్రహించి నీవు అడిగిన దానిని ఆయన తన జవాబుతో నిర్ధారించును. దైవగ్రంథమునకు వ్యతిరేకముగా వినపడు దానిని ఎప్పడు మనము పరిశీలించ వచ్చును ఎందుకనగా దేవుడు వ్రాయబడిన తన వాక్యమునకు అంగీకారము గానే పనిచేయును గాని తన సొంత లేఖనములకు విరుద్ధముగా పని చేయడు.

## దేవునితో ప్రత్యక్షముగా మాట్లాడు మార్గము కలదు

దేవుడు ఇతరుల ద్వారా కూడా మాట్లాడగలడు లేఖనములలోని *"ఏ ప్రవచనమైనను అది ఎవరో వ్యక్తిగత వ్యాఖ్యానము కాదని గుర్తించుకొనవలెను"* (2పేతురు 1:20) మరొక మాటలో దేవుడు ఒక వ్యక్తిని తన చిత్తమును మాట్లాడుటకు ఉపయోగించిన ఆ ప్రవచన మాటలు లేఖనములతో అనుగుణమైనదై ప్రభువు ముందు గానే మాట్లాడినది నిర్ధారించవలెను. నీవు ఇతరుల ద్వారా పొందు కొను ఆలోచనలు, క్రీస్తును నమ్మి దేవుని ఆత్మద్వారా నడిపింప బడు మనుషుల జీవితముల నుండి ఉండవలెను.

నూతన విశ్వాసిగా విచారించదగిన దైనను గ్రహించవలసిన ప్రాముఖ్యమైన కార్యము ఏదనగా, కొందరు క్రైస్తవులు వారే ఇతరులకు దేవుని స్వరముగా పని చేయుచూ వారిని తమ స్వాధీనములో ఉంచుకొందురు. దేవుని ఆత్మ మాత్రమే నిజముగా దేవుని హృదయ మును సంబోధించుచున్నారా లేదా అనునది నీకు తెలియజేయును. ఇతరులు నిన్ను స్వాధీనపరచుకొనుటకై చేయు ప్రయత్నములపై జాగ్రత్త వహించుము. మరియు ప్రజలు భయంకర ముగా తప్పచేయ వచ్చును అయితే దైవిక ఆలోచన దేవుని వాక్యములో నాటబడినదై

సమాధానముతో వచ్చునని గుర్తించుకొనవలెను.

ఎవరైనను మీ గూర్చి చెప్పినటువంటి దానిని ముందుగానే మీ ఆత్మలో మాట్లాడనిచో ఆ సందేశము దేవుని యొద్ద నుండి వచ్చినది కాదని తలంచవచ్చును. బోధింపదగిన హృదయము కలిగి మన జీవితములలో దేవుని సత్యములను పలుకు ఆత్మచే నడిపింప బడు మనుష్యులు అవసరము. మన జీవితములను గూర్చి ఇతరులు తలంచునవి (లేక) పలికినవన్నియు మనము హత్తుకొనవలసిన అవసరము లేదు నీ ఆత్మలో ఇతరులు చెప్పిన మాటలు దేవుని వాక్యనుసారముగా లేనిచో "ఎజెక్ట్ బటన్" వలె వాటిని తృణీకరించ వచ్చును.

దేవునితో నీవును నీతో దేవుడును ప్రత్యక్షముగా సంభోదించ గల మార్గము కలదు. అయితే మరొక క్రైస్తవుడు నీ జీవితమును గూర్చి మాట్లాడినవి నిర్ధారణగాను, ధైర్యమును, ప్రోత్సాహమును కలిగించుటకు సాధనములు మాత్రమేగాని ప్రత్యక్షముగా మనకై వారిని ఉపయోగించడు దేవుడే మనకు మార్గము చూపువాడు ఆయన తన వాక్యము ద్వారాను, మన హృదయములలో ఆయన "మెల్లని స్వరము" ద్వారాను కొన్ని సందర్భములలో వేరొక వ్యక్తి ద్వారా నిర్ధారించుట ద్వారాను చేయును.

దైవగ్రంథము ఈ విధముగా చెప్పచున్నది (1యోహాను 4:1) "*అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.*" ఇది చూచిన వెంటనే పరిశుద్ధమైన దానిలో నుండి అపవిత్రాత్మను సులభముగా గుర్తించవచ్చునని అనిపించును. అయితే జాగ్రత్త వహించుము దైవగ్రంథము ఈ విధముగా హెచ్చరించు

చున్నది. “*ఇది ఆశ్చర్యము కాదు, సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పన వారి కంతము కలుగును.*”(2కొరింథి 11:14-15).

నీవు ఎంతగా దేవునిని గ్రహింతువో అంతగా అపవాదిని గుర్తించగలుగుదువు. అపవాది మోసగించువాడును. అబద్ధములకు జనకుడునై ఉండుటవలన నీ వెల్లప్పడు ఆత్మీయమైన పాదముల మీద నిలబడి ప్రార్థనలో ఆత్మలను పరీక్షించి అవి నిజముగా దేవుని యొద్దనుండి వచ్చినవో లేవో తెలుసుకొనవలెను. అందువలనే ప్రభువుతో నీ అనుదిన ధ్యానసమయములలో ఆయనతో సన్నిహిత ముగా నుండుట ప్రాముఖ్యమైన కారణములలో ఒకటి. ఆయనతో మాట్లాడుటకు, సమయము గడుపుటకు, ఆయనకు చెవియొగ్గుటకు, ఆయనను ఆరాధించుటకు, ఆయన వాక్యమును చదువుటకు నేర్చుకొనినప్పడు, నీవు ఆయన స్వరమును గుర్తించుట నేర్చుకొందువు ఈ విధముగా ఏవిధమైన సాతాను వంచన నుండైనను కాపాడ బడుదువు!

# అధ్యాయము -7

## ఆరాధన మరియు ప్రార్థన

ఈ అధ్యాయములో నీ ధ్యాన సమయములో దేవుని సన్నిధిలోనికి వచ్చి ఆయనను ఆరాధించి, ఆయనతో మాట్లడుట యొక్క ప్రాముఖ్యతమును మీతో పంచుకొన తలంచుచున్నాను. ఆరాధన మరియు ప్రార్థన క్రైస్తవులకు ఎంతో ప్రాముఖ్యమైనది ఎందుకనగా మనము మార్పు పొందగలిగినది ఆయన సన్నిధిలో మాత్రమే మరియు దేవుని సన్నిధిలో అనేక కార్యములు సాధ్యమగును.

**ఆయనతో సమయము గడుపుట ద్వారా,** నీవు మార్చబడి రూపాంతరము చెంది ఆయన కుమారుడైన యేసుక్రీస్తు సారుప్యములోనికి మార్చబడుదువు. దినము వెంబడి దినము అధికముగా యేసువలె నీవు అవుటయే దేవుని గురి.

ఆరాధన మరియు ప్రార్థన నీ భయములు, విరక్తి, గాయములు మరియు సమస్యలు ప్రభువుకు లోపరచుటకు సహాయపడును. ఆరాధన మరియు ప్రార్థన దేవుడు మాత్రమే నీ ప్రతి పోరాటం యొక్క జవాబు అనియు. నీ స్వంత బలముతో నీ సమస్యలను పరిష్కరించుకొనవలేను గ్రహింపును కలుగజేయును.

నీవు నిజముగా దేవునిని తెలుసుకొనవలెనన్నా, ఆయన నీకు రూపాంతరము కలుగజేయవలెనన్నా ఆయనతో సన్నిహితమైన సహవాసము కలిగియుండు ఆకలియు. నీకును ఇతరులకును సంపూర్ణతలోనికి స్వస్థత పొందుటకై సహాయపడు ఆయన శక్తి అవసరమని గుర్తించవలెను. గనుక దేవుని ఆరాధించుచు ఆయనతో మాట్లాడుచుందుము.

## ఆరాధన అనగా నేమి?

ప్రతి మానవులోను ఆరాధన అను ఆకలిని దేవుడు ఉంచియున్నాడు. దేవుడు ఈ దాహమును నిజమైన ధ్యానము ఆయనపై అనగా ఒకే నిజమైన దేవుని వైపునకు ఉంచిన ఆయన వారిని తృప్తిపరచును.

వివిద సంఘ సంప్రదాయములలోను, సంస్కృతులలోను ఆరాధనను కనపరచు అసంఖ్యాకమైన మార్గములు కలవు. అయినను నిజదేవుని ఘనపరిచి క్రీస్తును కేంద్రముగా ఉంచుకొని ఆత్మ నడిపింపు ఆరాధన చేయుటకు కృతజ్ఞతభావము, ఆశ్చర్యము,

ద్యానము ఇమిడియున్నది. సులభముగా అర్దము చేసుకొనుటకు WORSHIP ఆరాధన అను రెండు పదముల కలయిక WORTH మరియు SHIP అను ఈ రెండు పదములు కావున నిజమైన ఆరాధన అనగా అక్షరాలా మన జీవితములలో ఆయన ఎనలేని అర్హత లేక WORTH విలువను చూపుట.

## ఆరాధన ఎందుకు?

దేవునికి ఏదో నీ ఆరాధన అవసరమై ఆరాధనను కోరుటలేదు. ఆయన మాత్రమే ఆరాధనకు పాత్రుడుగనుక ఆయనతో నిన్ను నీవు సన్నిహిత సహవాసములోనికి వెళ్ళు అవసరము కలదు గనుక నీవు ఆరాధించవలెను.

నీవు ప్రభువును ఆరాధించినపుడు నీకన్నా ఉన్నత జీవి కలడని నీవు గుర్తించుచున్నావు. సజీవుడైన దేవుడున్నాడనియు ఆయన నీ జీవితం మీద ప్రభువనియు నీవు గుర్తించెదవు కావున నీవు ఎదుర్కొను ప్రతి పరిస్థితులలోను విజయుమనకై ఆయన బలము వైపునకు ఆకర్షించునట్లు చేయును.

ఆరాధన ఈ లోక శ్రమలనుండీ నిన్ను పైకెత్తి ఆయన ఆత్మ మండలములోనికి ఉంచును. అచ్చట ప్రభువు ఆయన సన్నిధితో కమ్మరించి అన్ని పరిస్థితులను **ఆయన స్వాధీనపరచుకొనునని** రూఢిపరచును.

మునుపటికాలపు ఒక కీర్తన ఈ విధముగా చెప్పచున్నవి *“ఆహా ఏమిసహవాసము ఆహా ఏమి దైవిక సంతోషము, శాశ్వతమైన కరములలో అనుకొనుట”* నిజమైన ఆరాధన మన చింతలకు ప్రతిగా సజీవుడాన దేవునితో స్నేహముచేయు సన్నిహితమైన సంతోషము

ఇచ్చు సమాధానమైన స్థలమునకు తీసుకొని వచ్చును.

## నేను దేవుని ఏవిదముగా ఆరాధింతును

దేవునిని ఆరాధించుట, స్తుతించుట సంగీతమను పూర్వ పరము నుండి వచ్చునదైనను దేవునికి నిజమైన ఆరాధన అనేక విధానములలో వ్యక్తము చేయవచ్చును. దైవగ్రంధము ఈ విధముగా చెప్పుచున్నది (కీర్తన 98 : 4-6) "*వాయిద్యములతో, సంగీతము, పాడుట మరియు సంతోషముతో కేకలు వేయుట దేవునిని స్తుతించు టకు వ్యక్తపరుచు వివిద విధానములు. నీవు సంగీత కారుడవు అయితే వాయిద్యములతో దేవుని ఆరాధించుము.*" నీవు ఆయన కొరకు వాయిద్యములను ఉపయోగించు సామర్థ్యము, తలాంతుఇచ్చెను గనుక నీవు ఆయనకు మహిమయు, ఆరాధనయు ఇచ్చుచున్నావు ఈ విధముగా చేయునపుడు నీవును, దేవుడును కూడా ఆశీర్వదిం పబడుదురు.

నేను ఉపయోగించగలిగిన శ్రేష్టమైన "*వాయిద్యములు*" మన సొంత రెండు చెతులే (కీర్తన 47:1) "*సర్వజనులారా, చప్పట్లు కొట్టుడి జయధ్వనులతో దేవునిగూర్చి ఆర్భాటము చేయుడి.*" చప్పట్లు స్తుతిలో ఒక విధానము.

ప్రభువును ఆరాధించుటకు సూచనగా నీవు నీచేతులను పరలోకమునకు ఎత్తవచ్చును ( కీర్తన 147 : 2) "*యెహోవాయే యెరూషలేమును కట్టువాడు చెదరిన ఇశ్రాయేలీయులను పోగు చేయువాడు.*"దావీదు ఈ విధముగా చెప్పచున్నాడు. (కీర్తన 63:4) "*నా మంచము మీద నిన్ను జ్ఞాపకము చేసికొని రాత్రిజాముల యందు నిన్ను ధ్యానించును.*"

పాడుట ఆరాధనలో ఒక రూపమని చెప్ప అనేక వచనములు కలవు. ఈ ఒక్క వచనమే సాదునని 4 పర్యాయములు చెప్పచున్నవి. ( కీర్తన 47 : 6) " *దేవుని కీర్తించుడి కీర్తించుడి మన రాజును కీర్తించుడి కీర్తించుడి దేవుని సర్వభూమికి రాజై యున్నాడు*" ప్రభువుకు పాడుటకై ప్రసిద్ధి గాయకునిగా ఉండనవసరంలేదు. దేవుడు నీవు పాడుటను స్వరపేటిక నుండేగాక, నీహృదయములో నుండి పాడుటను దేవుడు చూచెను.

సంతోషముతో కేకలు కూడా ఆరాధనే దేవుని ప్రజలు. **కేకలు** వేసిరనుటకు దైవగ్రంధములో 30నకు పైనే వచనములు కలదు. ( కీర్తన 5 : 11) " *నిన్ను ఆశ్రయించువారందరు సంతోషించుదురు నీవే వారిని కాపాడుదువు గానుక వారు నిత్యము ఆనందధ్వని చేయుదురు*". ఈ విధముగా చెప్పచున్నది. (కీర్తన 32 : 11) " *నీతిమంతులారా, యెహోవానుబట్టి సంతోషించుడి ఉల్లసించుడి యథార్ధ హృదయులారా, మీరందరు ఆనందగానము చేయుడి. ఈ విధముగా చెప్పచున్నది.*" ( కీర్తన 47 : 1) " *సర్వజనులారా, చప్పట్లు కొట్టుడి జయధ్వనులతో దేవునిగూర్చి ఆరాభటము చేయుడి.*" ఈ విధముగా చెప్పచున్నది.

దేవునికి కేకలు వేయుట ఒకవేళ వినుటకు అసాధారణ మైనప్పటికి ఈ విధముగా తలంచెదము. ఒకవేళ ఏదైనా పాటలపోటీకి వెళ్లి మీ జట్టు వారు మైదానముతో ప్రవేశించిన వెంటనే సాదారణము గా నీవేమి చేతువు? కేకలు వేయుదువు గదా. ఒక వేళ నీ జట్టు మంచి ప్రతిభను చూపినా. ఆ పోటీని గెలిచెను నీవు పరవశించవా. విజయ మును చూచి కేకలు వేయవా ఆ మైదనమంతయు కరచారనమును కేకలతో నిండియుండును. సరే, దేవుడు నీ కొరకు ఒక గొప్ప

యుద్ధయును పోరాడి జయించెను. అందుచేతనే క్రైస్తవులు ఎందుకు వరవశముగా కేకలు వేసి సంతోషముతో దేవుని యొక్క విజయ మును చూతురో స్పష్టముగా గ్రహించగలము.

కొందరు ఆరాధించునపుడు ప్రభువు ఎదుట నాట్యము చేయుదురు ప్రభువు ఆత్మదావీదు రాజుపైకి వచ్చునప్పడు బైబిలు ఈ విధముగా చెప్పచున్నది ( 2సమూయేలు 6 : 14 ) *"యెహోవా మందసమును మోయువారు ఆరేసి యడుగులు సాగగా ఎద్దు ఒకటియు క్రొవ్విన దూడ ఒకటియు వధింపబడెను, దావీదు నారతో నేయబడిన ఏపోదును ధరించినవాడై శక్తికొలది యోహోవా సన్నిధిని నాట్యమాడుచుండెను."*

## అర్పణ ఆరాధనలో ఒక విధానము

ఒక ప్రత్యేక విధానములో దేవునిని ఆరాధించుటకు వస్తు పరమైన బహుమానములు ఇచ్చు ఆధిక్యత ఇవ్వబడెను. ఈ బహు మానములే *"దశమ భాగము"* అనగా దేవుడు మనకు ఇచ్చిన దానిలో 10% దేవునికి తిరిగి ఇచ్చుట.

దశమ భాగములను గూర్చి మలాకి 3 : 8-12లో ఈ విధము గా బోధించుచ్నుది.

*" మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము నీ యొద్ద దొంగిలితిమని మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణ ములను ఇయ్యక దొంగిలితిరి. ఈ జనులందరు నా యొద్ద దొంగిలిచు నేయున్నారు, మీరు శాపగ్రస్తులైయున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదివభాగమంతయూ మీరు నా మందిర*

*నిధిలోనికి తీసుకునిరండి; దీని చేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాక్యములను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగును నేను గద్దించెదను అవి మీ భూ పంటను నాశనము చేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలములను రాల్పక యుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అప్పడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురుగనుక అన్యజనులందరును మిమ్మును ధన్యుల ందురని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు."*

ఈ వాక్య భాగములో ఒక్కొక్క మెట్టుగా చెప్పచూ ఇది దేవుడిచ్చిన ఆజ్ఞ అని ప్రారంభించి, దానికి దేవుడు ఒక వాగ్ధానమును ఇచ్చి ఎవరైతే ప్రభువుకు విధేయలగుదురో వారికి ఆశీర్వదములు కలవు. దీనిని బట్టి ప్రజలు దశమ భాగములు ఇవ్వవలెనని, ఇవ్వనిచో **దొంగలని** చెప్పబడెను.

దేవునికి అతిప్రాముఖ్యమైనది మన హృదయవైఖరి. "నీవు నమ్ముచున్నావా" అనుటకు దశమ భాగములు దేవుడు ఏర్పరచిన మార్గము దేవుని దృష్టిలో నుండి మనము చూచినప్పడు మనకు కలిగిన యావత్తు ఆయన వలనే అని గ్రహింతును. దశమ బాగమునిచ్చుట ఈ విధముగా చేయుట ద్వారా దేవుడు నీకు సమకూర్చిన దానికై కృతజ్ఞాతలను చూపుట. ఇంతవరకు దేవునికి పదియవవంతు ఆధాయము లేదని మీరు తలంచుచున్న ఎడల విశ్వాసములో పెరుగుటకు ఇది ఒక అవకాశము. దేవుడు నీ ధనమునకు అర్హుడు మాత్రమే గాక అది నీవు చెల్లించకున్న ఎడల అది దొంగలించుటయే.

మలాకి లోని అద్భుతమైన బలమైన వాగ్దానములను మరిచిపో కుడి. మీ దశమ భాగములు తెచ్చుట ద్వారా దేవునిని ఘనపరిచి నప్పడు, నీకు ఆయనపై ఉంచిన నమ్మకము ఆశీర్వదించును. దేవుడు నమ్మదగిన వాడు ఆయన తప్పక నీ విధేయతను ఘన పరచును.

## మందిరపు నిధి అనగా నేమి?

దశమ భాగములను *"మందిరపు నిధి"*లోని తీసుకొని రావలెనని మలాకి గ్రంధములో హెచ్చరింపబడినది. మందిరపు నిది అనుదాని గూర్చి అనేక వాదోపవాదములు కలవు. మందిరపు నిధి అనగా ప్రజల అవసరములను తీర్చుటకై సమకూర్చు స్థలమని నేను నమ్ముచున్నాను, ఒక మనిషి మందిరపునిధి లోనికి తన దశమ భాగము తీసుకొని వచ్చి దేవుని ఘనపరచినప్పడు వారి పంటను ఆశీర్వదించెదనని దేవుడు వాగ్ధానము చేసెను. "పంట" అనగా నీకుటుంబము లేక నీ వ్యాపారమో లేక నీ ఉద్యోగమో. దేవుడు నమ్మదగిన దేవుడు గనుక నీవు విధేయత చూపిన ఆయన నిన్ను ఆశీర్వదించునని జ్ఞాపకముంచుకొనుము.

దీని సమాంతర మార్గము, మన ఆత్మీయ మందిర నిధి, మన సంఘము, లేక మన పరిచర్య అని నేను నమ్ముచున్నాను ఇది మనజీవితమునకు తగిన ఆత్మీయ పోషణ ఇచ్చును.

అపోస్తలుడైన పౌలు కొరంథీ సంఘమునకు ఈ విధముగా చెప్పచున్నాడు. ( 1 కొరంథీ 9 : 11) " *మీ కొరకు ఆత్మసంబంధమైనవి మేము విత్తియుండగా మీవలన శరీర సంబంధమైన ఫలములు కోసికొనుట గొప్ప కార్యమా?*" కొరంథీ సంఘవిశ్వాసులు గొప్ప వస్తుపర

సంపద కలిగిన వారైనను. ఆత్మీయ పెట్టుబడి పై కచ్చితమైన విలువ కొరకు స్థానము ఇవ్వలేదు.

నీవు ప్రభువులో పెరిగినప్పడు క్రీస్తులో నీవు ఎదుగుటకు సహాయపడుచున్న పరిచర్యలను గూర్చిన వివేచన కొరకు మరియు ఈ "*మందిరపు నిధులలో*" ఏ విధముగా విత్తవలెనని ఆయనను అడుగుము.

## విత్తనము విత్తుట

దశమ భాగమును గూర్చి పాతనిబంధనలో మాత్రమే చర్చింప బడినది గనుక ఆ కాలము కొరకే దేవుడు దానిని ఉద్ధేశించె నని అనుకోకూడదు. లేదు, ఈ నాటికి ఆయన ప్రజలయొద్ద నుండీ దశమభాగములను అడుగుచున్నాడు.

అనేకమంది క్రైస్తవులు దశమ భాగములను గూర్చి, ఇది పాతనిబంధన (ధర్మశాస్త్రము)లో బోధింపబడినది గనుక ఈనాడు 10% ఇవ్వవలసిన అవసరము లేదను అబద్దమును నమ్ముదురు. అది మాత్రమే గాక మనము నూతన నిబంధన అనగా కృపా కాలములో జీవించుచున్నాయు గనుక దశమ భాగముల సూత్రమును ఘనపరచ అవసరంలేదని వాదించెదరు.

ఈ పుస్తకములో ఇచ్చుట పొందుకొనుట, విత్తుకాలము కోతకాలము వలన దేవుని నిబంధన వాగ్దానములలో జీవించుచు ఆయన సంకల్పములో నీవు వృద్ధిచెందుటకైన దేవుని ఈ అద్భుతమైన సూత్రములను గూర్చి నీతో పంచుకొనుటకు ఇష్టపడుచున్నాను. అయితే ఇప్పడు ఈ "విత్తనము"ను నీ హృదయములో విడువ నీయుడి. తదుపరి నీకు నీవే క్రొత్త పాత నిబంధనలోని దేవుని

వాక్యములో ఇచ్చుటను గూర్చి దశమ భాగములను గూర్చిన సూత్రములను పరిలించవచ్చును.

నీవు గ్రహించుటకు కొన్ని ఉదాహరణలు :

- పాత నిబంధనలోని మొదటి అధ్యాయములలో దేవుడు మోషేకు ధర్మశాస్త్ర ఇవ్వకమునుపే ఆ కాలపు ప్రధాన యాజకుడైన మెల్కీసెదెకునకు అబ్రహాము తన దశమ భాగము ఇచ్చెను. (ఆది 14:17-20)
- ఈ భూమిని మరల జలప్రళయముతో ఇక ఎన్నడూ నాశన ము చెయ్యనని నోవాహుతో దేవుడు నిబంధన ఏర్పరచుకొని నప్పుడు "*భూమి నిలచియున్నంతకాలము విత్తుకాలము కోయుకాలము*" ఆగిపోదు ( ఆది 8 : 22) అని దేవుడు వాగ్ధానము చేసెను కావున విత్తనములు విత్తుట వలన పంట కోత నిశ్చయముని దేవుడు ప్రకటించెను.
- తరువాత నిర్గమ కాండములో సీనాయి పర్వతము మీద మోషేకు ధర్మశాస్త్రమును ఇచ్చినప్పుడు దేవుని ప్రజల కొరకు దశమ భాగముఅను సూత్రమును ఒక ఆజ్ఞగా స్థిరపరచబడెను.
- తరువాత క్రొత్తనిబంధనలో ఇచ్చుటను గూర్చి మరియు విత్తుట కోయుటను గూర్చిన సూత్రమును పౌలు రూఢి పరచుచు ఈ విధముగా వ్రాసెను. (2 కొరింథీ 9 : 6-8) "*కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణుగుకొన కయు*

*బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయ ములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను, దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపను విస్తరింప చేయగలడు."*

దేవుడు తన వాక్య ఆరంభములోనే దశమ భాగము, విత్తుకాలము మరియు కోతకాలమును గూర్చిన సూత్రమును స్థిరపరచి ఈ సూత్రములను పాత క్రొత్త నిబంధనలంతటిలోను కొనసాగించెను. ప్రభువు నీకిచ్చిన దానిలో కనీసము 10% శాతము ప్రభువుకు తిరిగి ఇచ్చిన నీవిచ్చిన బహుమానము దేవుని రాజ్యములో విత్తుచున్న ఒక విత్తనము "విత్తనము"గా అగుచున్నది. దేవుడు అప్పడు విత్తనమును తీసుకొని దానిని ఉపయోగించి నీ జీవితమును, ఇతరుల జీవితమును ఆశీర్వదించుటకు ఒక పంటగా దానిని చేయును. ప్రభువు నిన్నునూ నీ వనరులను ఆయన పనికై ఉపయోగి ంచుకొనుటకు ఇష్టపడుచున్నాడు. కావున దేవునితో పాలిభాగస్తులై యుండుట ఎంతో గొప్పభాగ్యము.

దేవునికి నీ దశమ భాగములను అయిష్టము గాను, సణుగు కొనుచునూ ఇవ్వకుము ఆయన నిన్ను ఆశీర్వదించిన దానిలో నీవు ఆయనకు తిరిగిఇచ్చుట తిరిగిఇచ్చుట ఆయన పట్ల నిజముగా విస్తరింపబడిన నీ ఆరాధన ప్రేమయైయున్నది.

*"సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను,*

***దేవుడు ఉత్సాహముగా ఉచ్చువానిని ప్రేమించును."*** 2 కొరింథీ 9 :7 లో ఆయన చెప్పినది జ్ఞాపకముంచుకొనుము.

ఇచ్చుటలో ఈ ఉద్దేశ్యములు నీ హృదయమును పరీక్షించు కొనుము. నీ దశమ భాగములు ద్వారా దేవుని ఘనపరిచి విధేయత చూపుటకు నీవు ఎన్నుకొనినచో నూతన మరియు పరవశమైన మార్గములలో ఆయన సమకూర్చు వాటిని మరియు దేవుని ఆశీర్వములను నీవు అనుభవించుట మొదలు పెట్టుదువు.

## అర్పణలు

దశమ భాగములు అర్పణలు రెండూనూ వ్యత్యాసమైనవి. దశమ భాగములు తరువాత నీవు అర్పించునవి అర్పణలు (కానుకలు) అగును. దేవునికి నీవు ప్రత్యేక అర్పణను ఇచ్చినప్పడు అది ఒక బహు మానము దానికి ఒక ఖర్చు అవునని గ్రహించవలెను. అందువలననే అర్పణతో కూడినదై ఉండును.

దీని గూర్చిన ఉదాహరణ (2 సమూయేలు 2 : 24)లో కన బడును, దావీదు రాజు చేసిన పాపమును బట్టి ఇశ్రాయేలు దేశము మీదకు తెగులును తీసుకొని వచ్చెను. తరువాత దావీదు పశ్చాత్తాప పడెను. అప్పడు దేవుని ప్రవక్త దావీదు యొద్దకు వచ్చి అరౌనా అను అను వ్యక్తి యొక్క కళ్ళములో బలిపీఠమును కట్టుమని హెచ్చరించెను. కనుక దావీదు వెళ్ళి అరౌనా యొక్క కళ్ళము బలిపీఠము కట్టుట కొరకు ఆ స్థలమును కొనుటకు వెళ్ళెను అరౌనా బలిపీటము కట్టుటకు అవసరమైన దానినంతటిని తీసుకొని బలి అర్పించుమని రాజునకు చెప్పెను. అరౌనా దావీదు ఎదుట సాగిలపడి దావీదు బలిఅర్పించుటకు అవసరమైన వాటిన్నింటిని సమర్పించెను. అయితే దావీదు

*"వెలఇయ్యక నేను తీసుకొనిన దానిని నా దేవుడైన యెహోవాకు దహనబలిగా అర్పించమనెను."* 24వ వచనం అప్పడు దావీదు దానికి వెలనిచ్చి, అప్పడు దేవునికి బలి అర్పించెను.

అర్థరహితమైన లేక వెలలేని నీ ఆరాధన యొక్క అర్పణలు నిజమైన ఆరాధన కాదు. నీవు దేవునికి అర్పణ ఇచ్చినప్పడు అది నీకు విశేషమైనది గాను, వెలగలిగినదిగాను, ప్రాముఖ్యమైనది గాను, అర్థసహితముగాను ఉండవలెను. దశమ బాగములు లేక నీవిచ్చు అర్పణలు మరియు నీవు అర్పించు సమయమునకు కూడా ఇది నిజము. నీసమయము నీకు ప్రశస్తమైనదని దేవునికి తెలియును. నీ దినములోని ప్రశస్తమైన సమయము తీసుకొని ఆరాధనలో నీవు ఆయనను జ్ఞాపకముంచుకొనినప్పడు నిన్ను ఆశీర్వదించుట మాత్రమే గాక, నీకింకనూ అధిక సమయము బహుకరించును. ఆయన ఇది ఏవిధముగా చేయును అనునది ఒక మర్మము. దేవునితో ఇంతవరకు నాకు కలిగిన సంబంధములో ఆయనతో నాకు గల అసంఖ్యాకమైన వ్యక్తిగత అనుభవముల ద్వారా ఇది నిజమని నాకు తెలియును.

## 24/7 దేవుని ఆరాధించుట

దేవుని ఆరాధించుట అనునది సంఘమునకు మాత్రమే వర్తించునది కాదు. అయితే ఆరాధన అనునది ఒక వైఖరి, వార మంతట నీ హృదయములో నీవు మోయునది ఆరాధన. నీ దయ నందిన జీవితములో దినమంతట ప్రభువును సాటిలేని విధానములో స్తుతింపవచ్చును. ఈ విధముగా ప్రతి గడియలోను ప్రభువుతో కలుపబడుటను *"క్రీస్తుతో నడచుట"* అని అనుచున్నాము. (కొలొస్సి 3 : 17) *" మాటచేతగాని క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన*

*యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి.”*

నీవు ఇంటిపనిలో ఉన్నా, బడిలో ఉన్నా, వ్యాపార సంబధమైన పనులలో ఉన్నా నీవు ఏపని చేయుచున్నను నీవు చేయదగినంత శ్రేష్ఠముగా చేసి దేవుని శక్తితో దానిని సాధించగలనని గ్రహించుము. ఆవిధముగా చేసినప్పడు నీవు నిజముగా దేవుని ఆరాధించి దేవునికి మహిమనిచ్చి ఆయన ఆశీర్వాదములను, బహుమానమును పొందుదువు.

దేవుని వాక్యము ఈ విధముగా చేప్పచున్నది. (అ.పో.కా 17 : 28) *“మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము. ఉనికి కలిగియున్నాము. అటువలె మన మాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పచున్నారు.’* మనము ఏమిచేయు చున్నాను ఆత్మానుసారముగా చేయవలెను మరియు ప్రభువును ఆరాధించుటకు సజీవ పాత్రలమని గుర్తించవలెను.

దేవుడు నిన్ను ప్రేమించు యాజమాననియు, నీ బోధకుడని యు తలంచినపుడు నీ పనిని శ్రేష్ఠముగా చేయుటకు పూను కొందువు. నీ పనిలో దేవునిని ఘనపరచుటకై నీవు ప్రయాసపడిన నీ జీవితములో హెచ్చరింపబడుటయు ఆశీర్వదింపబడుటయు చూతువు. (సామె 16 : 3). *“ నీ పనుల భారము యెహోవామీద నుంచుము అప్పడు నీ ఉద్దేశములు సఫలమగును.”*

## ప్రార్థన

ఆరాధన వలె ప్రార్థన కూడా పిరికిగా ఎదుర్కొనునది కాదు. ప్రార్థన అనగా దేవునితో సహజ సంభాషణ అనగా ఒక సన్నిహిత

స్నేహితునితో మాట్లాడునట్లుగా ఆయనతో మాట్లాడుట ప్రభువును ఆరాధించుటకు పలు మార్గములు కలిగియున్నట్లే ప్రార్థనకు ఏదోఒక్క మార్గము మాత్రమే లేదని గ్రహించవలెను. వాస్తవమునకు వివిద కారణములతో వివిద విధానములలో ప్రార్థించిన వ్యక్తుల సంభవ ములు దైవగ్రంథములలో అనేకముకలవు. వాస్తవమునకు ఈ దినమున ప్రజలకు గల సామాన్య పటము ఏదనగా మోకరించి, చేతులుజోడించి, తలవంచి, కళ్లుమూసుకొనుట ఏది ఏమైనప్పటికి ఏ విదముగా ప్రార్థించవలెను అనుటకు అనేక ఉదాహరణలు దైవగ్రంథమిచ్చుచున్నది.

## ప్రార్థన గూర్చి దైవగ్రంథములోని ఉదాహరణలు

దానియేలు తన గృహములోని మేడగదిలో మోకరించి దినమునకు ముమ్మారు ప్రార్థించి నట్లుగా దైవగ్రంథం చెప్పచున్నది. అదియూ గాక దానియేలు ప్రార్దించునపుడు దేవునికి కృతజ్ఞతలను చెల్లించి ఆయనను సహాయము అడిగినట్టునూ చెప్పచున్నది. ( దానియేలు 6 :10-11) దానియేలు తన జీవితములో ఏదో ఒక ప్రత్యేకమైన అక్కర కొరకు, సహాయము అవసరపడినప్పడు కృతజ్ఞత కలిగిన హృదయముతో దేవునిని మొదట చేరుకొనెను. కృతజ్ఞత చెల్లించకుండా దేవుని యొద్దనుండి ఏదియూ అడుగలేదు.

దేవుని యొదుట అబ్రహాము సాగిలపడినట్లుగా (ఆది17 :3) *“ దేవుడతనితో మాటలాడి ఇదిగో నేను నియమించిన నా నిబంధన నీతో చేసియున్నాను.”* చెప్పచున్నది. సంపూర్ణ వినయము మరియు భయభక్తులతో అబ్రహాము దేవుని యొద్దకు వచ్చెను.

(మార్కు 11:25)లో యేసు తన శిష్యులకు ఈలాగుచెప్పెను.

*"అందుచేత ప్రార్థనచేయునప్పడు మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పడు అవి మీకు కలుగునని మీతో చెప్పచున్నాను. మీకు ఒకని మీద విరోధమేమైనను కలిగియున్న యెడల,* ***మీరు నిలువబడి ప్రార్థనచేయునప్పడెల్ల*** *వాని క్షమించుడి. అప్పడు పరలోక మందున్న మీ తండ్రియు మీ పాపములను క్షమించును."* ఆ విధముగా విశ్వాసముతో దేవుని నమ్మి **నిలువుడని** యేసు తన అనుచరులతో చెప్పెను.

మరొక పర్యాయము యేసు తన కన్నులను పరలోకము వైపునకు ఎత్తి కండ్లు తెరచియే తన తండ్రికి ప్రార్థించెను. (యోహాను 11:41)

హన్నా ప్రాతనిబంధనలోని దైవ వనిత ఆలయమునకు వెళ్లి ప్రార్థించునపుడు లేఖనములు ఆమెను గూర్చి ఈ విధముగా చెప్పచున్నవి ( 1 సమూయేలు 1 : 13) *"ఆమె పెదవులు మాత్రము కదలుచుండి ఆమె స్వరము వినబడక యుండెను గనుక ఏలీ ఆమె మత్తురాలై యున్న దనుకొని హన్నా ఆది కాదు, నా యేలినవాడా."* బిడ్డకొరకై ఆమెచేసిన ప్రార్థనకు తన హృదయ నిజాయితీని బట్టి దేవుడు జవాబు ఇచ్చెను గాని ఆమె ప్రార్థించిన భంగిమనుబట్టి కాదు.

ఏది ఏమైనను (కీర్తన 142:1) "***నేను ఎలుగెత్తి యెహోవాకు మొరలిడుచున్నాను.*** *ఎలుగెత్తి యెహోవాను బతిమాలుకొను చున్నాను."* లో దావీదు ఈ విధముగా వ్రాసెను.

ప్రార్థించుటకు ఇదియే సరైన విధానమనియూ, లేక ఇది తప్పడు విధానమనియూ ఏమీలేదు. నీవు నిలబడవచ్చు లేక మోకరించవచ్చు. కండ్లు మూయవచ్చును, తెరువవచ్చును, గట్టి శబ్ధముతో దేవునితో మాట్లడవచ్చును, లేక హృదయములో

నిశబ్ధముగాను మాట్లాడువచ్చును. ప్రార్థన నీ సంప్రదాయములో లేక భంగిమలో లేక అలవాటు ప్రార్థనలో కాక నీకునూ నీ హృదయము నకూ సౌకర్యమైన విదానముగా నుండవలెను.

## కావున దేవునితో ఏమి చెప్పదువు?

నీవు ప్రార్థించునప్పడు నీవెంతగా ఆయనను ప్రేమించు చున్నావో ఆయనకు చెప్పి ఆయన నీ కొరకు చేసిన అంతటి కొరకు కృతజ్ఞత చెల్లించుము. ఆయనను అరాధించుము. ( కీర్తన 100:4) " *కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములో ప్రవేశించుడి కీర్తనలు పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి*" ఈ విధముగా చెప్పచున్నది. నిన్ను ఘనపరిచిన దానిని బట్టి ఆయనకు వందనములు చెల్లించుము ఆయన మాత్రమే స్తుతి ఘనతలకు పాత్రుడు.

ఏ విధముగా స్తుతించవలెనని మీకు తెలియనప్పడు నీ ప్రార్థనకు సహాయపడు అనేక కీర్తనలు కలవు. అవి గొప్ప స్తుతి తో కూడిన ప్రార్థనలు గల కీర్తనలు ఉదా: కీర్తన 103 సుందరమైన భావము కలబరచు స్తుతి. ఎందుకనగా కీర్తనాకారుడు తన బిడ్డలకు చేయు అనేక కార్యములను గుర్తించియున్నాడు.

నీవు ప్రార్థించునప్పడు నీ పాపతలంపులను వైఖరిని, మాట లను, క్రియలను క్షమించమని ప్రభువును అడుగవలెను. నీవు చేసిన తప్పను కచ్చితముగా ఒప్పకొనిన ఆయన నీ యొదుట సంతోషముతో నిలచి క్షమించెనను నిశ్చయత కలుగును. (1 యోహాను 1:9) "*మన పాపములను మనము ఒప్పకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన*

*పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.*" లో అపోస్తులుడైన యోహాను ఈ విధముగా వ్రాసెను.

(మత్తయి 6:14) లో యేసు బోధలలోని ప్రార్థన అను అంశముతో మనకు వ్యతిరేఖముగా పాపము చేసిన వారిని క్షమించ మని ఆజ్ఞాపించెను. క్రీస్తును ప్రతిబింభింప గొప్పమార్గములలో ఒకటి ఇతరుల పట్ల కనికర హృదయమును, దయను అవలంభించు కొనుటయే.

మనలోని ఒప్పకొనని పాపము ద్వారా సాతానుడు మన సమాధానమును దొంగలించుటకు మనలను అవమానపరచు అతడి దురాశను గూర్చి జాగ్రత్తపడుడి. దేవుడు నిన్ను శిక్షించుటకులేడు ఒప్పదల ప్రార్థనల ద్వారా నీ సొంత పాపముల క్షమాపణ అడిగి మరియు ఇతరులను క్షమించుటకై ఆహ్వానించుచున్నాడు. నీవు యేసును ధైర్యముగా సంధించినపుడు ఆయన నీ ఉత్తరవాదిగా నీవు క్షమాపన పొంది తండ్రితో మరల పవిత్రమైన సహవాసమును సమకూర్చు అనుభవము పొంది నీ రక్షణను ప్రజ్వలించునట్లు చేయును. ఆమెన్!

## విశ్వాసముతో ప్రార్థించుట అవశ్యము!

నీ జీవితమునకు మార్గము మరియు నడిపింపు అవసరమైన చో దేవుని అడుగుము (యాకోబు 1:5-8)లో విశ్వాస ఆత్మను గూర్చిన దేవుని జ్ఞానము వెదుకుమని ప్రోత్సాహించబడుచున్నారు:

> *"మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను, అప్పడది అతనికి అనుగ్రహింప బడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ*

*దయ చేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. సందేహించు వాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్రతరంగమును పోలియుండును. అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువువలన తనకేమైనను దొరుకునని తలంచుకొనరాదు."* నీవు అడిగినప్పడు దేవుడు నీకు జ్ఞానమిచ్చును కావున నీవు చేయవలసినది ఆయనను నమ్ముటయే.

(హెబ్రీ 11:6)లో ఎవరైనను దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, ఆయనను వెదకు వారికి ఫలము దయ చేయుననియు చెప్పబడియున్నది. నీ జీవితములో ఒక అవసరమున్న అది నీ కుటుంబముగాని, నీ ఆర్ధిక స్థితులు గాని లేక ఆరోగ్యము కాని అది దేవుని యెదుట ఉంచుము. ఎందుకనగా దైవగ్రంథము **దేనిని గూర్చి** చింతపడకని చెప్పచున్నది. (ఫిలిప్పి 4 : 6-7) " *దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా ఈ విన్న పములు దేవునికి తెలియజేయుడి. అప్పడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములను మీ తలంపుల కును కావలి యుండును."*

ప్రార్థనలలో నిలకడగా ఉండుము. ఎందుకనగా నీవు నిలకడగా ఉండిన దేవుడు ఫలమును దయచేయును. (కీర్తన 55:17) " *సాయంకాలమున ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱ్ఱపెట్టుకొందును ఆయన నా ప్రార్థన నాల కించును"* ఈ విధముగా చెప్పచున్నది. విడిచిపెట్టవద్దు నిలకడగా

ప్రార్థించుము. (యోహాను 15:16)లో దేవుడు నీ తీర్మానమును గౌరవించును. నీవు ద్వారమును తట్టకుండా ద్వారము తెరువబడుట ఎదురుచూడలేవు. ( మత్తయి 7 :7-8) "*అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును,. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.*" అని యేసు ప్రోత్సహించెను. నిలకడైన ప్రార్థన దేవునికి నీ అంతరంగములో నున్న ఆకలిని వ్యక్తపరచి ఆయన నీ మొరను ఆలకించునను ధైర్యమును పెంచుకొనగల ఒక ఆవకాశము.

నీ దినమును గూర్చి నీ రక్షకునితో పంచుకొని నీ అంతరంగ భావమును, నీ అవసరమునూ తెలియజేయును ఆయన అవసరముకై ఎదురు చుచుచున్న నీ ప్రియుల కొరకు, స్నేహితుల కొరకు, తోటిపనివారికొరకు, నీ పైనను ఈ దేశముపైనను ఉన్న అధికారుల కొరకు, మరియు నీ శత్రువుల కొరకును ప్రార్థించుము ఆయన బిడ్డగా నీ నుండీ వినుటకు దేవుడు ఇష్టపడును మరియు ఆయన నీతో మాట్లాడుటకును మరియు నీ హృదయ అక్కరలను తెలిసికొనుటకును ఇష్టపడుచున్నాడు.

నేను తరచూ ప్రార్థనను ఈ విధముగా చిత్రించుకొందును: ఆయన ఒడిలోనికి ప్రాకుచూ ఆయన ప్రేమగల కౌగిలిలోనికి చేరి నా హృదయములో ఉన్నదానిని నిజముగాను, యదార్థముగాను నా పరలోకపు తండ్రికి చెప్పట.

దేవునితో సమయము గడుపుట, ఆయనను ఆరాధించుట, మరియు ఆయనతో మాట్లాడుట ఒక నూతన విశ్వాసిగా నీవు చేయగల అతిముఖ్యమైన కార్యములు. ఈ విధముగా ఆయనతో సన్నిహితమైన పరిపక్వత చెందిన సంబంధములోనికి వృద్ధి అగుదువు.

వాస్తవమునకు నిత్యత్వమంతటిలోను మనము చేయగలిగిన సంతోషకరమైన పని.

దేవునితో నీవు గడుపు ధ్యాన సమయములో **ఏ ఆటంకములను** రానియ్యకుము. ఆయనను ఆరాధించుటకును, ప్రార్థించుటకును ఆయన సన్నిధిలోనికి వచ్చుటకు తీర్మానించుకొనుము. ఆయన కుమారుడును, నీ ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు సారూప్యములోనికి రూపాంతరము చెందవలెనని నిర్ణయించుకొనుము. ఈ విధముగా నిలకడైన ఆయన మార్గములను ఎన్నుకొనుట ద్వారా నీ జీవితము ఆశీర్వదించబడును.

## అధ్యాయము - 8

# వీటిలో పాలుపంచు కొనుము!

దైవగ్రంధమును చదివి
ప్రభువును ఆరాధించి
మరియు ప్రార్థించుట
నీ ఆత్మను పోషించి
యేసుక్రీస్తుతో నీ వ్యక్తిగత
సహవాసమును బలపరచుకొని
అతి సామాన్యమైన
అనుచరణాత్మకమైన
మార్గములు.
వీటన్నిటిని నీ స్వంతముగా
నీవు చేయగలవు. కాని నీవు
ఒంటరిగా నిలబడుట
సులభముకాదు, ఆరోగ్యమైనది
కాదని దేవునికి తెలుసు గనుక
ఆయన నిన్ను ఆదుకొనుటకు
ఇష్టపడుచున్నాడు.

వాస్తవమునకు, మనము ఇతర విశ్వాసులతోను సహవాసము కలిగి **జీవించవలెనని మనలను దేవుడు చేసెను.** అందువలననే నీవు నేర్చుకొని నీవు విశ్వసించు అదే విధానములో ఉన్న ఇతర క్రైస్తవులత బిపెరుగుటకు అనుగుణమైన సంఘములను కనుగొనుట ఎంతో ప్రాముఖ్యమైనది. శిష్యత్వము, కాపుదల, ప్రోత్సాహము మరియు శ్రద్ధ విశ్వాసుసు అను శరీరముతో సహవాసము ద్వారా కనుగొనగలము.

నీవు క్రీస్తును అనుసరించుటకు ఇప్పడే తీర్మనించుకొంటివి గనుక అనేక మంది క్రైస్తన స్నేహితులు అందకపోవుట సహజమే. క్రీస్తును సేవించుటకై నీవు తీసుకొనిన తీర్మాణము నీ కుటుంబము స్పంధించుదానిపై ఆదారపడియుండును గనుక నీవు మాత్రమే ఈ లోకములో క్రైస్తవవ్యుడవేమో అను తలంపుకలుగును. ఒకవేళ ఈ విధముగానున్ననూ అధైర్యపడకుము ఈ లోకము కోట్లకొలది విశ్వాసులతో నిండియున్నది. ఈ కారణమును బట్టియే సంఘము నకు వెళ్ళుట ద్వారా నీవు ప్రోత్సాహించబడుదువు. దేవుని ప్రేమించు నీవంటి అనేకమంది సంఘ ఆవరణలోనికి ప్రవేశించినపుడు కొన్ని పర్యాయములు చిన్నపరలోక అనుభవములు పొంగిపోరలు సంతోషమును చూచెదవు.

## సంఘమునకు వెళ్ళుట ఎందుక?

పాతనిబంధనలో ప్రజలు *"విశ్రాంతి దినమును ఆచరించి దానిని పరిశుద్దముగా ఉంచవలెనని"* (నిర్గమ 20:8) దేవుని ప్రజలు హెచ్చరింపబడిరి. ఈ సబ్బాతు దినము ఆరాధన మరియు విశ్రాంతి దినము. సంఘము మనకు ఎంత ప్రాముఖ్యమైనదని దేవునికి తెలియును గనుక ఆయన వాక్యమునకు చెవియొగ్గదని జ్ఞాపకము చేయుచున్నాడు.

(రోమా 10:17) లో "*విశ్వాసము వినుటవలనను దేవుని వాక్యము వినుట వలనను కలుగును*" అని చెప్పబడెను. దేవుని వాక్యమును ఎక్కడ వినగలవు? స్పష్టగా కనబడుస్థలము నీ స్నేహితుడు. నీ సంఘకాపరి నోటి నుండి వినపడు సంఘము అను స్థలము నుండియే. దేవుడు అనేకులకు వరముచ్చి, పిలుచుకొని సంఘముల లో నాయకత్వము వహించుటకు అభిషేకించెను. వారే నిన్ను బలపరచి, మార్గము చూపి, దేవును బోధలు, మరియు ఆయన వాక్యముతో నింపుటకు సహయబడుదురు.

హెబ్రీ 10:25 లో సమాజముగా కుడుట మానక "*ఒకనినొకడు హెచ్చరించుకొనుడి*" అని దేవుని యొక్క వ్యాయము చెప్పచున్నది. యేసుపట్ల ఒకే విధమైన ప్రేమను, అప్యాయతను చూపు ప్రజలతో సహవాసము ద్వారా ప్రోత్సాహించబడి వారితోను ఆయనతోను కలుపబడియుండుట దేవునికి ఇష్టము.

బలమును ప్రోత్సాహమును ఇచ్చుటతో పాటు స్థానిక సంఘముతో పాల్గోనుట ద్వారా దేవుని యొక్క వాక్య బోధతో సమా నముగా సంగీతముతోను, పాటలతోను దేవుని ఆరాధించు అవకా శము కలుగును. దైవగ్రంధము ఈ విధముగా చెప్పచున్నది. (కీర్తన 22:3) "*నీవు ఇశ్రాయేలు చేయుస్తోత్రముల మీద ఆసీనుడవై యున్నావు.*" మరియు ఇతర విశ్వాసులతో ఆరాధించు సమయము మనలను ఉత్తేజపరచి మరియు ఆయన సన్నిధి పరిశుద్ద ఆవరణమంతట నింపబడుట ద్వారా కలుగు సంతోషము చూడగలము. అందుచేతనే యేసు ఈ విధముగా చెప్పెను. (మత్తయి 18:20) "*ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను.*" అనేక సంఘములలో

ప్రతివారము ప్రభువును స్తుతించుటకై కూడుకొను క్రైస్తవులను ద్వారా దేవుని మధురమైన సన్నిధికి ఆహ్వానమైయున్నది.

అనేక సంఘములలో సండే స్కూల్ తరగతులు జరుగును ఒకవేళ నీవు చిన్న బిడ్డగా తరగతులలో పాల్గొనినను అది చిన్నపిల్లలకు మాత్రమేకాదు. ఈ తరగతులు, బైబిల్ పఠనము, చిన్ని సహవాస కూడికలు నిజముగా దేవుని వాక్యమును గూర్చి గ్రహింపు జ్ఞానముతో బలపడుటకైన సమయము. వీటిలో నీవు పరిపక్వత చెందిన క్రైస్తవులను పశ్నించి నీవు పఠించిన వాటిని గూర్చి వారియొద్ద నుండీ తెలుసుకొని దాని ద్వారా సంతోషించెదవు.

స్థానిక సంఘమును కనుగొనుట ద్వారా నీ సమయము, తలాంతులు, నిధుల ద్వారా నీవు దేవునిని సేవించుట కొరకైన ఒక స్థలముగా ఉండును. నీ సంఘమునకు ఒక గొప్ప సహాయముగా నుండుటకు దేవుడు నీకు సామర్థ్యము ఇచ్చుచున్నాడు. నీ పరిచర్యను వాటి ద్వారా చేయుటకు అనేక తరునములు నిశ్చయముగా కలిసియుందువు. నీ సంఘము నీ కుటుంబమునకు క్రొత్తగా కలుపబడిన ఒకటి ఎందుకనగా వారుందరు క్రీస్తులో నీ సహోదరి సహోదరులు. నీవు అధికముగా అనుభవించు లేక వరమును పొందియున్న వాటిలో ఇతరులు నీ సహాయమును కోరినా వారితో ఏ విధముగా పాలుపంచుకొనవలెనని ప్రభువును అడిగి ప్రార్థించుము.

రోమాలో ఉన్న సంఘమునకు అపోస్తలుడైన పౌలు ఈ విధముగా చెప్పచున్నాడు. రోమా (12:4-6). " *ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉన్నదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో*

*ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవము లమై యున్నాము.”* దేవుడు నీకు అద్భుతమైన వరములు ఇచ్చి యున్నాడు మరియు వాటిని ఆయన మహిమార్ధమై నీవు ఉపయోగించినపుడు ఆయన సంతోషించును. క్రీస్తు శరీరమునకు మనమందరము మన వరములను ఉపయోగించిన మన సంఘము ఎంతో ఆరోగ్యముగా నుండును.

ఒక పియానో ఉపయోగించకుండా ఉంచివేసిన అది ఒక వస్తువుగా మాత్రమే మిగిలిపోవును. అయితే దానిని ఉపయోగించి నపుడు ఆపాట యొక్క సంతోషమును బయటకు తీసుకొని వచ్చును. నీ జీవితము ద్వారా దేవుడు *“తన మధుర సంగీతమును”* పలికించ నిమ్ము. నీవు సేవించగలిగిన మార్గములను చూపుమని దేవునిని అడిగి ప్రార్థించుము.

## ఏవిధముగా నేను సంఘమును ఎన్నుకొనగలను?

ఒకవేళ నీలో నీవు “నేను ఏ సంఘమునకు వెళ్ళవలెనని” అనుకొనుచున్నావేమో. ఈనాడు అనేక సంఘములు అనేకమైన “లేబుల్ల”తో ఉన్నవి. అయితే వీటిలో ఏది సరియైనది? కొన్ని సంఘ ములు ఒక విధానమును విశ్వసిస్తే ఇతరులు మరొక విధానమును నమ్ముచున్నారు. గనుక ఏ విధముగా కనుగొనవలెను.

నీవు ఆరాధించి సేవించుటకు ఏ సంఘమునకు వెళ్లవలెనని దేవుడు తలంచుచున్నాడో దానికే నడిపించమని ప్రభువును అడుగుము.

ప్రార్థించుము! తరువాత ఆరాధించుటకు ఎక్కడికి వెళ్లవలెనో అట్టి శాంతి కలుగు వరకు ఆయనను నమ్ముము.

రెండవదిగా దైవగ్రంధమును "సంపూర్ణము"గా నమ్ము సంఘమును వెదుకుము. ఈనాడు అనేక మంది ప్రజలు మరియు సంఘములు వారికి సౌకర్యముగాను లేక రాజకీయముగాను విభజించి పాలించగల సంఘములను వెదుకుకొనుచున్నారు. వీరిని గూర్చి లేఖనము వారు అనుకొనినది నమ్మి లేని దానిని తృణీకరించుటకు అనుగుణమైన వాటిని వెదుకుకొనుచున్నారు. దైవగ్రంధము (2 తిమోతి 3:16)లో ఈ విధముగా చెప్పచున్నది. " *దైవజనులు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమును పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన* ***ప్రతీ లేఖనము*** *ఉపదేశించుటకు, ఖండించుటకు, తప్పదిద్దుటకు, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజన కరమైయున్నది."* "కొన్ని లేఖనములు అని చెప్పబడలేదు గాని లేఖనమంతయు" అని చెప్పబడియున్నది. అది మాత్రమే గాక ప్రకటన 22:18,19 వచనము లో లేఖనములో దేనిని తీసివేయ కూడదు, దేనిని చేర్చకూడదని స్పష్టముగా ఉన్నది.

దేవుని సువార్త పరిచారకులందరు అన్ని సమయముల యందును సరియైన విధానములో వ్యాఖ్యానించుచున్నారని ఎంతగా చెప్పటకు ఇష్టపడినను ఆ విధముగా జరుగుట లేదు. లోపముకలిగిన మానవులైన సంఘకాపరులతో సాహ కొన్న సమయములలో తప్పిపోవుచున్నాము. అందుచేతనే మనము ఎల్లప్పడు ప్రసంగీకుని మాటలు దేవుని వాక్యముతో అంగీకారముగా ఉన్నవో, లేవో అని మన హృదయములో పలుకమని పరిశుద్ధాత్మని ఎల్లప్పడు అడుగుట ఎంతో ప్రాముఖ్యమైనది.

క్రైస్తవ రేడియో ప్రసారముల ద్వారాను, క్రైస్తవ టెలివిజన్, కార్యక్రమము ద్వారాను, INSP (The Inspiration Net Work) ద్వారాను

ఈ విధమైన అనేక వాటిద్వారా మనము దేవుని వాక్యమును వినగలుగుచున్నాము. ఇందునుబట్టి ఒక వ్యక్తిరేడియో లేదా టెలివిజన్ ద్వారా మాట్లాడుటను బట్టి అన్ని సమయములలోను దేవుని సత్యమును మాట్లాడుచున్నాడు. అని అనలేము. నేను ముందుగా మీతో పంచుకొనిన ఈ వాక్యమును జ్ఞాపకము చేసుకొనుడి (1 యోహాను 4:1) *"అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి."*

## నీ విశ్వాసమును పంచుకొనుట

యేసులో నీవు పొందిన నూతన విశ్వాసమును నీ కుంటుంబము, స్నేహితులు, లేక నీవు క్రైస్తవునిగా ఎట్లు అయితివని అడుగు ప్రతి ఒక్కరికి చక్కగా పంచుకొనుట దేవునికి ఇష్టమయిన కార్యము (1 పేతురు 3:15)లో దైవగ్రంధము ఈ విధముగా చెప్పచున్నది. నీలో ఉన్న నిరిక్షణను గూర్చి హేతువు అడుగు ప్రతివానికి చెప్పటకు సిద్ధముగా నుండుడి. నీచుట్టు నున్నవారు నీ వైఖరి, జీవిత విధానము మరియు నీ ప్రవర్తనలోని మార్పును గమనింతురు గనుక నీవు ఎందుకు ఇంత వ్యత్యాసముగా జీవించుచున్నావని వారికి చెప్పటకు సిద్ధపడు అవసరము కలదు.

దేవుడు నీ జీవితములో చేసిన కార్యము ఎంతో పరవశమైనది. అంధకారము నుండీ ఆయన వెలుగులోనికి తీసుకొని రాబడి పరలోక బాటలో నడుచుచున్నావు.

దేవుడు నీ జీవితములో చేసిన దానిని వేరొకరితో పంచుకొనుట "సాక్ష్యము" అని పిలువబడును. దేవుని కృపాకనికరములు

ఏ విధముగా నిన్ను రక్షించినవో దానిని గూర్చి సాక్ష్యమిచ్చుట ఎంతో ప్రాముఖ్యమైనది. ఎందుకనగా నీవు మాట్లాడు ఆ మనుష్యులు యేసును ఎరిగియుండక పోవచ్చును. నీ సహాయంతో క్రీస్తు రక్షణను గూర్చిన జ్ఞానమునకు వచ్చు అవకాశముకలదు. దేవుని యొక్క కృపను గూర్చి ధైర్యముగా నీవు పంచుకొనుట ద్వారా ఒకరు నిత్య పరలోక వాసులగుట ఎంత అద్భుతము.

సాక్ష్యము పంచుకొనుట ఏదో వినసొంపైన ఒక కార్యము కాదుగాని అది సంతోషకరమైన **ఒక బాధ్యత.** యేసు తన శిష్యులతో లోకమంతటికి వెళ్ళి ఆయనను గూర్చి చెప్పమని ఆజ్ఞాపించెను. క్రీస్తు నీ పాపములను క్షమించుటకు మరణించి నిత్యనరకములో ప్రవేశించకుండా నిత్యజీవముతో పరలోకము ఇచ్చెనను శుభవార్తను నీవు పంచుకొనుటకు ఇష్టపడుదువు. ఈ సత్యమును నీ వరకు మాత్రమే ఉంచుకొనిన అది పూర్తిగా వ్యర్థమే.

ఉదహరణకు: క్యాన్సర్ నుండి పరుపూర్ణ విముక్తి కలుగుటకు వైధ్యపరమైన సమాచార ముండియు వైద్యులు మాత్రమే ఆ సమాచారమును ఉంచుకొని యున్న అది ఏ విదముగా ఉండునో ఊహించండి? వైద్యులు వారి యొద్దనే ఈ జ్ఞానమును ఉంచుకొని నిశబ్ధముగా ఉండినచో అనేకులు ఆ ప్రయోజనము పొందకయే నశించుదురు. సత్యమేమనగా దేవుని కృప ఏవైద్యము కన్నను, ఔషదము కన్నను మహగొప్పది. ఈ లోకములో ప్రతి మనుష్యుని నయము చేయగలిగిన ఒకే ఒక్కటి ఆయన రక్షణ సందేశము.

## సువార్త యొక్క సువర్తమానమును పంచుట

ఏదో ఒక సమయములో ప్రతిఒక్కని జీవితమునకు

అంతముకలదు. ఏది ఏమైనప్పటికి కొందరు మాత్రమే వారి ఆత్మ నిత్యము నివశించునని అంగీరకించుటకు ఇష్టపడుచున్నారు.

నిత్యత్వమన్నది మనకు కావలసినచో ఎన్నుకొను ఒకటి కాదు. ఒకరు వారి నిత్యత్వము పరలోకముగాని నరకముగాని ఏదో ఒక చోట గడపవలసినదే. నిత్యత్వమును గూర్చి నీవు నమ్ముట వలననో, నీవు నమ్మకపోవుట వలననో దాని వాస్తవము మారదు. మనము యేసుతో నిత్యము పరలోకములో గడుపుటకు కావలిసిన దానిన ంతటిని యేసు చేసి ముగించెను. కాని ఆయన పిల్లమయిన మనకు ఈ సువార్తమానము లోకము గ్రహించుటకైన బాధ్యతను మనకు విడిచిపెట్టెను.

"సువార్త" అనగా "మంచివార్త" అని అర్ధము. మరియు సువార్త అనగా నిరీక్షణను ప్రోత్సాహమును ఇచ్చు దేవుని వాక్యము దైవగ్రంధము చరిత్ర సంఘటనలు మాత్రమే ప్రజల పోరాటము యొక్క ప్రతి జవాబును ఇచ్చుచున్నది.

## విశేష అప్పగింత

నీ స్నేహితునికో లేక కుటుంబ సభ్యునికో ఒక ఉత్తరము వ్రాసి నప్పడు తపాల కార్యలయములో దానిని అప్పగించి నీవు వ్రాసిన చిరునామాకు వారు చేరవేయుదురని నమ్మవలెను. దానిలో నీవు వ్రాసిన మాటలు విశేషమైనవిగా ఉండును మరియు ఒక ఉద్దేశ్యము తో వ్రాయుదువు ఒకవేళ తపాల కార్యలముయ దానిని చేరవేయుట మరచినను, లేక చేరవేయుటకు ఇష్టపడకపోయినను నీ వెంత నిరుత్సాహము చెందెదవో నీకు తెలియును. అదే విధముగా దేవుని యొద్ద ఒక "ఉత్తరము" ఆయన వాక్యము మరియు సువార్త

సందేశము కలిగినదై ఈ లోకమునకు అప్పగించుటకు నీ చేతులకు ఇవ్వబడినది. తపాల మోసుకొని వెళ్ళు వారి వలె యేసును గూర్చిన సువార్తను ఈ లోకమునకు అప్పగించుటకు మనము నమ్మకముగా పనిచేయవలెను. దేవుడు దీనిని మీకిష్టమైతే చేయుడి అని దీనిని విడచిపెట్టలేదు. మనము *"సమయమందును, అసమయమందును సువార్తను పంచుటకు సిద్ధముగా నుండవలెను."* (2 తిమోతి 4:2)

నీకు జ్ఞాపకమున్నచో నీ స్నేహితులకు "నేనెవరినో తెలియ జేయుడి" అని ఆయన చెప్పలేదు. లేక నీవు చెప్పినచో అసౌకర్యము కలుగని ఎడల నీతోటి పనివారితో పంచుకొనుము అనియు చెప్పలేదు, కాని దేవుని యొక్క వాక్యము, మీరు లోకమంతటికి వెళ్ళి శిష్యులను చేయుడని స్పష్టముగా చూపుచున్నది.

ఆయన పరలోకమునకు ఆరోహనుడు కాక మునుపు తన శిష్యులతో సర్వలోకమునకు వెళ్లి క్రైస్తవ శిష్యులను చేసి బాప్తిస్మమ మిచ్చి నేను వారికి చేయుమని చెప్పిన కార్యములను బోధించి దానికి లోబడుడని యేసు చెప్పెను. ఇది మనకియ్యబడిన "మహాగొప్ప ఆజ్ఞ" (మత్తయి 28 :19-20).

ఈ వాక్యభాగము మీలో విదేశములకు వెళ్ళి అక్కడనున్న ప్రజలకు సువార్తను ప్రకటించు ఆశను దేవుడు నీలో పురికొల్పినను, మీరు ఖచ్చితముగా ప్రపంచ దేశములంతటను వెళ్లవలిసినదే అని అజ్ఞాపించలేదని దయచేసి గ్రహించవలెను. కాని నీవు మాత్రమే ప్రభావితము చేయగల నీ సొంత స్నేహితులు, కుటుంబము నీకుండును. వీరిపట్లే నీ మొదటి ప్రాధాన్యత ఇవ్వవలెను. నీవు వారిని క్రీస్తుకొరకు సంపాదించిన వారు ఇతరులను, ఇతరులు మరి ఇతరులను అనగా యేసుక్రీస్తు యొక్క సువార్త లోకమంతటికి చేరువరకు జరుగును.

ఒకవేళ నీలో నీవు. నీ విశ్వాసమును పంచుకొనుటకై చాలినంత దైవవాక్యము లేదని అనుకోవచ్చును. అయితే  యేసు సమరియ స్త్రీతో ఆమె ఏవిదముగా స్వస్థత పొందవచ్చునని చెప్పెను. ఆ సమయములో ఆమె జీవితము ఎంతో కలవరముతో నిండియున్ననూ ఆమె తన హృదయమును యేసునకు అర్పించి వెనువెంటనే ఆమె తన ఊరికి తిరిగివెళ్ళి యేసు ఆమెతో మాట్లాడిన మాటలను వారికి చెప్పెను. ఆమె సాక్ష్యము యొక్క ఫలితమే నేను చేసినవన్నియు నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీ యొక్క మాటనుబట్టి (యోహాను 4:39) *"ఆ ఊరిలోని సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి."* ఇది ఆశ్చర్యమే గదా! ఆమె సాక్షమిచుట మొదలు పెట్టినప్పుడు ఆమె క్రైస్తవురాలిగా మారినది కొన్ని గంటల క్రితము మాత్రమే అయినను  ఇతరులను విశ్వాసములోనికి నడిపించుటకు దేవుడు ఆమెను వాడుకొనెను.

నీకు తెలియని దానిని గూర్చి కలవరవడవద్దు, సమరియ స్త్రీ వలె నిన్నునూ దేవుడు నీవు **గ్రహించిన** దానిలో నుండే ఇతరులు ఆయన యొద్దకు వచ్చుటకు నిన్ను నడిపించును. ఆయన ప్రశస్త సువార్తను దేవుడు నీ చేతులకు అప్పగించెను. గనుక సంతోషించుము ఆయన అద్భుతమైన జీవమునిచ్చు సందేశము ఇతరులతో పంచుకొనుటకు భయపడవద్దు.

ఒకరు యేసుని వారి రక్షకునిగా అంగీకరింపజేయుట నీ బాధ్యత కాదని జ్ఞాపకముంచు కొనుము. ఎందుకనగా అది పరిశుద్ధాత్ముని పని. యేసుని గూర్చిన సాక్ష్యమును సత్యకృపలతో పంచుకొనుట మాత్రమే నీ బాధ్యత.

# అధ్యాయము - 9

## యుద్ధ సంఘర్షణ

*ఈ లోకములో రెండు*
*ఆత్మీయ శక్తులు కలవు*
*వాటిని వెలుగు, చీకటి,*
*లేక మంచి చెడులుగా*
*తలంచవచ్చును.*
*నీకిష్టము వచ్చినట్లు*
*పిలువుము అయితే*
*బహు సహజముగా*
*పిలువగలిగినది దేవుడు*
*మరియు సాతాను.*

**అనాది కాలములో** దేవుడు దూతలను సృజించినపుడు వారిని స్వేచ్ఛా చిత్తముతో సృజించెను. దానిలోనే ఆయనను సేవించుటకు ఆరాధించుటకు ఎన్నుకొను స్వేచ్ఛను ఇచ్చెను పరలోకములో ఆరాధన జరిగించుటకు దేవుడు సుందరమైన లూసిఫర్ అనుదూతను సృజించెను. (యెహెజ్కేలు 28:13)

ఒక దినమున లూసిఫర్ గర్వించుట మొదలుపెట్టెను. పరలోక మంతటి దృష్టి. ఆరాధనయు అతనికే కావలెనని అది అతనికి దొరుకును అనియు నమ్మెను. లూసిఫర్ దేవునిని సింహాసనము నుండీ త్రోసివేసి ఆయన సింహాసనమును తీసుకొనుటకు దేవునికి అనగా సృష్టికర్తయైన ప్రభువునకు వ్యతిరేఖముగా అతడి ప్రయాసతో మూడవ వంతు దూతలను అతని పక్షమునకు లాగుగొనెను. ఈ తిరుగుబాటు వలన దేవుడు లూసిఫర్‌ను (సాతాను) మరియు అతని దూతలను (దెయ్యములు) నిత్య నాశనమున త్రోయబడి భవిష్యత్‌లో అగ్నిగుండమైన నరకములో పడద్రోయుబడుటకు దేవుడు వారిని త్రోసివేసెను (యెషయ 14:12-15). ఈ తిరుగుబాటు యొక్క ఫలితమే సాతాను అతని దురాత్మాల సముహము ఈ నాటికి మానవు లను బాధపెట్టుచున్నవి.

సత్యమేమనగా దేవునికి సాతానుపై 100% విజయము కలదు. సాతాను ఓడిపోయిన వాడే అతడు తప్పిపోయిన వాడు మరియు నిత్యత్వము నరకములో **గడుపువాడు.** సాతాను అబద్ధికుడును వంచించువాడునైయున్నాడు. అతని సంకల్పము "*చంపుట, దొంగిలించుట మరియు నాశనము చేయుట*". యేసు మరియొక ప్రక్క నేను జీవమిచ్చుటకును మరియు సమృద్ధి జీవమిచ్చుటకును వచ్చితి నని చెప్పెను. (యోహాను 10:10) జ్ఞాపకముంచుకొనుడి విజయము ముందుగానే మనది.

# ఒక ఆత్మీయ యుద్ధము

ఎఫెసి 6 : 10-12 వచనములలో యుద్ధము శరీరానుసార మైనది కాదుగాని ఆత్మసంబంధమైనది. అనగా ఈ పోరాటము ఆత్మ మండలములో సంఘర్షణ:

> "*ప్రభువు యొక్క మహాశక్తినిబట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రము లను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదుగాని, ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహ ములతో పోరాడుచున్నాము*" ఎఫెసి 6:10-12.

ఇది ఒకవేళ మనకు విజ్ఞానపరమైన కల్పిత కథాచిత్రముగా అనిపించవచ్చును. అయితే యుద్ధము వాస్తవమని నేను నిశ్చయము గా చెప్పచున్నాను. ఆత్మలోకము ఒకటి కలదు. అది ప్రకృతి లోకమంత వాస్తవమైనది. ఏది ఏమైనప్పటికీ ఈ ఆత్మ సంబంధమైన మండలము మన కళ్ళకు అదృశ్యమైనది. ఈ మండలములోనే నీ ఆత్మలో యుద్ధ సంఘర్షణ జరుగుచున్నది కాని నీవు యేసు నామమున పిలచిన ప్పడు దేవుడు ఆ యుద్ధమును జయించెను. నీవు యేసును నీ పాపముల నుండి క్షమించమని అడిగి ఆయనను నీ హృదయము లోనికి రమ్మని అడిగిన ఆయన అదేవిధముగా చేయును. ఇప్పడు యేసు నీలో నివశించుచున్నాడు. దేవుడు అంధకార రాజ్యము నుండీ విడిపించి తన ప్రియ కుమారుని రాజములోనికి ప్రవేశింపచేయును. (కొలొస్సి 1:12-14).

# నీలోని శక్తి

పరిశుద్ధాత్ముడు నీలో నివశించును మరియు సిలువలో కార్చిన యేసురక్తము నీ పాపములను కప్పను. యేసు తన రక్తముతో నీ జీవితమును కొని నీలో ఆయన ఆత్మను సంచకరువుగా ఉంచెను. నీవు సాధ్యమైన అతి ఎక్కువ ధరకు కొనబడి ఆయన సొత్తయి ఉన్నావు. ఒక దినమున ఆయన తిరిగి వచ్చి, ఆయన ముందుగానే నీపై పరిశుద్ధాత్మ ముద్రనను వేసిను గనుక ఆయన నిన్ను స్వంతము చేసికొనును. *"దేవుడు తన సంఘమును స్వరక్తమిచ్చి కొనెను."* (అపొ.కా. 20:28) యేసు తన ప్రాణము అర్పించి ఎవరును చెల్లించనంత క్రయమును చెల్లించెను. సంఘము హద్దులతో కూడినదైనచో దేవుడు తన కుమారుడు శ్రమనొంది మరణించుటకు అనుమతించెడివాడు కాదు.

యేసుని శక్తి నీలో ఉన్నది గనుక అపవాదిశక్తి నుండీ **100%** విజయమున్నదని నీవు గుర్తించవలెను. యేసు నామము పలికిననే భూమిపైన, భూమిక్రింద ఉన్న దురాత్మలన్నియు వనకును నీవేదో దేవుని బిడ్డ అగుటవలన సాతాను శక్తులు నిన్ను ఒంటరిగా విడచి పెట్టునని అనుకోవద్దు. అతని చేతులలో నుండీ నీవు తప్పించు కొంటివి గనుక వాస్తవమునకు అతడింకా రెచ్చిపోవును ఒకప్పడు నీవు అతనితో బంధింపబడి నిత్య నరకమునకు వెళ్ళుచుంటివి కాని ఇప్పడు సమృద్ధి జీవమునకు ప్రేమగలిగిన దేవునితో పరలోకములో నిత్యత్వమునకు పాత్రుడవైతివి.

సాతాను నీకు వ్యతిరేకముగా వచ్చి, నిన్ను శోధించి, పాపము లో పడవేయుటకు యర చూపి నిన్ను వంచించును. సాతానుడు నీ జీవితమును, నీ కుటుంబమును నీ వివాహమును, నీ

ఉద్యోగమును, నీ వనరులను దొంగిలించుటకు ప్రయత్నించిన పుడు యాకోబు విశ్వాసులకు హెచ్చరించినది నీవును చేయవలెను. "*దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును.*" (యాకోబు 4:7) సాతానుతో గట్టిగ మాట్లాడి యేసు నామములో పారిపొమ్మని ఆజ్ఞాపించుము నీ జీవితమంతయు ఆత్మీయ పోరాటమై యుండును. అయితే సిలువలో మన పాపముల నిమిత్తమై క్రీస్తు చెల్లించినప్పుడు దేవుడు సాతానుపై యుద్ధములో జయించెనని మరచిపోకుము.

సాతాను శక్తికి ఎన్నడును భయపడవద్దు ఎందుకనగా నీలో ఉన్నవాడు లోకములో ఉన్నదానికన్న గొప్పవాడు (1 యోహాను 4:4).

యేసు మనకు ఈ వాగ్ధానమిచ్చెను. "*భూమిమీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును, భూమిమీద మీరు వేటిని విప్పదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పచున్నాను.*" మత్తయి 18:18. యేసు నామములో నీకును, నీ కుటుంబమునకును, నీ జీవిత పరిస్థితులకును లేదా మరి దేనికైనను ఆత్మసంబంధమైన అందకార శక్తులను యేసు నామములో బంధింపగల శక్తి నీకున్నది.

ఆత్మీయ పోరాటము అనగా మనకు "అనుగ్రహింపబడిన అధికారము"తో అంధకార శక్తులను యేసుక్రీస్తు నామములో బంధించుట.

అనుగ్రహింపబడిన అధికారము అనగా స్థానిక పోలీసునకు ఇవ్వబడినటువంటిదై యుండును. అతనికి శక్తి చాలకపోయినను అతని వెనుక పోలీసు శాఖ అంతయు ఉండును, ఒకవేళ అదియును చాలకపోయిన రాష్ట్ర న్యాయస్థానము వారికి సహాయపడును,

అంతకన్నా అధిక బలము అవసరమైనా మిలిటరీ దళము అంతయు వారి వెనుక నడచును. ఒక వేళ నిత్య నూతన విశ్వాసిగా ఒంటరిగా ఉన్నట్లు అనిపించినా నీ ప్రతిశ్రమయందును నీవెదుర్కొను ప్రతి ఆత్మీయ యుద్ధము ఎదుర్కొనుటకు నిత్యత్వములోని దేవుని శక్తి అంతయు నీ వెనుక ఉండును.

## వ్యాధి మీద జయము

ఆత్మ మండలములోని శక్తులను అధికారములను మనము బంధించిన వెంటనే మనము ఎదుర్కొనుచున్న పరిస్థితుల మీద దేవుని ఆత్మను "విప్పవలెను" (విడుదల చేయవలెను) (మత్తయి 18:18).

ఒక ఉదాహరణ ఇచ్చెదను, ఒక వేళ నీవు శారీరక అనారోగ్యము తో ఉన్నవనుకొనుము. వ్యాధి ఎక్కడ నుండి వచ్చినది? అది సాతాను యొద్దనుండి వచ్చినది. వ్యాధి అనునది ఆదాము హవ్వలు ఏదేను తోటలో దేవుని అతిక్రమించి పాపము చేయుట ద్వారా ఈ లోకము మీదకు వచ్చిన శాపము యొక్క ఫలితము. మనము పాపము, వ్యాధి, మరణము అనుభవించుట దేవుని చిత్తము ఎన్నటికిని కాదు.

కాని ఆదాము హవ్వలు వారి స్వేచ్ఛాచిత్తమును ఉపయోగించి మంచి చెడ్డల జ్ఞానమిచ్చు వృక్ష ఫలము అనగా ఆ నిషేదింపబడిన ఫలమును భుజించి ఆ శాపమును పుట్టబోవు ప్రతి స్త్రీ, పురుషుని మీదకు తీసుకొని వచ్చిరి. పాపము, వ్యాధి, మరణము, ఈ లోకములో ప్రవేశించెను. ఇదేస్థితిలో మనలను దేవుడు విడచిపెట్ట లేదు. అందును బట్టి దేవునికి కృతజ్ఞతలు. అందువలన మనకొరకు శ్రమనొంది మరణించి జీవమునిచ్చుటకై పంపెను. ఆ జీవము నిత్యత్వమునకు మాత్రమేకాక ఈ జీవితమునకు అనుగ్రహించెను.

యేసు లోకపాపములన్నిటిని ఆయనపై మోపుకొని మానవుని పాపము నిమిత్తమైన మరణశిక్ష యొక్క క్రయమును చెల్లించెను.

కావున నీవు చేయగలిగినది ఏమి :

1. యేసు నామములో వ్యాధి, రోగమును కలుగజేయు ఆత్మను వ్యతిరేకించుము. పరిశుద్ధాత్మ శక్తితో నీ జీవితములో వ్యాధియైన ను లేక ఈ భూమి మీద ఎవరి జీవితములో వ్యాధియొక్క ఆత్మయైనను బంధింపవచ్చును.

2. వ్యాధి, రోగముల యొక్క ఆత్మను పరలోకములో బోధింప మని దేవునిని అడుగుము.

3. నీ జీవితము మీద ఆరోగ్యమును విడుదల చేయుము. నీలో నివశించుచున్న పునరుత్థానుడైన క్రీస్తు యొక్క ఆత్మను నీ శరీరమునకు జీవమిచ్చుటకై విడుదల చేయుము. (రోమా 8:11) ఈ విధముగా చెప్పచున్నది. "*మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములనుగూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును.*"

4. నీ శరీరము మీద స్వస్థత విడుదల చేయుమని దేవుని అడుగుము. నీకు ముందుగా చెప్పినట్లు "బంధించుట విప్పట" యొక్క శక్తిని యేసు బోధించెను. ఆయన చెప్పినట్లుగా ఈ భూమిమీద బంధింపబడినది పరలోకములో బంధింపబడు ననియు ఈలోకములో విప్పనది పరలోకములో విప్పబడునని ఉన్న ఈ లేఖన భాగము జ్ఞాపకము చేసుకొనుడి.

దేవుడెల్లప్పడు అద్భుత స్వస్థతలను తీసుకొని రాడు. అయితే

కొన్ని పర్యాయములు మనకు ఏర్పడు కష్టములను ఆయనపై అధికముగా ఆధారపడుటకు ఉపయోగించుకొనుచున్నాడు. యేసును రక్షకునిగా స్వీకరించిన ప్రతి ఒక్కరు స్వస్థత ననుభ వించెదరని నిశ్చయముగా చెప్పగలను. అది కొన్ని పర్యాయములు తక్షణమే జరుగును, కొన్ని పర్యాయములు కొంత సమయము పట్టును అయితే వ్యాధులన్నియు పరలోకమందు పూర్తిగా నిర్మూలమగును.

తక్షణమే స్వస్థతను అనుభవించక పోయినను విశ్వాసముతో ప్రభువును అడిగి ఆ విశ్వాసమును పట్టుకొని యుండుము.

## మీరు జయించు జట్టులో ఉన్నారు

భయపడవద్దు దేవుడు నీ పక్షమున ఉన్నాడు. ఆయన నీలోనే జీవించుచున్నాడు. నీవు అనుమతించకుండా ఏదియు నిన్ను హానిపరచదు. నీ జీవితములోనికి ఏకష్టమును యేసు తీసుకొని రాడు. ఎందుకనగా నీకు ఏర్పడిన కష్టము ద్వారా ఆయన నిన్ను యేసు సారుప్యములోనికి మార్చువాడు కాదు. దైవగ్రంథము ఈ విధముగా చెప్పచున్నది.

> " *దేవుడు కీడువిషయమై శోధింపబడనేరడు, ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను సోధింపబడినప్పడు నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును.* " (యాకోబు 1:13-15)
> నీవు అనుమతించకుండా ఏ శోధన నిన్నుజయించలేదు.

మరియు నీవు ఒంటరిగా పోరాడనవసరం లేదని జ్ఞాపక ముంచుకొనుము నీవు ప్రయత్నించినా నిశ్చయముగా ఓడిపోవు

దువు. పౌలు ఈ విధముగా చెప్పచున్నాడు " *నన్ను బలపరచువాని యందే* ***(క్రీస్తు)*** *నేను సమస్తమును చేయగలను."* ఫిలిప్పి 4:13.

నిన్ను నీవు ఇచ్చకు ఈడ్వబడినట్లుగా కనుగొన్నప్పడు బయటకు వచ్చుమార్గమును చూడుము. ఎందుకనగా ఆయన ఎల్లప్పడు దానినుండి తప్పించుకొను మార్గమును ఇచ్చునని దేవుడు వాగ్ధానమిచ్చెను. పౌలు ఈ విధముగా వ్రాయుచున్నాడు. " *సాధారణ ముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు." "దేవుడు నమ్మదగినవాడు, మీరు సహింపగలిగి నంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును."* 1 కొరింథి 10:13.

నీ మార్గములెప్పడూ నియాన్ దీపములా వెలుగులో ప్రదర్శించునని లేదా దేవుడు మరణమైన రవాణ పద్ధతిలో వేరొక చోటుకు తోడ్కొని వెళ్ళునని ఎదురుచూడవద్దు. అనేకసార్లు నీవు బయటకు వచ్చు మార్గము "లేదు" అని ధైర్యముగా ప్రకటించవలసి యుండును. నీ శోధనల నుండీ తప్పించబడుటకైన బలమును దేవుడు నీకిచ్చును. ఆ బలమును పొందవలసిన బాధ్యత నీపైయున్నది.

నీవు ఆత్మీయ పోరాటములో ఉన్నావు మరియు దాని నుండి నిన్ను నీవు రక్షించుకొనుట నేర్చుకొనవలెను. యుద్ధములలో చేయునట్లే నిన్ను నీవు కాపాడుకొనుటయు, ఆత్మీయ యుద్ధోప కరణములు ధరించుటయు, నీ ఆయుధములను పట్టుకొను టయు ఎంతో అవస్యము. క్రీస్తు కొరకు మన హృదయములను మనసులను కాపాడుకొనుటకు యుద్ధోపకరణములు మరియు యుద్ధమును పౌలు ఒక రూపకాలంకారముగా ఉపయోగించెను. ఎఫెస్సి 6వ

అధ్యాయములో అది మనకు కనబడును.

*" మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందు చేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగు నట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలా గనగా మీ నడుమునకు సత్యమను దట్టికట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధానసువార్త వలనైన సిద్ధమనస్సను జోడును తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమనుడాలు పట్టుకొనిడి; దానితో మీరు దుష్టుని అగ్నిబాణములు అన్నింటిని ఆర్పుటకు శక్తిమంతులవు దురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యము ను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మవలన ప్రతి సమయ మునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనచేయుచు మెలుకువగా ఉండుడి."*

ఎఫెస్సీ 6: 12-18.

నీ ఆత్మకు ఆత్మ మండలములో యుద్ధ సంఘర్షణ ఉన్నది. నీవు యుద్ధోపకరణములను ధరించి ఆత్మ ఖడ్గము (దేవుని వాక్యము) ను యేసు నామములో చేతపట్టుకొని యున్నప్పుడు ఎటువంటి శత్రువునైనను జయింతువు. నీ శత్రువు నీమీదకు వచ్చునంతవరకు కూర్చొని వేచిచూడకుము. ఆత్మ మండలములో నిన్ను నీవు

**కాపాడుకొనుటకు యుద్ధము** చేయకుము. ఆ విధముగా చేసినా సాతానుడు నీ ప్రాణమును ముక్కలుగా చీల్చగలడు. అతనిని **ఎదిరించి పోరాడుము.** యేసు నామములో అతని మీదకు వెళ్లి ఎదుర్కొనుము.

## ఆత్మీయ యుద్ధము:

అనేక సార్లు ఆత్మీయ యుద్ధము ప్రకృతి లోకములో కనపర్చ బడును ఎందుకనగా సాతాను నీ మీద లేక నీ కుటుంబము మీద దాడి చేయుటకు ప్రయత్నించును గనుక ఇది జరిగినప్పుడు యేసు నామములో దృఢముగా నిలబడుము, శత్రువు శక్తిమీద అధికారము తీసుకొనుము.

నీవు యుద్ధములో ఉన్నావను దానిమీద ఎటువంటి ప్రశ్నయు లేదు. అయితే "నీవు యుద్ధము చేయుటకు ఇష్టపడుచున్నావా" అనునదియే ప్రశ్న యేసు ఈ విధముగా చెప్పెను " *పరలోకరాజ్యము బలాత్కారముగా పట్టబడుచున్నది, బలాత్కారులు దాని నాక్రమించు కొనుచున్నారు.*"(మత్తయి 11:12) నీ మీద దాడికి దిగుచున్న శక్తుల మీద దేవుని యుద్ధోపకరణములను ధరించి ఆత్మీయమైన రౌద్రత కలిగియుండు సమయము ఇదే. ఈ భూమిమీద బంధించుటకును ఆకాశమండలములోని ఆత్మీయ యుద్ధములు పోరాడుటకును యేసు మనకు అధికారం ఇచ్చియున్నాడు.

ప్రార్థన ద్వారా ఆత్మీయ యుద్ధ సంఘర్షణకు సమయమిదే, నీకును నీ కుటుంబమునకు వ్యతిరేకముగా వచ్చు ప్రతి అంధకార ఆత్మను గద్దించుము. యేసు నామములోను, నీకనుగ్రహించబడిన అధికారముతోను ఆ ఆత్మలను బంధింపుము. దానికొరకై నీవు ఏర్పరచబడితివి.

యుద్ధ సమయములో ఖచ్చితమైన విధానములో ఉండుము అనగా ఆదాడి నీపైన లేక నీ కుటుంబంపైన అయినచో *"యేసు నామములో, పరిశుద్ధాత్మ శక్తితో, దేవుని వాక్యపు అధికారముతో నా జీవితములో నుండి నా ప్రియుల జీవితములో నుండి బయటకు పొమ్ము"* అని ఆజ్ఞాపించుము. తరువాత ప్రార్థనలో కొనసాగుము సాతానుడు అంత సులభముగా మనలను విడచిపెట్టడు కానీ మనలో అతనికంటే "గొప్ప శక్తి" కలిగిఉన్నాము. దేవుని విజయమును అనుభవించువరకు ప్రార్థనలో కొనసాగుము.

లూకా 10:19లో యేసు ఈ విధముగా చెప్పెను *"ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుట కును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అనుగ్రహించి యున్నాను."*

నీ జీవిత పోరాటములు, శ్రమలు ఇక ఎన్నడును నీ స్వంత బలముతో చేపట్టవద్దు కనీసము చేయుటకైనను ప్రయత్నించవద్దు. దేవుని శక్తిమీద ఆధారపడి నీలో ఉంచిన శక్తిద్వారా విరోధియొక్క ప్రతిశక్తిని ఓడించుము.

అనేక సార్లు మన సమస్యలు మనకు బోధపడవు. కొన్నిసార్లు నిరుత్సాహము, నిశ్పృహ ఈ ఆత్మలన్నింటిని ఒకే విధముగా పోరాడుము వాటి పేర్లతో వాటిని పిలిచి యేసునామములో వాటిని బంధించుము. నీ కొరకైన దేవుని వాగ్ధానములను గట్టిగా పలుకుము. పోరాడుము, విడిచి పెట్టకుము నీవు బలహీనముగా ఉన్నప్పడు ప్రభువు నిన్ను బలపరచును. అపవాది నీకు వ్యతిరేకముగా వచ్చినను నీకు హాని చేయలేడు. నీవు దేవుని బిడ్డవు!

# అధ్యాయము - 10

## క్రీస్తు రాకడ

మరణము మన రక్షకుని
పట్టుకొన లేకపోయెను
ఆయన పాతాళ
అగాధములోనికి వెళ్ళి
సాతాను యొద్ద నుండే
మరణము సమాధి యొక్క
తాళపు చెవులను నిర్మూలించి
మూడవదినమున
యేసు తిరిగి లేచెను.

**యేసు మరణము నుండి తిరిగిలేచిన తరువాత** 40 దినములు ఈ భూమిమీద తన శిష్యులతో జీవించి ఆయనే సజీవుడైన దేవుని కుమారుడగు యేసుక్రీస్తునని ఆయన ముందు ప్రకటించుకొనిన దానిని ఋజువు చేయుచూ ప్రసంగించుచూ బోధించుచు ఉండెను.

ఈ ఒక్క సత్యమే క్రైస్తవమును ఇతర మతముల కంటే అతీతముగా నిలుపునది. ఇతర దైవములు మృతి చెంది ఇంకనూ మృతులుగానే ఉన్నారు. యేసు మనకు చేసిన దానిని వారిలో ఏ ఒక్కరునూ చేయలేరు, వారిలో ఏ ఒక్కరునూ మరణమును, సమాధిని జయించి నిజ జీవిత మార్గమును చూపించలేదు.

## యేసు నీకొరకు ఒక గృహమును సిద్ధపరచుచున్నాడు

యేసు పరలోకమునకు తిరిగి వెళ్లినప్పడు ఆయన మరణము ద్వారా ఈ లోకమును విడిచిపెట్టలేదు గాని వారి శిష్యులు చూచుచుండగా మేఘముల మీద పరలోకమునకు కొనిపోబడెను (అపో.కా. 1:7)

యేసు మరణించుటకు ముందు (యోహాను 14 : 1-4)లో ఒక వాగ్దానము వారికి చేసెను  మీ హృదయమును కలవరపడనియ్యకుడి, దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి. "*నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పదును, మీకు స్థలము స్థిపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచియెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును. నేను వెళ్ళుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియునని చెప్పెను.*" అప్పడు యేసు శిష్యులలో

ఒకడైన తోమా ప్రభువా నీ వెక్కడికి వెళ్ళుచున్నావో మాకు తెలియదు గనుక మేము నిశ్చయము పొందుటకు తెలియజేయుమని అడుగగా యేసు ఈ విధముగా ప్రత్యుత్తరమిచ్చెను. యేసు "నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు." (యోహాను 14:6) యేసును అనుసరించుట మాత్రమే జీవమునకు మార్గము.

## ఒకే ఒక మార్గము

యేసు తన శిష్యులతో నేను మీకు స్థలము సిద్ధపరచుటకు పరలోకము వెళ్ళుచున్నాను. మరల వచ్చి మీరు నాతో ఉండులాగున మిమ్ములను తీసుకొని వెళ్ళెదనని చెప్పెను. ఒక దినమున సంఘము ను తన "పెండ్లి కుమార్తెను" పరలోకములో తనతో నిత్యము జీవించు టకు యేసు మరల భూమి మీదకు రానైయున్నాడు. ఆ దినము వరకు మనకై స్పష్టముగా ఏర్పరచిన ఆయన మార్గములో నడువ వలెను. పరలోకమునకు ఒకే ఒక మార్గము కలదు. అది ప్రభువైన యేసుక్రీస్తు అను మార్గము. చాలా మంది రక్షణకు ఆధారము యేసే అని అనుటనుబట్టి తొట్రిల్లుచున్నారు. కాని దేవుడు అందరి కొరకు ఒక మార్గమును ఏర్పరచెనని పరవశించవలెను. యేసును నమ్మిన మనకొరకై దేవుడు ఏర్పరచిన ఈ ఆశ్చర్యమైన సదుపాయమునకై దేవునికి స్తోత్రము.

## అంత్య దినములు

ప్రజలు "అంత్యదినములు" "రెండవ రాకడ" లేక "సంఘము ఎత్తబడుట" అనువాటిని గూర్చి మాట్లాడుచున్నప్పుడు యేసుప్రభువు తిరిగి వచ్చుచున్న కార్యమును గూర్చి వారు మాట్లాడుచున్నారు.

ఆయన ఏ దినమున ఏ గడియలో వచ్చునని మనకు తెలియక పోయినను వాగ్ధానము చేసిన దేవుడు నమ్మదగిన దేవుడనియు, తన మాటలపై నిలువబడు దేవుడనియు, మనము ఎరుగుదుము గనుక నిశ్చయముగా ఒకదినమున మన రక్షకుడు తిరిగివచ్చును.

క్రీస్తు రెండవ రాకడ ఆయన మొదటి రాకడవలె దీనముగా పశువుల తొట్టెలో జన్మించినట్లు ఉండదు. ఆయన రెండవరాకడ భూరల శబ్ధముతో తన పిల్లలను విజయోత్సాహముతో తీసుకొని వెళ్ళ పరలోక మహిమతో వచ్చును ఈ దినమును గూర్చి అపోస్తులుడైన పౌలు 1. థెస్సలో 4: 16-17 లో ఈ విధముగా చెప్పచున్నాడు. *"ఆర్భాటముతోను, ప్రధానదూతశబ్ధముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును, క్రీస్తునందుండి మృతులైన వారు మొదటి లేతురు. ఆ మీదట సజీవులమై నిలచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము"*

ఈ శుభవార్తతో "ఒకరినొకరు ఆదరించు కొనుడి" అని పౌలు ప్రోత్సహించెను. కొన్నిసార్లు జీవితము కఠినముగా ఉన్నప్పటికి నిత్యత్వపు కోణములో బలము, ఈ సుఖము కలిగి యేసుతో జీవించుదమను ఒక ఆతృతతో భవిష్యత్తులో చేరబోవు గృహమును గూర్చిన తలంపులను వృద్ధి చేసుకొనుట ఎంతో ప్రాముఖ్యము.

పౌలు థెస్సలోనియులకు వ్రాసిన పత్రికలో ఈ ప్రభువు దినమును గూర్చి మాట్లాడుచూ ప్రభువు రాకడను గూర్చి భయపడన వసరము లేదని చెప్పెను. అదే అధ్యాయములోని 9,10 వచనము. ఈ విధముగా చెప్పచున్నవి. 1థెస్స 4:9-10 మీరు ఒకని నొకడు

ప్రేమించుటకు దేవుని చేతనే నేర్పబడితిరి. అలాగుననే మాసిదోనియ యందంతట ఉన్న సహోదరులందరిని మీరు ప్రేమించుచున్నారు. రెండవ రాకడను గూర్చియే పూర్తిగా నింపబడి ఈ దినము జీవించుటను గూర్చి మరచిపోకూడదని పౌలు బ్రతిమలాడుచున్నాడు.

క్రైస్తవులుగా ప్రభువు రెండవ రాకడను గూర్చి నిశ్చయముగా పరవశింతుము. అప్పటి వరకు పౌలు ఎనిమిదవ వచనములో వివరించినట్లుగా జీవించవలెను. కాబట్టి ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు. (1థెస్స 4:8).

## ఆశీర్వదింపబడుము మరియు ఇతరులకు ఆశీర్వాదముగా నుండుము:

పరలోకములోని దూతలు నీ రక్షణను గూర్చి నిశ్చయముగా ప్రహర్షింతురు వారితో కలిపి నేను నీ కొరకు కృతజ్ఞతలు చెల్లించెదను. ఎంత పరవశమైనా జీవితములోనికి అడుగుపెట్టితిరి గదా! నీ కొరకై అనేక అద్భుతమైన ఆశీర్వాదములు ఈ జీవితములోనే కాక రానున్న జీవితము కొరకు కూడా సిద్ధముగా నున్నవి. యేసుక్రీస్తుతో వ్యక్తిగత సన్నిహిత సహవాసము అనగా తిరిగి జన్మించు అనుభవమును గూర్చి తెరువబడిన ఒక ద్వారము వలె ఈ పుస్తకము నీకు సహాయపడినదని నమ్ముచున్నాను. క్రైస్తవమనగా ఇదియే.

దైవగ్రంథమునందుగల కొన్ని ప్రాథమిక ఆత్మీయ సత్యములను మీకు వివరించుటకు ప్రయత్నించితిని. ఈ పుస్తకములోని ఒక్కొక్క అధ్యాయము ఒక్కొక్క ప్రత్యేక పుస్తకముగానే ఉన్నదని మీరు అభినందించెదరని నమ్ముచున్నాను అయితే నా ఉద్దేశ్యము అది కాదు.

ఈ పుస్తకము ప్రభువైన యేసుతో నీ వ్యక్తిగత సహవాసమును ప్రారంభిచి సరైన మార్గములోనికి వెళ్ళుటకై సహాయపడవలె ననుదియే నా ఉద్దేశ్యము.

నీ జీవితములో ఏమి సంభవించినను ప్రభువును ఎల్లప్పడు నమ్ముటయే నేర్చుకొనుము. ఆయన నిన్ను ఎన్నడు విడువడు ఎడబాయడు, దేవుడు నమ్మదగిన దేవుడు ఇంతదూరము నిన్ను తీసుకొని వచ్చిన ఆయన అంతము వరకు నడిపించును.

నా స్నేహితుడా క్రీస్తుతో నూతన నడకను ప్రారంభించిన నీవు ఈ విధముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను...

- నీ జీవితములో క్రీస్తు ప్రేమ అను వెలుగు నీ జీవితములో ఏర్పడిన వ్యత్యాసమును ఎవరూ నిరాకరించలేనంతగా ప్రకాశించును గాక!.
- ప్రభువు యొక్క ఆనందము నీలో పొర్లిపారి దేవుని యొద్ద నుండే శక్తిని పొందుకొనుటకు నేర్చుకొందువుగాక!
- సమస్త జ్ఞానమునకు మించిన దేవుని జ్ఞానము అన్ని సమయములలోను, నీ హృదయమును, మనస్సును నింపునుగాక.
- ఆయన ఆశ్చర్యమైన కృపలో విశ్రమించి ప్రతి ఉదయము ఆయన వాత్సల్యములో ఉత్తేజము నొందుట నేర్చ కొందువుగాక.
- నడిపింపునకై దేవుని హస్తమును పట్టుకొని నీ జీవిత మార్గము కొరకు ఆయనను నమ్ముట నేర్చుకొందువు గాక.
- నీవు పరిశుద్ధాత్మ శక్తితో నింపబడుము.
- నీతి కొరకు ఆకలి దప్పికలు కలిగి యుండుము.

- క్రీస్తుతో అనుదినము నడచి ఇతరులను కూడా అటు వైపునకు ఆకర్షించునట్లుగా జీవించుము.

ప్రియ స్నేహితుడా దేవుడు నీవు బహుమానము పొందుటకైన దేవుని పిలుపును పట్టుకొని యుండుము అందరూ నీలోని క్రీస్తును చూచునట్లుగా నీలోని వెలుగును బలముగా ప్రకాశింప జేయుము. ఒక దినమున పరలోకములో నీ రక్షకుడు, స్నేహితుడైన యేసు చెప్పే ఈ అద్భుతమైన మాటలను విందువు అతని యజమానుడు *"భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమా నుని సంతోములో పాలుపొందుమని అతనితో చెప్పెను."* మత్తయి 25: 21. ఆమెన్.

క్రీస్తులో నీ నూతన జీవితమును ప్రారంభించితివి గనుక నీకు గల ప్రతి అవసరము కొరకు బార్బరా (నా సతీమణి), నేను మరియు ది ఇన్స్పిరేషన్ నెట్వర్క్స్ పరిచర్య బృందము మీతో ఏకీభవించి ప్రార్థించుటకు ఇష్టపడుచున్నాము.

దయచేసి టెలిఫోన్ ద్వారా గాని, ఉత్తరము ద్వారాగాని, లేక ఈ మెయిల్ ద్వారా దేని కొరకు మేము ప్రార్థించవలెనో తెలియజేయుడి.

మీ కొరకు మేమున్నామని ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొనుడి



ప్రేరేపణ పరిచర్యలు
తపాల సంచి 7750
చార్లెట్ NC 28241
1 - 704 - 525 - 9800
www.inspiration.org

# నిన్ను ప్రోత్సహించుటకైన లేఖనభాగములు

లేఖనములు కంఠస్తము చేయుట వలన ప్రభువుతో నాధైర్యము బలపడెను. ఆత్మీయ పోరాటములో ధైర్యము, అనుదినము క్రీస్తుకొరకు జీవించుటలో ఫలభరితమైన స్థితిని ఇన్ని సంవత్సరములుగా చూడగలుగుచున్నాను. ఇప్పటి నుండే కొన్ని నెలలపాటు ఈ క్రింద ఇవ్వబడిన లేఖన భాగములను కంఠస్తము చేయుమని ప్రోత్సహించుచున్నాను. వారమునకు కనీసము ఒక్క వచనము నేర్చుకొనిన అది నీకు ఒక మంచి లక్ష్యముగా ఉండును. దేవుని వాక్యము నీ హృదయము మనసులలోనికి వెళ్ళినప్పడు ఎంతగా దేవుడు బలపరచెనని చూచినప్పడు నీవే ఆశ్చర్యపోవుదువు.

**రక్షణ గూర్చిన నిశ్చయత :**

రోమా 10 :9 "*యేసు ప్రభువని నీ నోటితో ఒప్పకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు*"

1 యోహాను 5:12 "*దేవుని కుమారుని అంగీకరించువాడు (నిత్య) జీవము గలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే*"

రోమా 6 : 23 "*ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము*"

## వాక్యము యొక్క శక్తి

2 తిమోతి 3 : 16-17 " దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతీ లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుట కును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజన కరమైయున్నది"

కీర్తనలు 119 : 11" నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను"

## క్షమాపణ

1 యోహాను 1 : 9 " మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును"

కీర్తన 103 : 12 " పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచి యున్నాడు"

## ఆధరణ మరియు సమాధానం

ఫిలిప్పి 4 : 6-7 " దేనిని గూర్చియు చింతపడకుడుగాని ప్రతీ విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకు కావలి ఉండును"

యోహాను 14 : 27 " శాంతి మీకు అనుగ్రహించువెళ్ళుచున్నాను; నా శాంతినే మీకు అనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీకు అనుగ్రహించుటలేదు; మీ హృదయములను కలవరపడ నీయకుడి, వెరవనియ్యకుడి"

## ప్రార్థన

హెబ్రీ 11 : 6 " *తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను*"

లూకా 18 : 1 " *విసుకక నిత్యము ప్రార్థనచేయుచుండవలెను*"

ఫిలిప్పి 4 : 6-7 " *దేనిని గూర్చియు చింతపడకుడుగాని ప్రతీ విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకు కావలి ఉండును*"

## నమ్మిక

సామెతలు 3 : 5-6 " *నీ స్వబుద్ధిని ఆధారముచేసుకొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతయియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళముచేయును*"

రోమా 8 : 28 " *దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పన పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము*"

## విజయం

రోమా 8 : 37 " *అయినను మనలను ప్రేమించిన వానిద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము*"

1 యోహాను 5 : 4-5 " *దేవుని మూలముగా పుట్టినవారందరునూ లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప*

*లోకమును జయించువాడు మరియెవడు?"*

## ఆరాధన

కీర్తన 34 : 1,3 " *నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నానోట నుండును. నాతోకూడి యెహోవాను ఘనపరచుడి. మనము ఏకముగా కూడి ఆయన నామమును గొప్పచేయుదము"*

కీర్తన 95 : 6-7 " *ఆయన మన దేవుడు మనము ఆయన పాలించు ప్రజలము ఆయన మేము గొర్రెలము. రండి నమస్కారముచేసి సాగిలపడెదము. మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము"*

కీర్తన 16 : 11 " *నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు"*

# గ్రంథకర్తను గూర్చి



డేవిడ్ సెరులో మీడియా ద్వారా ప్రపంచ వ్యాప్తముగా క్రీస్తుకొరకు ప్రజలను ప్రభావితము చేయవలెనను దర్శనము కలిగి ఆయనకు గల దృఢమైన వ్యాపారనైపుణ్యము పరిచర్య కొరకైన భారముతో దేవుడు ఆయనకిచ్చిన పనిని చేయుచున్నారు.

దక్షిణ కార్యలినలోని సిటి ఆఫ్ లైట్‌లో ప్రేరేపణ పరిచర్యలు అను అంతర్జాతీయ మీడియా పరిచర్యను స్థాపించిరి. ఈ పరిచర్య 120 దేశములలో 1.2 బిలియన్ ఆత్మలను వివిధ టెలివిజన్ నెట్‌వర్కల నుండి యేసుక్రీస్తు సువార్త ద్వారా సంపాదించిరి.

టి.వి ప్రసారకునిగా, మతనాయకునిగా జాతీయ, అంతర్జాతీయ గుర్తింపును పొందెను. నేషనల్ కేబుల్ టెలివిజన్ అసోషియేషన్‌లో సభ్యునిగాను, మార్కెటింగ్ కొరకు ది కేబుల్ అండ్ టెలీ కమ్యూనికేషన్స్ అసోషియేషన్‌లోను, ది. నేషనల్‌లో అసోషియేషన్ ఆఫ్ టెలివిజన్ ప్రోగ్రామ్‌లోను సేవలందించి. ది నేషనల్ రిలిజియస్ బ్రాడ్‌క్యాస్టర్స్ అసోషియేషన్ యొక్క బోర్డు డైరెక్టర్ గాను డేవిడ్ వారి సేవలను అందించిరి.

డేవిడ్ మరియు అతని సతీమణి బార్బర "ఈనాటి ప్రేరణ" (Inspiration today) అను ప్రఖ్యాతి గాంచిన అనుదిన టి.వి కార్యక్రమ మును నడుపుచున్నారు. 36 సంవత్సరముల వైవాహిక జీవితములో ఇద్దరు పిల్లలును ఐదుగురు మనుమళ్ళు, మనుమరాండ్రును ఉన్నారు.

వాక్యబోధను పరిచర్య కార్యక్రమములను ప్రార్థనా అవసరము లను తెలియజేయుటకు వారి వెబ్‌సైట్ **www.inspiration.org** ను వీక్షించుడి.